30-8Pg1fB.qxd:30-8Pg1fB.qxd 01/01/01 10:16 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 212 పేజీలు: 12 వెల: 6.50



జీతాలు వద్దనుకున్న సిఎం, మంత్రులు 9లో

బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం





గురువారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

## ఐటి కేపిటల్‌గా విశాఖ

- 100 బిలియన్ డాలర్ల ఎకానమీగా విశాఖను తీర్చిదిద్దుతాం
- ఎఐ వర్సిటీ ఏర్పాటుకు కృషి
- త్వరలో మెరుగైన ఐటి పాలసీ: మంత్రి లోకేష్

**విశాఖపట్నం ఆగస్టు 29, ప్రభాతవార్త:** త్వరలో మెరుగైన ఐటి పాలసీని ప్రకటించి దేశంలోనే ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తామని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ గురువారం ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఐటి రంగంలో ఇప్పటికే అభివృద్ధి సాధించిన హైదరాబాద్,బెంగుళూరు, చెన్నై లలో అమలు చేస్తున్న పాలసీలను అధ్యయనం చేసి మెరుగైన ఐటి పాలసీని తీసుకువస్తామని రాష్ట్రంలో అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న తమ ప్రభుత్వ లక్ష్యంతో ఐటి ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకపాత్ర పోషించబోతున్నాయని తెలిపారు. దేశంలో టాప్-10 ఐటి కంపెనీలతో చర్చలు జరుపుతున్నాం అని త్వరలో రాష్ట్ర ప్రజా నీకం ఐటి పరిశ్రమ పెట్టుబడులపై శుభ

>>2


# 'ఎఐ'సిటీగా అమరావతి

## 90 రోజుల్లో సిఆర్‌డిఎ కార్యాలయం నిర్మాణం

## సాంకేతిక ప్రయోగశాలగా రాజధాని

## విశాఖ, విజయవాడలో సత్వరమే మెట్రో రైలు పనులు

## అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సీటిగా ఉండాలని ఆ దిశగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. పురపాలక శాఖా మంత్రి నారాయణ, సిఆర్‌డిఎ అదికారులతో సిఎం చంద్రబాబు సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ స్పురణకు వచ్చేలా అమరావతి లోగోను ఆంగ్లంలో అమరావతి పేరులో మొదటి అక్షరం ఎ చివరి అక్షరం ఐ అక్షరాలు కలిసి వచ్చేలా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సిటీ లోగో రూపొందించాలన్నారు. రాజధానిలో ఎటు చూసినా సాంకేతిక సౌలభ్యత ఉట్టిపడేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నారు. అమరావతి దేవతల రాజధాని అని అలాంటి గొప్ప రాజధాని పట్ల గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి రాజధానిని భ్రష్టు పట్టించారని అన్నారు. ఇప్పుడు మళ్లీ రాజధాని పనులు వేగంగా పునరుద్ధరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి చేయడానికి పట్టే సమయం, పనులు చేపట్టడానికి టెండర్లు పిలవడం తదితర అంశాలపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జీ+7 విధానంతో నిర్మాణం తలపెట్టిన సిఆర్డీయే కార్యాలయం గత టిడిపి ప్రభుత్వంలో ఏ మాత్రం చేపట్టామో అంతకుమించి అంగుళం నిర్మాణం కూడా ముందుకు కదల్లేదని గత ప్రభుత్వం ఈ నిర్మాణాలను పూర్తిగా వదిలేసిందని అధికారులు సిఎంకు సూచించారు. ఇప్పుడు ఈభవన నిర్మాణం పూర్తి చేయనున్నామని అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేయనున్నామని అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని 90 రోజుల్లో పూర్తి చేసి కొత్త కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలని సిఎం అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలకు కూడా అత్యాధుని టెక్నాలజీలను ఉపయోగించి నాణ్యతలో ఎక్కడా కూడా రాజీ పడకూడదని

>>2

## మోపిదేవి, మస్తాన్‌రావు రాజీనామా

### రాజ్యసభతోపాటు వైఎస్సార్సీకి కూడా గుడ్‌బై

### టిడిపిలో చేరుతామని వెల్లడి



**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఎంపీలు మోపిదీవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఢిల్లీలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్‌కు రాజ్యసభ సభ్యత్వానికి రిజైన్ చేస్తున్నట్లు వివరిస్తూ రాజీనామా పత్రాలు సమర్పించారు. వైఎస్సార్సీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. టిడిపిలో చేరుతున్నట్లు ఇప్పటికే మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు.తాను ఈ విషయంలో ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేదన్నారు.

తనకు జగన్ ఎదో చేసారంటూ వైఎస్సార్సీ నేతలు మాట్లాడుతున్నారన్నారు.జగన్ కోసం తాను చేసిన త్యాగాలను గుర్తు తెచ్చుకోవాలన్నారు.రాజకీయంగా నైతిక విలువలు పాటిస్తున్నానన్నారు.బీద మస్తాన్ రావు కూడా అదేబాటలో వెళ్లనున్నట్లు తెలుస్తోంది. రాజీనామా సమర్పించిన అనంతరం పార్లమెంట్ వద్ద బీద మస్తాన్‌రావు మీడియాతో మాట్లాడారు తనకు మరో నాలుగేళ్ల మోపిదేవికి ఇంకో రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే రాజీనామా చేశామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా పదవులనువదులుకున్నట్లు చెప్పారు. రాజకీయభవిష్యత్తుపై కుటుంబ సభ్యులు, అనుచరులతో చర్చించాక నిర్ణయం తీసు

>>2

## ర్యాగింగ్ భూతానికి విద్యార్థి బలి

### కలికిరి జెఎన్‌టియులో విచ్చలవిడిగా ర్యాగింగ్



ప్రవీణ్ (ఫైల్)

**కలికిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ర్యాగింగ్ భూతానికి ఇంజినీరింగ్ విద్యార్థి బలైన సంఘటన కలికిరి జెఎన్ టియులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కలికిరి జెఎన్‌టియులో సరైన పర్యవేక్షణ లేక

>>2

## కార్మికులకు త్వరలో రూ. 10 లక్షల బీమా

### ఇఎస్‌ఐ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** సంపదకు మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశ్రమల్లో పని చేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. కార్మిక శాఖ పరిశ్రమలు, బాయిలర్స్ మెడికల్ సర్వీసెస్ శాఖలపై సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్మికుల సంక్షేమ విషయంనలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్ధిష్ట ప్రణాళికలో ముందు కెళ్లాలన్నారు. సేఫ్టీ విషయంలో పరిశ్రమలు రాజీ పడకూడదని భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీ ఆడిట్ తప్పనిసరి చేయాలన్నారు. తనిఖీలు అనేవి భద్రత పెంచేలా తప్పులు

>>2




30-8pg2exHMNWJQE.qxd:30-8pg2exHMNWJQE.qxd 01/01/01 10:13 AM Page 1





గురువారం బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ గరేత్ విన్ ఓవెన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# బ్రిటిష్ డిప్యూటి హై కమిషనర్‌తో చంద్రబాబు భేటీ

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ గరేత్ విన్ ఓవెన్‌తో తాను మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు 'ఎక్స్' వేదికగా సీఎం చంద్రబాబు వెల్లడించారు. బ్రిటన్ ఎపి ప్రభుత్వం మధ్య కీలకమైన భాగస్వామ్య ఒప్పందాలపై చర్చించినట్లు తెలిపారు. వైద్యారోగ్యం, జీవశాస్త్ర సాంకేతికత, మౌలిక సదుపాయాల కల్పన పట్టణాభివృద్ధి విద్య, నైపుణ్యాలు తదితర అంశాల్లో బ్రిటన్ పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. పలు అంశాలపై ప్రభుత్వానికి సహకరించేందుకు బ్రిటిష్ డిప్యూటీ కమీషనర్ అంగీకరించినట్లు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు అనేక దేశాలు ముందుకు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని మౌలిక వసతులను కల్పిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల విదేశీ సంస్థలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. నిర్దిష్ట వ్యవధిలో రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంటుందన్నారు. ఈ విషయంలో కేంద్రం కుడా ఎంతగానో సహకరిస్తోందన్నారు.

# ర్యాగింగ్ భూతానికి విద్యార్థి బలి

>> రోజురోజుకు ర్యాగింగ్ విచ్చలవిడి అయ్యింది. కడప జిల్లా మైదుకూరుకు చెందిన విద్యార్థి ప్రవీణ్ (21) జెఎన్‌టియులో మెకానికల్ అభ్యసించేందుకు చేరాడు. కళాశాల హాస్టల్‌లో ఉంటూ వెళ్తున్నాడు. అయితే కళాశాలలోని సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ తట్టుకోలేక కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక చదువుకోవాలని ఆశ ఉన్నప్పటికీ సీనియర్ విద్యార్థుల ఒత్తిడికి తట్టుకోలేక ఇంటికి వెళ్లాడు. కళాశాల అంటేనే భయపడి పోయాడు. ప్రవీణ్ మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ప్రవీణ్ తండ్రి నాగేంద్ర మెకానిక్‌గా పని చేసుకుంటూ తన కుమారుడిని ఉన్నత చదువులు చదివించాలని ఆశ పడ్డాడు. అంతలోనే ర్యాగింగ్ భూతం విద్యార్థిని బలిగొంది. దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గతంలో కూడా ఇక్కడ ర్యాగింగ్‌కు తట్టుకోలేక జూనియర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు కూడా జెఎన్‌టియులో జరిగినట్లు సమాచారం కానీ కలికిరి జెఎన్‌టియును పర్యవేక్షించి కళాశాలలో జరుగుతున్న సంఘటనపై కళాశాల అధ్యాపకులు పలు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా రావడం, వెళ్లిపోవడం జరుగుతుండడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కళాశాలలో విద్యార్థులు రాత్రివేళల్లో హాస్టల్ నుంచి బయటకు రావడం 11 గంటల వరకు బయటేఉండి ఆతరువాత కళాశాల హాస్టల్‌కు వెళ్లడం, కళాశాల ఆవరణలో ఘర్షణ పడడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. కలికిరి మండంలో మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పలు విద్యా సంస్థలను మంజూరు చేయించడంతో పక్క జిల్లాల నుంచే పక్క రాష్ట్రాల నుంచి సైతం విద్యార్థినీ విద్యార్థులు కలికిరి సంస్థల్లో విద్యనభ్యసిస్తున్నారు. గురు వారం ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి చిత్రపటా నికి కళాశాల ప్రిన్సిపల్, ఉన్నతాధికారులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రిన్సిపల్ వివరణ కోరేం దుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. దీంతో కళాశాలలో పర్యవేక్షణ ప్రిన్సిపల్ ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఇకనైనా జెఎన్‌టియులో రిజిస్ట్రార్, వైస్‌చాన్సలర్‌లు స్పందించి కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసు ఉన్నతాధికా రులు స్పందించి రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేయడం, ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# 'ఎఐ' సిటీగా అమరావతి

>> సూచించారు. విశాఖపట్నం విజయవాడలో చేపట్టబోమే మెట్రో రైలు ప్రాజెక్టు పనులను త్వరితగతిన చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టును రెండు ఫేజుల్లో చేపడతామని ఎపి మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండి రామకృష్ణారెడ్డి సిఎంకి వివరించారు. ఫేజ్ 1లో 46 కిలోమీటర్ల మేర రూ.11400 కోట్ల వ్యయంతో మెట్రో రైలు నిర్మిస్తామని తరువాత ఫేజ్ 2 లో 30 కిలోమీటర్ల మేర రూ.5734 కోట్లతో రైలు నిర్మిస్తామన్నారు. ఫేజ్ 1 మెట్రో రైలు పనులు మొదలు పెట్టి నాలుగేళ్లలోపు పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. అలాగే విజయవాడలో 38 కిలోమీటర్ల మేర రూ.11వేల కోట్లతో చేపట్టబోయే మెట్రో రైలు నిర్మాణ ప్రాజెక్టు పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

# త్వరలో రూ.10 లక్షల బీమా

>> సరిదిద్దేలా ఉండాలన్నారు. అంతే కాని తనిఖీల పేరుతో పరిశ్రమల యాజమాన్యాలకు వేధింపులకు గురిచేయవద్దని ముఖ్యంమత్రి అధికారులకు సూచించారు.

ప్రమాదం జరిగి నప్పుడు హడావుడి చేసి తరవాత మళ్లీ సేఫ్టీ గురించి పట్టించుకోవడం లేదని ఇలా కాకుండా నిర్ధి ష్టమైన ప్రణాళికతో భద్రత కోసం పనిచేయాల న్నారు అధికారులు తరచూ తనిఖీలు చేయడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటు జరిగితేనే ఉపాధి లభిస్తుందని అనుమతుల జారీ విషయంలో పారదర్శకంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో 24642వేల ఫ్యాక్టరీలు రిజిస్టర్ అయ్యాయని వాటిలో 11.78 లక్షల మంది పనిచేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో రసాయన పరిశ్రమలు పెరిగిన దృష్ట్యా భద్రతా చర్యలు పర్యవేక్షించడానికి, ప్రమాదాలు అరికట్టడానికి ముగ్గురు కెమికల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉండాలన్నారు.

మన రాష్ట్రంలో ఉన్న నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రుల బలోపేతం చేయాలని సీఎం ఆధికారులకు సూచించారు. 2014 నుంచి 2019 మధ్య ఈఎస్ఐ వైద్య సేవలు పొందే వారి సంఖ్య 5 లక్షల నుంచి 11 లక్షలకు పెరిగితే ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఈఎస్ఐ సేవలు తగ్గాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సీనియర్ డాక్టర్ మాత్రమే ఈఎస్ఐ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా ఉండాలని నిబంధనలు ఉన్నా, గత ప్రభుత్వం దాన్నీ తుంగలో తొక్కిందాన్నరు. వైఎస్ఆర్ బీమాలో జరిగిన అక్రమాలకు ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.

వీటిపై సమాచారం సేకరించి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పేదలకు అందే సాయంలోను అక్రమాలకు పాల్పడితే ఎవరైనా ఉపేక్షించకూడదని తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇఎస్ఐ ఆసుపత్రులకు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.54 కోట్లు పెండింగ్‌లోఉన్నాయని అధికారులు చెప్పగా, వాటి విడుదలకు సిఎం ఆదేశాలు ఇచ్చారు. లేబర్ వెల్ఫేర్ బోర్డుకు మినిమం వేజెస్ బోర్డు బిల్డింగ్ అండ్ అదర్ కన్ట్రక్షన్ వర్కర్స్ బోర్డులను యాక్టివ్ చేసి కార్మికులహక్కులు, సంక్షేమం అందేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

## జలవనరుల శాఖ సలహాదారునిగా కన్నయ్యనాయుడు

**విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** జలవనరులశాఖ యాంత్రిక విభాగం సలహాదారుగా కన్నయ్యనాయుడుని రాష్ట్రప్రభుత్వం నియమించింది, గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సాగునీటి పథకాల హైడ్రాలిక్ గేట్లు, హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ విషయాల్లో ఆయన సలహాదారుగా వ్యవహరిస్తారు. ఇటీవల తుంగభద్ర ప్రాజెక్టు గేటు ఏర్పాటు ప్రక్రియలో కన్నయ్యనాయుడు కీలక పాత్ర పోషించారు. ఎపిలోని వివిధ సాగునీటి పథకాల గేట్లు విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు సహా గేట్లు నిర్వహణ విషయంలో కన్నయ్య సలహాలను ప్రభుత్వం స్వీకరించనున్నది, తుంగభద్ర ప్రాజెక్టు గేట్ బిగింపునకు కన్నయ్య అందించిన సేవలను గుర్తించి ఇటీవల చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు కన్నయ్యనాయుడిని సన్మానించారు.

# రాజీనామా

>> కుంటానన్నారు. స్థానిక రాజకీయాలపై ఉంటూ అనేక పదవులు చేపట్టారన్నారు. మరో ఆరుగురు వైఎస్సార్సీ ఎంపీలు కూడా తమ పదవులతో పాటు, ఆ పార్టీకి రాజీనామాలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ ఎనిమిది మందిలో నలుగురు టిడిపి వైపు, మరో నలుగురు బిజెపివైపు చూస్తున్నారని అంటున్నారు.



గురువారం విజయవాడలో తెలుగుభాషా దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు, వేదికపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి దుర్గేష్

# మాతృభాషలో అధ్యయనం చేస్తేనే విజ్ఞానం

## తెలుగుభాషా దినోత్సవంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్

### పలువురు తెలుగు ప్రముఖులకు సత్కారం

**విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషలో అధ్యయనం చేస్తేనే విజ్ఞానం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్రప్రభుత్వం తరపున తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసారు. తెలుగుతల్లి, వ్యవహార భాషా పితామహులు గిడుగు రామూర్తి పంతులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాషా సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషను మరిచిపోతే జాతి కనుమరుగు అవుతుంది, కూచిపూడి తెలుగుజాతి వారసత్వ సంపద అన్నారు. కూచిపూడిని కాపాడే బాధ్యతను తీసుకుంటానన్నారు. పరిజ్ఞానం రావాలంటే మాతృభాషలో ప్రాథమిక విద్య కొనసాగాలన్నారు. ఆంగ్లం నేర్చుకుంటే జీవితం ఉంటుందని గత ప్రభుత్వ నేతలు మాట్లాడారన్నారు. భాష అనేది కమ్యూనికేషన్ మాత్రమేనన్నారు. తెలుగుభాషను కాపాడతామన్నారు, జీతం కోసం ఆంగ్లం, జీవితం కోసం తెలుగు నేరిస్తామన్నారు. 2047 నాటికి దేశంలోనే ఎపి ప్రధమస్థానంలో ఉండాలని కృషి చేస్తున్నామన్నారు. నేను తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకునే రోజు వస్తుందన్నారు. జీవో నెంబరు 77పై అధ్యయనం చేస్తామన్నారు. గత అయిదేళ్ళలో కవులు, కళాకారులు, భాషావేత్తలు నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. తిరిగి తమ ప్రభుత్వంలో వారందరికి న్యాయం జరుగుతుందన్నారు, మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే దిశలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ రంగంలో తెలుగును ఎక్కువగా వినియోగిస్తామన్నారు. అధికార భాషా సంఘం పునర్ నిర్మాణం జరుగుతుందన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తెలుగు భాష అత్యంత మధురమైందన్నారు. మాతృభాషను మరిచిపోతే జీవనగమనం ఉండదన్నారు. తల్లిపాలభాషను పూర్తి స్థాయిలో నేర్చుకుంటే ఏ భాష అయిన అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాషా, కళా, సాంస్కృతిక ,సాహిత్య రంగాల్లో విశేష సేవలు అందించిన మోదుమూడి సుధాకర్(సంగీతం), అశోక్‌కుమార్ (పుస్తక ప్రచురణ), సాంబశివరావు (కొండపల్లి బొమ్మల తయారీ నిపుణుడు), ఆచార్య ములే విజయలక్ష్మి(పద్మావతి మహిళా కళాశాల), కెవిఎన్‌డి వరప్రసాద్ (సాహిత్య విమర్శకుడు). చల్లపల్లి స్వరూపరాణి, (రచయిత్రి), గుంటూరు లక్ష్మీనర్సయ్య( సాహిత్య విమర్శకుడు, సమీక్షకుడు), పి.సత్యానారాయణరెడ్డి ,పలమనేరు బాలాజీ(రచయిత, బొర్రాగోవర్ధన్ (నాటక, చలనచిత్ర మాటల రచయిత)కందిమళ్ళ సాంబశివరావు( రచయిత) ఎస్.విజయ కుమార్ (చిత్రకారుడు), శారదా రామకృష్ణ(నృత్యం), మల్లాది సూరిబాబు( వోకల్ కర్నాటిక్), ద్వారం దుర్గాప్రసాద్(వయోలిన్), వనపర్తి దుర్గారావు (తోలుబొమ్మలాట), పాటిబండ్ల ఆనందరావు (సాంఘిక నాటకం), ఆచంట బాలాజీ నాయుడు (పద్యనాటకం)లకు సీఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్ అవార్డులను అందించి సత్కరించారు. గిడుగు రామమూర్మిపంతులుగారి మనవడిని సభలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళా ,సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎంఎల్‌ఏ బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ జి.సృజన తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో వైఎస్సార్సీ మరింత బలం పుజుకుంటుంది

### ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాజకీయాలలో గెలుపు ఓటమిలు సహజమేనని ఒక సారి ఒకరు ఉంటే మరోసారి మరోకరు అధికారంలోకి వస్తారని వైఎస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా గురువారం తెలిపారు. వైఎస్సార్సీ కీర్తి పడిపోవడం కాదని కొంత మేర తగ్గినా ప్రతి సారీ మరెంత పెరుగుతుందని ఆయన తెలిపారు. వైఎస్సార్సీ తిరిగి అధికారంలోకి రావచ్చునని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తమవైపు ప్రజలు 40శాతం ఓటింగ్ ఉందని వారి కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# ఐటి కేపిటల్‌గా విశాఖ

>> వార్త వింటారని తెలిపారు. ఐఎస్‌బి తరహాలో విశాఖలో ప్రపంచస్థాయి ఎఐ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామని ఎఐ హబ్‌గా కూడా విశాఖను తీర్చిదిద్దుతామని రోబోటిక్స్, హెల్త్ ఎడ్యుకేషన్ వంటి రంగాలతో అనసంధానిచి ఐటిని వేగవంతంగా అభివృద్ధిచేస్తామని రాబోయే అయిదేళ్లలో విశాఖపట్నాన్ని 100 బిలియన్ డాలర్ల ఎకానమీ నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఐటి రంగంలో హైదరాబాద్‌ను చంద్రబాబు ఏవిధంగా అభివృద్ధి చేశారో ఐటి పరిశ్రమదారులకు తెలుసు అని మహారాష్ట్ర కర్నాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటిపడి ఐఎస్‌బిని హైజాక్ చేసి హైదరాబాద్‌కు రప్పించారని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు 4.0 వెర్షన్‌ను చూడబోతున్నామని గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని నెం.1 గా నిలిపిన బాబు, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయించబోతున్నారని చంద్రబాబు 1995నాటి సిఎం మాదిరిగా పనిచేస్తున్నామని అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నామని విశాఖను ఐటి క్యాపిటల్ గా అభివృద్ధి చేస్తామని రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రజాప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలా బావిస్తూ ముందుకు సాగుతోందని తెలియజేసారు.

**గత ఐదు ఏళ్లలో పరిశ్రమ అష్టకష్టాలు....**

గత అయిదేళ్లలో పరిశ్రమదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గత ముఖ్యమంత్రి విశాఖలో తన కోసం విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారని కానీ ఒక్క చదరపు అడుగుకూడా ఐటి స్పేస్ అభివృద్ధి చేయలేదని అన్నారు. ఐటి పరిశ్రమలకు వెళ్లే రహదారుల్లో వీధిలైట్లు కూడా ఏర్పాటుచేయలేదని మెరుగైన ఐటి పాలసీ రూపకల్పనకు పరి శ్రమ పెద్దలతో చర్చిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ పెండింగ్ పెట్టిన ఇన్సెంటివ్ బయాయిలన్నీ క్లీయర్‌చేస్తాం స్పష్టం చేసారు. కొత్తగా వచ్చే ఐటి పర్రిశ్రమల్లో 90శాతం విశాఖపట్నానికే రాబోతున్నాయని విశాఖలో ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆఫీస్ స్పేస్‌ను అభివృద్ధి చేస్తామని కేవలం ఐటిలో మాత్రమే కాకుండా ఫార్మా, ఎంఎస్ఎంఇ వంటి రంగాల్లో కూడా విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలియజేసారు.

**వలసవెళ్లిన వారిని రాష్టానికి రప్పిస్తాం ...**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటి రంగంలో తెలుగు వారు అధికంగా ఉన్నారని గత ప్రభుత్వ హయాంలో పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయిన ఐటి నిపుణులను తిరిగి ఎపికి రప్పిస్తామని యువతలో నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నామని విద్యారంగంలో కెజిటుపిజి వరకు ప్రక్షాళన చేస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్100 యూనివర్ స్టిటిల్లో ఎపి విశ్వవిద్యాలయాలు ఉండాలన్నాదే తమ లక్ష్యం అని చెప్పారు. కొత్తగా ఏర్పాటయ్యే ఐటి పరిశ్రమలు యువతకు ఎన్ని ఎక్కువ ఉద్యోగాలిస్తే అంత మెరుగైన ప్రోత్సహాకాలు అందిస్తామని ఐటి రంగంలో ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, కంమ్యూనికేషన్స్ అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడికి 5జి కనెక్టివిటీ అందుబాటులో ఉండాలన్న చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా కనెక్టివిటీని అభివృద్ధి చేస్తామని ఎయిర్ పోర్టు నుంచి అంతర్జాతీయ సర్వీసులను పెంచి ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఐటి రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల లక్ష్యం దిశగా భారత్ ముందుకు సాగుతోందని అందులో ఎపి కీలకపాత్ర వహించబోతోందని మంత్రి లోకేష్ చెప్పారు.

**ఐటిలో మహిళా పరిశ్రామివేత్తలను ప్రోత్సహించండి...**

మెరుగైన ఇన్సెంటివ్స్ ఇవ్వడం ద్వారా ఐటి రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మి ముఖవిల్లికోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ విజన్‌లో తాము కూడా భాగస్వాములమవుతామని చెప్పారు. విశాఖలో ఆఫీస్ స్పేస్ అభివృద్ధి ఎమర్జింగ్ టెక్నాలజీపై యువతకు శిక్షణ స్టార్టప్ పరిశ్రమలకు ప్రోత్సహకాలు ఇవ్వడం ద్వారా ఐటి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఐటి ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ మాట్లాడుతూ ఐటి పరిశ్రమదారుల్లో ఇప్పుడు కొత్త ఎనర్జీ కన్పిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఐటి రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఎంప్లాయ్‌మెంట్ ఏజన్సీలు, పరిశ్రమ పెద్దలతో చర్చిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖ ఐటి పరిశ్రమలో నెలకొన్న 50శాతం సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. విశాఖ ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖ నగరానికి ఎయిర్ కనెక్టివిటీ పెంచాలని కోరారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఐటి పరిశ్రమలకు సెక్యూరిటీ ట్రాన్స్ పోర్టు హైస్పీడ్ ఇంటర్నెట్ వంటివి కల్పించడం ద్వారా ఎకో సిస్టమ్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 30-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.2.26,
పునర్వసు సా.5.55,
వర్జ్యం తె.2.29-4.12,
దు.ఉ.8.31-9.21,
2) మ.12.42-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధిస్తారు. ప్రయాణాలు.

**వృషభం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** ఉద్యోగాలలో స్వల్ప స్థాన మార్పులు వుంటాయి. ప్రయాణాలలో నూతన పరిచయం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు నుండి బయటపడతారు. నూతన వస్త్రా, వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** కొత్త ఆశలు చిగురిస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** సంఘంలో మీదే పై చేయిగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. వాహన సౌఖ్యం.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 229680
2nd Prize Rs.7000/- 49706
3rd Prize Rs.3500/-
01278 19745 28507 31472 47676
70731 75181 80025 85969 92997
4th Prize Rs.200/-
2681 3513 4095 5965 6396
6556 7350 8813 9417 9694
5th Prize Rs.100/-
0436 0465 0993 1170 4122
6773 6927 7143 7268 9357
6th Prize Rs.50/-
0019 2417 3655 5823 7327 8884
0255 2531 3878 5893 7427 8951
0256 2568 3965 6113 7486 9096
0466 2573 4071 6174 7545 9161
0579 2651 4118 6250 7847 9189
0596 2883 4253 6432 7862 9191
0732 2885 4275 6492 8087 9226
0748 2945 4444 6500 8092 9393
1176 3121 4540 6511 8181 9492
1283 3224 4565 6616 8190 9573
1643 3280 4888 6761 8262 9625
1717 3298 5214 6807 8387 9685
1720 3299 5325 6808 8389 9715
1739 3305 5512 6943 8533 9856
1743 3437 5650 6990 8641 9942
1878 3543 5744 6998 8844
2067 3591 5765 7228 8874

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 626303
2nd Prize Rs.7000/- 29750
3rd Prize Rs.3500/-
42823 45664 47524 50087 63824
65558 84085 88752 95682 96099
4th Prize Rs.200/-
2236 2297 3832 4993 5674
5984 6089 6859 7024 9045
5th Prize Rs.100/-
0350 2398 2663 5459 5471
6298 6897 7696 8303 8772
6th Prize Rs.50/-
0005 1492 2971 4916 6596 8872
0022 1554 3024 5019 6679 8895
0032 1577 3028 5036 6764 8904
0137 1610 3043 5395 6913 9031
0286 1616 3217 5397 6978 9048
0474 1693 3251 5562 6983 9235
0570 1967 3292 5607 7194 9239
0742 2031 3488 5650 7210 9337
0949 2138 3564 5671 7213 9437
1064 2310 3669 5683 7293 9589
1069 2313 4185 5792 7567 9821
1110 2349 4350 5856 7605 9842
1141 2500 4465 5917 8119 9908
1196 2647 4542 5981 8312 9968
1247 2820 4615 6004 8627 9995
1329 2896 4641 6187 8646
1333 2929 4824 6295 8751

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 249216
2nd Prize Rs.7000/- 83059
3rd Prize Rs.3500/-
18501 24300 43453 44910 45659
58774 59518 66000 86602 91948
4th Prize Rs.200/-
0074 0895 2997 4090 4468
4953 5170 5639 5991 6340
5th Prize Rs.100/-
0246 2850 3544 3800 5405
5495 7654 9184 9330 9531
6th Prize Rs.50/-
0029 1590 3842 5589 7170 9046
0100 2216 4040 5700 7297 9138
0107 2274 4095 5768 7346 9159
0137 2548 4097 5908 7545 9197
0433 2954 4164 6051 7721 9236
0475 3036 4305 6079 7803 9341
0503 3072 4340 6139 7832 9600
0605 3161 4681 6180 7836 9642
0615 3199 4752 6345 8132 9684
0830 3247 4837 6376 8280 9752
1018 3351 5010 6599 8596 9802
1176 3404 5027 6672 8624 9883
1248 3427 5122 6765 8787 9924
1253 3463 5127 6826 8803 9981
1268 3559 5206 6842 8829 9991
1395 3689 5458 7147 8858
1469 3693 5493 7151 9036

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 825235
2nd Prize Rs.7000/- 78771
3rd Prize Rs.3500/-
12944 25583 35926 50119 55769
57032 57232 62326 62700 73073
4th Prize Rs.200/-
3332 4447 5678 5964 6101
6791 6982 7072 7090 9561
5th Prize Rs.100/-
0089 0232 0356 0649 2269
3563 5565 8662 8765 9353
6th Prize Rs.50/-
0022 1748 3416 5122 7075 8239
0216 1757 3454 5261 7089 8261
0280 1870 3613 5774 7093 8526
0362 1891 3643 5799 7115 8553
0475 1909 3711 5889 7138 8564
0545 2243 3745 5965 7275 8796
0554 2440 4014 6025 7345 8923
0749 2478 4057 6435 7399 8998
0847 2534 4248 6501 7521 9461
1001 2668 4372 6598 7547 9482
1004 2694 4452 6599 7568 9627
1069 2741 4654 6689 7689 9661
1108 3025 4765 6723 7724 9815
1203 3052 4800 6743 7954 9834
1358 3099 4842 6855 8022 9842
1370 3283 4968 6926 8175
1716 3286 5018 6984 8188

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 334717
2nd Prize Rs.7000/- 43602
3rd Prize Rs.3500/-
05137 19736 20437 32663 34949
78566 79562 82645 89847 98253
4th Prize Rs.200/-
0121 1741 3270 4060 5018
5066 5086 5872 7997 8316
5th Prize Rs.100/-
0651 0840 1062 2865 3017
4742 4747 7424 7435 8538
6th Prize Rs.50/-
0036 1528 2791 5543 7316 8319
0173 1644 2818 5690 7377 8371
0241 1652 2993 5736 7401 8386
0243 1760 3180 5738 7432 8452
0617 1790 3298 5948 7760 8642
0652 1821 3380 5968 7814 8660
0679 1896 3532 6017 7964 8915
1153 1948 3788 6100 8009 8933
1192 2068 3862 6272 8088 8935
1238 2131 4116 6536 8120 9037
1271 2148 4199 6663 8163 9352
1358 2248 4499 6818 8200 9404
1360 2345 4503 6822 8219 9686
1367 2403 4846 6932 8241 9959
1443 2534 4872 7043 8272 9979
1446 2586 4959 7198 8282
1458 2717 5147 7290 8296

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 741232
2nd Prize Rs.7000/- 47833
3rd Prize Rs.3500/-
04461 22068 32457 36202 40928
42791 71964 72223 83197 90841
4th Prize Rs.200/-
1851 1891 2866 3416 7423
8009 8096 9235 9270 9520
5th Prize Rs.100/-
0435 3048 5278 7463 7694
7717 8111 8288 8477 9319
6th Prize Rs.50/-
0227 1972 2927 4611 6441 8304
0454 2121 2974 4741 6522 8345
0468 2169 3091 4813 6549 8677
0541 2319 3132 4969 6587 8720
0694 2347 3314 4999 6703 8734
1007 2354 3367 5182 6777 9010
1107 2394 3533 5253 6902 9017
1141 2427 3586 5255 6935 9083
1145 2512 3818 5312 6993 9093
1205 2622 3923 5458 7054 9121
1326 2664 4023 5509 7473 9181
1342 2739 4159 5541 7591 9367
1346 2806 4233 5670 7611 9809
1612 2840 4367 5726 7711 9992
1629 2906 4403 5856 7784 9997
1670 2912 4437 6013 8057
1958 2922 4511 6153 8134

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 491801
2nd Prize Rs.7000/- 16742
3rd Prize Rs.3500/-
04958 22079 31809 32139 40551
43065 72911 73699 76349 86153
4th Prize Rs.200/-
1446 2288 3340 3520 3627
4729 4790 4802 6261 9391
5th Prize Rs.100/-
0684 1263 2555 2780 3815
4355 5072 8546 8682 9240
6th Prize Rs.50/-
0034 1874 3511 4983 6730 8290
0152 1918 3626 5053 6774 8472
0257 1941 3759 5144 6891 8664
0326 1984 4096 5207 6895 8855
0876 2119 4181 5293 7061 8971
0954 2127 4193 5451 7231 9034
0974 2283 4194 5651 7434 9346
1179 2610 4260 5679 7455 9433
1226 2885 4295 5708 7525 9438
1231 3020 4382 6193 7604 9504
1337 3090 4453 6206 7660 9544
1409 3182 4497 6386 7690 9623
1579 3241 4503 6388 7782 9696
1604 3328 4631 6409 8020 9903
1831 3384 4643 6489 8051 9964
1839 3387 4669 6592 8058
1854 3509 4684 6651 8103

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 462251
2nd Prize Rs.7000/- 55629
3rd Prize Rs.3500/-
01710 06807 19344 49834 55192
58338 58541 63287 86365 87123
4th Prize Rs.200/-
0658 2677 2815 4535 4640
5120 6237 8208 9057 9221
5th Prize Rs.100/-
0712 1894 3135 4231 6083
7722 8526 8629 9044 9579
6th Prize Rs.50/-
0271 2620 3852 5977 7101 8464
0282 2729 3863 6111 7246 8489
0453 2748 3955 6351 7299 8603
0471 2757 4030 6432 7329 8739
0728 2897 4069 6455 7379 9131
0754 2949 4206 6526 7598 9138
0810 2988 4310 6556 7754 9198
0834 3147 4498 6591 7859 9347
0847 3159 4558 6605 7899 9380
0878 3170 4650 6641 8002 9553
1127 3216 4712 6695 8043 9646
1279 3397 4775 6712 8178 9764
1766 3482 4889 6826 8269 9790
2013 3489 4892 6838 8300 9852
2117 3533 5476 6851 8329 9950
2226 3662 5516 6895 8408
2401 3819 5678 6977 8426

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 257907
2nd Prize Rs.7000/- 11809
3rd Prize Rs.3500/-
09425 33830 35343 36726 56495
65283 67398 85140 87122 98026
4th Prize Rs.200/-
0558 1594 1930 2028 2343
3285 4348 4532 4600 5639
5th Prize Rs.100/-
3217 3548 3738 3785 4170
4617 4671 5312 7589 8271
6th Prize Rs.50/-
0154 2181 3734 6047 7196 8660
0210 2187 3887 6082 7418 8686
0269 2302 3899 6264 7507 8782
0355 2738 4021 6301 7615 8843
0497 2770 4048 6337 7716 8860
0520 2874 4099 6460 7721 8968
0680 3003 4477 6490 7782 9025
0848 3024 4674 6493 7805 9056
1454 3085 4675 6550 8125 9236
1478 3331 4867 6593 8197 9396
1486 3343 5078 6604 8220 9537
1547 3443 5487 6669 8226 9663
1592 3507 5508 6926 8249 9671
1652 3510 5748 7014 8324 9758
1688 3580 5763 7131 8412 9939
1743 3639 5769 7173 8555
2047 3693 5939 7190 8587

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 682116
2nd Prize Rs.7000/- 33092
3rd Prize Rs.3500/-
10811 21018 26946 27992 33168
33291 54842 61455 69294 90627
4th Prize Rs.200/-
0530 1286 3764 4158 5187
6331 8288 8459 8839 8998
5th Prize Rs.100/-
0086 1922 2540 3527 4617
6393 7451 7913 8011 9501
6th Prize Rs.50/-
0085 1035 2456 4034 5963 8076
0155 1052 2554 4050 6061 8084
0193 1205 2592 4136 6072 8929
0227 1226 3013 4221 6074 8947
0267 1249 3076 4333 6169 9019
0297 1298 3077 4336 6424 9110
0308 1315 3177 4425 6581 9236
0380 1320 3184 4565 6649 9296
0407 1394 3228 4643 6899 9379
0443 1458 3243 5194 7295 9490
0458 1551 3382 5294 7392 9628
0474 1585 3677 5343 7399 9649
0650 1617 3749 5449 7435 9829
0686 1670 3785 5544 7492 9910
0721 1874 3791 5616 7843 9996
0855 2022 3844 5739 7874
0926 2337 3876 5808 8055

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 351214
2nd Prize Rs.7000/- 73889
3rd Prize Rs.3500/-
16537 16857 49184 51657 62626
73115 73507 84201 84800 95772
4th Prize Rs.200/-
0837 1059 2562 3026 4498
4717 5135 7369 8738 8956
5th Prize Rs.100/-
0009 0453 1572 2249 2273
2436 7871 7961 9148 9923
6th Prize Rs.50/-
0048 2279 3830 5231 6952 8603
0127 2356 3843 5419 7096 8626
0331 2434 3905 5485 7232 8802
0467 2441 3932 5491 7290 8968
0725 2506 4018 5910 7337 9084
1004 2668 4139 5963 7351 9185
1057 2956 4217 6065 7460 9273
1092 3047 4262 6075 7858 9293
1176 3150 4388 6102 7925 9311
1329 3191 4427 6133 7999 9349
1348 3282 4480 6156 8248 9642
1580 3283 4605 6210 8295 9643
1756 3410 4656 6346 8300 9684
1965 3551 4690 6450 8413 9926
2092 3573 4898 6634 8449 9964
2177 3600 4906 6838 8488
2202 3648 4923 6855 8506

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 126227
2nd Prize Rs.7000/- 94159
3rd Prize Rs.3500/-
15497 15753 26495 37248 48102
59410 61399 72331 83285 94775
4th Prize Rs.200/-
1395 2178 2744 3042 3133
3375 6101 6783 9542 9810
5th Prize Rs.100/-
0621 0941 2179 3953 4371
4450 4652 6356 9594 9672
6th Prize Rs.50/-
0070 1916 3450 5246 6989 8782
0113 2059 3526 5422 7180 8800
0132 2069 3657 5460 7255 8819
0255 2079 3694 5580 7263 8831
0409 2219 3917 5641 7441 8985
0412 2266 4001 5681 7456 9126
0441 2307 4441 5922 7600 9144
0563 2414 4503 5985 7606 9341
0665 2430 4532 6055 7708 9383
0764 2564 4625 6191 7791 9440
1192 2607 4868 6211 7855 9451
1332 2844 4974 6249 8317 9453
1488 2980 5000 6418 8554 9459
1529 3074 5012 6497 8598 9912
1672 3097 5104 6547 8653 9974
1681 3129 5178 6683 8712
1862 3201 5234 6952 8765

# దగాపడ్డ పుంగనూరుకు గౌరవస్థానం కల్పిస్తా

## - సిఎం చంద్రబాబునాయుడు



ముఖ్యమంత్రికి రూ.పదిలక్షల చెక్కు అందచేస్తున్న ఆర్వీటిబాబు

**పుంగనూరు,ఆగస్టు 29 ప్రభాతవార్త** దోచుకునే నాయకుల వల్ల దశాబ్దంపైగా నష్టపోయిన పుంగనూరు నియోజవకవర్గాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని, పుంగనూరులో పరిశ్రమలతో పాటూ అభివృద్ధిచర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పుంగనూరు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు ఆర్వీటి నగేష్‌బాబు బుధవారం రాత్రి విజయవాడలోని సిఎం కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అన్నాక్యాంటీన్ల నిర్వహణ కోసం చేపట్టిన అక్షయ పాత్రపథకానికి ఆర్వీటిబాబు రూ.పదిలక్షలు విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మాజీ ఎంపి కెళవాతి రామకృష్ణారెడ్డి కాలం నుంచీనే ఆర్వీటి బాబు కుటుంబం తెలుగుదేశంకు పూర్తి మద్దతు దారులుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన పుంగనూరు పరిస్థి తులపై ఆరాతీసినట్లు తెలిసింది. పరిశ్రమలు లేక నిరుద్యోగులు కర్నాటకకు వెడు తున్నారని, స్థానికంగా లభించే వనరులను రాష్ట్రప్రపంచవ్యాప్తంగా చేర్చేందుకు పరిశ్రమల ఏర్పాటు వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని ఆర్వీటిబాబు సూచించడంతో ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇంత వరకు పుంగనూరులో జరిగిన అరాచకాలు, అవినీతి నిర్మాణాలు, కొండలు గుట్టలు మాయం చేయడం, గ్రానైట్‌భారీ తర లింపు, ప్రభుత్వ ధనం స్వాహాతో పాటూ మదనపల్లి, బోయకొండ రికార్డుల కాల్చివేత వంటి విషయాలపై తక్షణ చర్యలు అవసరమని ఆర్వీటి నగేష్‌బాబు ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్య మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పుంగనూరు నుంచే గత ప్రభుత్వ నాయకులు దోపిడీ ప్రారంభించి రాష్ట్ర సంపదను మింగేశారని, ఇక తాము పుంగనూరు నుంచి ఉన్నత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకుంటా మన్నారు. పుంగనూరుకు వచ్చిన పెప్పర్ కంపెనీ బస్సుల ఏర్పాటుపై పునరాలోచిస్తామని, అస్తవ్య స్తంగా తయారైన రాష్ట్రపరిస్థితిని చక్కదిద్దిన తరువాత ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తామని ఆయన ఆర్వీటి బాబుతో పేర్కొన్నారు. ఈసందర్భంగా నీమాటే వేదం..అనే పరాంకుశ నాగరాజ రాసిన అద్భుత ప్రశంసాగీతాన్ని ఆర్వీటిబాబు ముఖ్యమంత్రికి అందచేశారు. కలసిన వారిలో రాష్ట్రతెలుగు దేశంపార్టీ యువ జన తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు శ్రీరాంచిన బాబు, జిల్లా కార్యదర్శి యాలగిరి దొరస్వామి, నాయకులు దద్దాల సురేష్, పి. రమేష్‌లు ఉన్నారు.

# సెప్టెంబరు నెల సామాజిక పింఛన్లు ఆగస్టు 31నే పంపిణీ

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి నెలా 1 వ తేదీన పేదల సేవలో కార్యక్రమం క్రింద పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈ నెల 31 వ తేదీనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు నేడు ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 1 వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబరు 2వ తేదీన అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పెన్షనర్లు కచ్చితంగా నెల మొదటి రోజున పెన్షన్‌ను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం సెప్టెంబరు 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆ రోజేనే నూటికి నూరు శాతం లబ్దిదారులకు పెన్షన్ అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.



క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు స్పోర్ట్ కిట్ అందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

# రాష్ట్రంలో క్రీడారంగానికి మంచి రోజులు: యువజన క్రీడా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రతిభావంతులైన ప్రతి క్రీడాకారుడికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే క్రీడాకారులకు మంచి గుర్తింపు లభించిందని ప్రధానంగానే నేడు రాష్ట్రంలో ఎంతోమంది క్రీడాకారులు వెలుగులోకి వచ్చారని రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎక్కువగా ఉన్నారు వారందరూ క్రీడారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తామని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నా . ముందుగా ధ్యాన్చంద్ చిత్రపటానికి వివాళులర్పించారు. అనంతరం క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ ఓటమికి కుంగిపోకుండా ఓటమిని మెట్టుగా చేసుకొని విజయ శిఖరాలు అవరోధించాలని కష్టపడితే తప్పకుండా ఉన్నత స్థాయికి చేరుకుంటారని, ప్రతి ఒక్కరు క్రీడలు అలవాటు చేసుకోవాలని పి.వి. సిందు తెలిపారు. క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా క్రీడా విధానంలో ప్రతిపదలకు క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారికి తోడ్పాటు అందిస్తున్నామని శాప్ ఎండి తెలిపారు. కార్యక్రమానంతరం క్రీడాకారులకు స్పోర్ట కిడ్స్‌ను అందజేశారు. మునిసిపల్ స్టేడియం నుండి పివిపి మాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో మంత్రిపాల్గొన్నారు.

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి శుభాకాంక్షలు

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు భాషా దినోత్సవం రాజకీయ ప్రముఖులంతా శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహనీయులను నేడు తలచుకోవడం ద్వారా అమ్మ భాషకు సేవ చేసిన తెలగు పెద్దలకు కృతజ్ఞతలు చెబుదామని "ఎక్స్" సామాజిక వేదికగా చంద్రబాబు తెలిపారు. వారి అడుగు జాడల్లో నడుస్తూ మన భాషను సుసంపన్నం చేసుకుందామాన్నరు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించే బృహత్ బాధ్యతను మనం తీసుకుందామన్నారు. అదే వారికి మనమిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. తెలుగు వెలగాలని తెలుగు భాష వర్ధిల్లాలని కోరుకుంటూ దాని కోసం పని చేద్దామని చంద్రబాబు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం తెలుగు భాషా దినోత్సవంపై స్పందించారు. తెలుగు భాష తీయదనాన్ని భావి తరాలకు అందిద్దామన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు కీర్తించిన మన అమ్మ భాషను గౌరవించుకొందామన్నారు. నవ తరానికి తెలుగు గొప్పదనాన్ని తెలియచేద్దామన్నారు. గ్రాంథికంలో ఉన్న తెలుగును వాడుక భాషకు తీసుకువచ్చి రచనలు చేయడం వల్లే భాషా సౌందర్యం ఇనుమడించిందని పవన్ అన్నారు. ఇందుకు వ్యవహారిక భాషోద్యమ మూల పురుషుడు గిడుగు వెంకట రామూర్తి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించు కొంటున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గిడుగు వెంకట రామ్మూర్తి అంజలి ఘటిస్తున్నాని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి మంచి మన విద్యార్థులకు తెలుగుభాష నేర్పించడం ద్వారా మాతృ భాష విలువ తెలియడమే కాదు వారి ఆలోచన పరిధి విస్తృతమవుతుందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లోనూ తెలుగు భాష వినియోగం పెంచే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. నిత్య వ్యవహారంలోనూ మన భాషకు పట్టం కట్టినప్పుడే తెలుగు భాషో దినోత్సవానికి సార్ధకత చేకూరుతుందని పవన్ అన్నారు.

# ఇ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలు

## - రాష్ట్ర బిసి,ఇడబ్ల్యూఎస్,చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత

**సచివాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త :** ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు 365రోజులు పని కల్పించడమే సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆమెను ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు గురువారం కలసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గడిచిన 5ఏళ్ళలో చేనేత రంగం పూర్తిగా నిర్వీర్యమైనందన్నారు. 2014-19లో తమ ప్రభుత్వం నేతన్నల అభ్యున్నతికి అమలుచేసిన అన్ని పథకాలను గత జగన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. మరోసారి చంద్రబాబు అధికారంలోనికి రావడంతో చేనేతకు మంచి రోజులు వచా ్చయన్నారు. 2014-19లో అమలుచేసిన అన్ని పథకాలను మళ్ళీ అమలు చేస్తామన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీని మినహాయించే అంశంపై త్వరలో ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు. ఏడాదిలో 365 రోజులు పని కల్పించాలన్నది చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమన్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలకు ఇప్పటికే ఆయా సంస్థల ప్రతినిధులతో సీఎం చర్చించారన్నారు. విజయవాడలో నిర్వహించిన చేనేత వస్త్ర ప్రదర ్శన పెద్దఎత్తున విజయం సాధించిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రదర్శనలు రాష్ట్రమంతటా నిర్వహించి చేనేత ఉత్పత్తుల విక్రయాలకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి సవితకు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు పిఎం.త్రినాథ్, టి.మోహనకృష్ణ, బి.ఆనందప్రసాద్ , కె.కోటేశ్వరరావు, వి.పల్లపురాజు, ఫణికుమార్, పరమేశ్వరరావులు ఉన్నారు.

# ట్రబుల్ ఐటీగా నూజివీడు త్రిబుల్ ఐటీ

## ఆహారం,పారిశుద్ధ్యం బాగాలేదని మంత్రి కామెంట్

## మెరుగైన వైద్యానికి సత్వర చర్యలు



ఆహార పదార్థాలను తనిఖీ చేసిన మంత్రి

**ఏలూరు, ఆగష్టు29 ప్రభాతవార్త.** రాష్ట్రంలో నూజివీడు త్రిబుల్ ఐటీ విద్యాసంస్థ గత రెండు మూడు రోజులుగా ఎదుర్కొంటున్న సమస్యలతో ట్రబుల్ ఐటీగా మారింది. వందలాది మంది విద్యార్థులు పలు వ్యాధులతో మంచానపడ్డారు. నూజివీడు క్యాంపస్‌లో ఇటీవల శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ కూడా కలవడంతో సంఖ్యాపరంగా విద్యార్థులు ఎక్కువయ్యారు. అయితే వసతుల్లో ఎలాంటి మార్పులేకపోవడం మెస్, భోజనం, పారిశుద్యం ఏమాత్రం బాగోకపోవడం, టాయ్‌లెట్స్ దుస్థితి మొత్తంగా విద్యార్థులు అనారోగ్యం పాలైన విషయం తెలిసిందే. ఆసుపత్రికి వెళ్ళేవారు వెలుతున్నారు వచ్చేవారు వస్తున్నారు. పరిస్థితి మాత్రం పూర్తిగా చేయిదాటిపోయింది. దీంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాలతో రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖామంత్రి బుధవారం రాత్రి 9 గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట దాటే వరకు కళాశాలలో ఉండి అన్నీ విభాగాలను కూలంకుషంగా పరిశీలించారు. కళాశాల డైరెక్టర్, ప్యాకల్టీలు, పాలన సిబ్బందితో చర్చించి తగిన ఆదేశాలు ఇచ్చారు. త్రిబుల్ ఐటీలో సమస్యలు ఉన్నాయని మంత్రి స్పష్టంచేసారు. ప్రతిష్టాకరమైన ఐటీ క్యాంపస్ ఆరోగ్యకరంగా లేదన్నారు. మెస్ చార్జీలు సకాలంలో చెల్లించలేదని కాంట్రాక్టర్ నాణ్యమైన ఆహారం అందించపోవడం సమర్థనీయం కాదన్నారు దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యం పాడయ్యిందని ఇందుకు ఎవరు జవాజుదారితనం వహిస్తారని ప్రశ్నించారు. అలసత్వాన్ని సహించేది లేదని పరిశీలన బృందం ఇచ్చే నివేదికను చూసాక బాధ్యులపై చర్చలు తీసుకుంటామన్నారు. త్వరలోనే సమూలమైన మార్పులు చేపట్టడం జరుగుతుందని మంత్రి స్పష్టంచేసారు. క్యాంపస్‌లో అవసరమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరమర్శించి వారి నుంచి వివరణ తీసుకున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువుగా ఉన్నందున డైనీంగ్ హాల్స్, కిచెన్‌లలో మార్పులు చేస్తామని ఫుడ్ టెక్నాలజీ నిపుణులను కూడా నియమిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆడిటోరియంలో విద్యార్థులతో కలిసి మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు విద్యార్థులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. కళాశాల డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రామాపురం రిజర్వాయర్ సమీపంలో నగరవనం ఏర్పాటు: ఎఫ్ఆర్ఓ లోకేష్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ప్రాధాన్యతను ఉమ్మడి ప్రభుత్వం గుర్తించింది. డెప్యూటీ సిఎం చేపట్టిన నగర వనాల ఏర్పాటులో ఈ దివ్యక్షేత్రం ప్రాదాన్యతను గుర్తించి నిధులు మంజూరు చేయటం గమనించదగ్గ విషయం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రంలో ఆలయానికి అనుబంధంగా కైలాసగిరి పర్వత పంక్తులు 22 కిలో మీటర్లు ఉన్నాయి. ఆధ్యాత్మిక చింతన వెల్లివిరిసే ఈ కైలాసగిరుల్లో అద్భుతమైన శోభ చోటు చేసుకుంది. ఈ గిరుల నుంచే తెలుగుగంగను తిరుపతి వాసుల దాహార్తిని తీర్చుటకు 'రామాపురం రిజర్వాయర్‌ను' ఏర్పాటు చేసారు. ఈ సమీపంలో 'నగరవనం' ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేంకు అటవీశాఖ నిర్ణయించింది. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక క్షేత్రంలో రూ.2కోట్లతో నగరవనం పథకం కింద కైలాసగిరి నగరవనం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు అటవీశాఖ అధికారి లోకేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారాంతపు రోజుల్లో పట్టణ ప్రజలు ఆహ్లాదకరంగా కుటుంబసభ్యులతో గడిపేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుమారు 50హెక్టార్లలో పచ్చదనం పెంపుతో పాటు సాహసోపేతమైన క్రీడలు, మానసికోల్లాసం కలిగించే వాతావరణాన్ని నగరవనంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగర వనాలను ఏర్పాటు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే పథకాన్ని తీసుకొచ్చారని నగరవనం పథకం కింద ఏర్పాటు చేయడంతో పాటు కైలాసగిరి కొండల్లో రిజర్వ్‌ఫారెస్టులో చెట్లు లేని భూములను గుర్తించారన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదానికి ఆర్ఎస్ బ్రదర్స్‌రూ.3.70కోట్లు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షమందికిపైగా భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా శుచిగా అందిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ యాజమాన్యం భారీ విరాళమిచ్చింది. హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యం పోట్టివేంకటేశ్వర్లు, రాజమౌళి, ప్రసాదరావు, మాలతీలక్ష్మికుమారి కలసి 3.70కోట్లు రూపాయలు విరాళాల చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. భక్తులకు మరింత నాణ్యతగా అన్నప్రసాదాల తయారీకి వినియోగించాలని కోరారు.

## సామాన్యభక్తులకు ఆధార్‌కార్డుపై ఒకరికి రెండు లడ్డూలు



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానంలో అధికారుల తీరు వర్ణనాతీతంగా మారింది. ఇప్పటికే దేవుని ప్రోక్తం లడ్డూప్రసాదం ధర 50 రూపాయలుకాగా కల్యాణోత్సవం లడ్డూ(పెద్దలడ్డూ)ధర 200రూపాయలు, వడ 100 రూపాయలకు విక్రయిస్తున్న టిటిడి అదనపు లడ్డూలు ఉత్పత్తిదిశగా ఆలోచన చేయాల్సింది పోయి సామాన్యభక్తులకు విక్రయించే లడ్డూల కోత విధించడానికి ముందే లడ్డూలకు దళారుల బెడద ఎక్కువైందని చెప్పడం ఆశ్చర్యంగా మారింది. ఇప్పటికే శ్రీవారి లడ్డూధర 50 రూపాయలుగా విక్రయిస్తుండటంతో ప్రసాదం కోరినన్ని లడ్డూలు ఇవ్వడంలేదనే భక్తుల నుండి విమర్శలు, అసహనం వ్యక్తమవుతోంది. తాజాగా టిటిడి అధికారులు తమపాలన బ్రాండ్ చూపాలని ఇప్పుడు సామాన్యభక్తులకు విక్రయించే లడ్డూలపై ఆంక్షలు అమలుచేస్తున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దర్శన టోకెన్, టిక్కెట్‌పై ఒక ఉచిత లడ్డూ అందుకునే విధానం అమలవుతోంది. అదనపు లడ్డూలు కోసం ఒక్కోలడ్డూ 50రూపాయలు లెక్కన పొందుతున్నారు. మరీ భక్తుల రద్దీ 1.30లక్షలమందికి పెరిగితే ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే కౌంటర్లలో సిబ్బంది విక్రయిస్తుంటారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా టిటిడి ఆంక్షలు అమలుచేస్తోంది. ఎటువంటి దర్శన టిక్కెట్లు ,టోకెన్లు లేకున్నా సామాన్యభక్తులకు ఆధార్‌కార్డుపై ఒకరికి 2లడ్డూలు అందుకునే వెసలుబాటు కల్పించారు. ఇక దర్శన టిక్కెట్, టోకెన్ కలిగిన భక్తులు ఉచిత లడ్డూతోబాటు నాలుగునుండి ఆరు లడ్డూలు కొనుక్కోవచ్చని గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. దళారులు ఎక్కువై లడ్డూలను భక్తులకు అధిక ధరలకు విక్రయించినట్లు టిటిడి గుర్తించిందని ప్రకటించారు.

## టిటిడికి రవాణావాహనం విరాళం



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి రవాణాకు అవసరమైన టాటాయోధ 1700బిఎస్ విఐ వాహనాన్ని దాత అందించారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన శ్రీవారి భక్తుడు, దాత రవీంద్రారెడ్డి సుమారు 10లక్షలు రూపాయలు విలువైన ఈ వాహనాన్ని ,తాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిఐ సుబ్రమణ్యం దాత కుటుంబం పాల్గొన్నారు.

## కల్యాణకట్టపీస్‌రేట్ క్షురకులకు వేతనం పెంపు

### -రూ.25వేలు ఇవ్వడంపై పాలాభిషేకం

**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం గోవిందనామస్మరణతో తిరుమలకు వస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకుల వేతనం 25వేల రూపాయలు పెంచడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి వేతనాలు పెంచుతామని, కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకులకు 25వేలు జీతం ఇస్తామని హామీని నెరవేర్చారు. దీంతో గురువారం ఉదయం తిరుమలలోని కల్యాణకట్టలో పనిచేసే పీస్‌రేట్ క్షురకులు అధ్యక్షుడు హరి, కార్యదర్శి జి.ప్రసాద్, కమిటీ సభ్యులు రాదాదేవి, సాధికార కమిటీ సభ్యుడు మన్నెం శ్రీనివాసులు పెద్దసంఖ్యలో క్షురకులు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు అలిపిరి వద్ద పాలాభిషేకం చేశారు. అలాగే పాదాలమండపం వద్ద ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరించాలని, స్వామివారి ఆశీస్సులుండాలని వేడుకుంటూ కొబ్బరికాయలు కొట్టారు. నాయీబ్రాహ్మణులకు వేతనంతోబాటు పేస్లిప్ అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోడ్పాడలని కోరారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మలక్‌పేట ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చెప్పారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం

**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు సంతోషంగా ఉంటుందని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్, భూపాల్‌పల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 6042/2000/F5/PH/CVO/CMOH, Dt.28.08.2024
Number of Works: 8, Value of Works: Zone-I - Rs.5,97,600, Zone-II- Rs.18,06,000/-, Zone-III - Rs.18,48,000/- Zone-IV-Rs.19,87,200/-, Zone-V - Rs.32,44,800/- Zone-VI - Rs.33,88,800/-, Zone-VII- Rs. 14,76,000/- Zone-VIII- Rs. 13,92,000/-
Tender Opening Date: 31.08.2024, Closing Date: 06.09.2024.
Note: Further details at http://www.apeprocurement.gov.in
O/o. the CMOH, Cell: 8886338111 - For Commissioner

# తిరుమలేశుని లడ్డూప్రసాదాలకు మళ్లీ కర్ణాటక 'నందిని' నెయ్యి!

**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ తరువాత అంతటి పవిత్రమైన లడ్డూ ప్రసాదాలను మరింత నాణ్యతగా, రుచిగా తయారుచేసేందుకు కర్నాటక "నందిని" నెయ్యి వినియోగించాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. దీంతో రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకుంది. పైగా నాణ్యతతోకూడిన నెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేయనుంది. కెఎంఎఫ్‌తో గతంలోనూ టిటిడి ఎన్నోఏళ్ళుగా ఒప్పందం ఉన్నా నాణ్యతలేదనే ఆరోపణలపై గత టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఉన్నతాధికారి రద్దుచేసిన విషయం విదితమే. ఇప్పుడు మళ్ళీ భక్తుల నుండి అందిన ఫిర్యాదులతో నాణ్యతతో లడ్డూల తయారీకి నాణ్యత నెయ్యి వినియోగం తప్పనిసరి అని పోటుకార్మికులు తెలిపారు. దీంతో టిటిడి అధికారులు కెఎంఎఫ్‌తో టెండరు ఖరారుచేసి రెండు ట్యాంకర్ల నెయ్యిని బుధవారం రాత్రి తిరుమలకు చేరుకునేలా చూశారు. తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నివేదించే నైవేద్యప్రసాదాల తయారీ, లడ్డూప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తోంది. లడ్డూప్రసాదాలను భక్తులకు రుచిగా, నాణ్యతతో విక్రయించడానికి నందిని నెయ్యి శరణ్యమని భావించారు. ఇప్పటికే తిరుమలేశుని లడ్డూప్రసాదం నాణ్యతతో తయారీచేయడంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కార్యాచరణ రూపొందించారు. ఇందుకు ప్రయోగాత్మకంగా నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న నెయ్యి తెప్పించుకుని లడ్డూలు తయారుచేసి, వాటి నాణ్యత పరీక్షించారు. భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైందని, లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వ మిశ్రమం అస్సలు కనిపించడం లేదని, చక్కెరశాతం ఎక్కువగా ఉందని అధికశాతంమంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దేవుని దర్శనం తరువాత అంతేప్రీతిపాత్రంగా తమతో బాటు పట్టుకెళ్ళే లడ్డూప్రసాదాల ధర ఒక్కో లడ్డూ 50 రూపాయలు వెచ్చిస్తున్నా రుచికరంగా, నాణ్యత లేకపోతోందనేది భక్తుల ఆరోపణలు.

వార్త

మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపు, ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్ల బజారుదారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పాలకులు పదేపదే చెప్తున్నారు తప్ప ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతుందే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళనచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్నివర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగల సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి ఒకవ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటిరోజు ఉండడం లేదు. ఒక ప్రాంతంలో ఉన్న ధర మరొక ప్రాంతంలో ఉండడం లేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతుకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ ఊహకందని రీతిలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటికి ధరలు పాతాళలోకానికి దిగజారిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే ఆకాశానికి ఎదిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులు, అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు ఉద్యమించి ధర్నాలు చేశారు. కొన్ని చోట్ల దాడులకు కూడా పాల్పడ్డారు. కేసులు పెట్టి రైతులను వేధించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చిన పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు ప్రవేశపెట్టారో కానీ ఈ కమార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులుగా నేతల బంధుమిత్రులనో, లేక తమ తోకలుగానో, బకాలుగానో ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలతో తిరస్కరించబడిన వారు ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు, తమకు అవకాశం రానివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని సైతం ఈ కమిటీల్లోకి చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన ఈ కమిటీల ఉనికి నామమాత్రంగానే మిగిలిపోతున్నది. దళారుల సంక్షేమంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్న దళారులపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఏవస్తువు ధర ఎప్పుడు పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బియ్యాన్నే తీసుకుందాం. రికార్డుస్థాయిలో గత మూడునాలుగు యేళ్లుగా వరి ధాన్యం దిగుబడులు వచ్చాయి. నిల్వ చేసుకునేందుకు గోదాములు కూడా సరిపోవడంలేదు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారేది. ఇలాంటి పరిస్థితుల్లో బియ్యం ధర ఇప్పుడు కిలో అరవై రూపాయలకు దాటిపోయింది. ఒక్క బియ్యమే కాదు పప్పుదినుసులు కానీ, మిర్చిలాంటి వాణిజ్యపంటలు కానీ అన్నిధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కూరగాయల ధరల గురించి చెప్పలేని పరిస్థితి. ఒకపక్క ప్రభుత్వ ప్రోత్సాహకాలు తగ్గడం, మరొకపక్క వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో కూరగాయల సాగుగణనీయంగా తగ్గిపోతున్నది. నూనెల పరిస్థితి చెప్పలేం. పెరిగిన ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీచేయలేకపోతున్నారు. ప్రభుత్వం అనేది ఒకటి ఉందా? నియంత్రణ చేసే అధికారం దానికి ఉందా అనే సందేహాలు కూడా కలుగుతున్నాయి. ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. పెరుగుతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారిగూర్చి చింతలేదు కానీ రెక్కాడితే డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు పరిమితి ఆదాయం గలవారి పరిస్థితి అయోమయంగా ఉంది. పాలకులు కళ్లుతెరవాలి. ధరల నియంత్రణను మాటల్లోకాదు చేతల్లో చూపాలి.

ఇతరులకు మంచి చేసే వ్యక్తి, తనకు తాను మంచి చేసుకున్న వాడు అవుతాడు.



సెనెకా

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. అందుకే విద్యావంతుడు అజేయుడు.



మాక్సింగోర్కీ

# ప్రజావాక్కు



## పారదర్శకంగా ఉండాలి

**ఇటీవల** తెలంగాణలో కాంగ్రెసుప్రభుత్వం తమ ఎన్నికల హామీలో భాగంగా కొత్త రేషన్ కార్డులు జారీ కోసం ప్రక్రియ మొదలుపెట్టింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. ఇందులో ఆచితూచి వ్యవహరించాలి. కొత్త కార్డుల జారీ పారదర్శకంగా ఉండాలి. భారాసా అధికారంలో ఉన్నప్పుడు ఇదిగో, అదిగో అని ప్రజలను ఊరించింది. కానీ జారీ చేయలేదు. ఇక ఈప్రభుత్వం జారీచేసేందుకు కృషి చేస్తుంది. ఇక్కడ కొంత ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ కొత్త రేషన్ కార్డులు ఇష్టానుసారంగా కాకుండా అసలైన అర్హులకే చెందాలి. అంతేకానీ పార్టీల వారికీ అధికార పార్టీ నేతలకు వారి అనుచరులకు అందకుండా అడ్డుకోవాలి. రాష్ట్రంలోఎంతోమంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. అటువంటి వారికి మాత్రమే ఈ కార్డులు అందేలా జాగ్రత్త పడాలి. అప్పుడే ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకం విశ్వాసం కలుగుతాయి. రేషన్ కార్డులను మరే ఇతర పథకాలకు అనుసంధానం చేయవద్దు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**దేశభాషలందు** తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయులు. గత దశాబ్దకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఆంగ్లభాషలో మాట్లాడడం గొప్పగా భావిస్తున్న ఈ తరుణంలో తమిళనాడు ఎంపి గోపీనాథ్ లోక్‌సభలో ప్రమాణస్వీకారం తన మాతృభాష తెలుగులో చేయడం హర్షణీయం. అలాగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కూడా తెలుగులో మాట్లాడటం ఈపరిణామంతెలుగు భాషాభిమానులను పులకింపచేసింది. ఇదేస్ఫూర్తిని చట్టసభల్లో జరిగే చర్చల్లోనూ, ప్రశ్నలను లేవనెత్తడంలోనూ చేయాలి.

-ఎన్.రాజశేఖర్, నల్గొండజిల్లా

## ధరలను తగ్గించండి

సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెరుగుతున్నాయి. గత కొన్నివారాలుగా నిత్యావసరాలకు రెక్కలొచ్చాయ్. కందిపప్పు, పెసరపప్పు, నూనె, చింతపండు ఎండు మిర్చిఅన్నిధరలు ఆకాశాన్ని అంటాయి. వాటికితోడు కూరగాయల ధరలు కూడా పెరగడం భారంగా మారింది. ప్రభుత్వం తక్షణం ధరలను నియంత్రించాలి.

-జి. భాస్కర్, హైదరాబాద్

## తప్పుడు మాటలు

**దేశంలో** సాంకేతిక విప్లవానికి నాంది పలికినవారు పంచాయతీలను పటిష్టపరిచి గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారు 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించిన వారు దేశంలోనూ పాలనలోనూ ఎన్నోమార్పులు తెచ్చినవారు మృదుభాషి, స్నేహశీలి, మంచిమనసున్న వారు దివంగత మాజీప్రధాని రాజీవ్ గాంధీని అవమానిస్తూ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని హైదరాబాద్‌లో స్థాపించడమేంటని దాన్నిమేము కూలగొడతామని రాజీవ్‌గాంధీ విమానాశ్రయం పేరును మార్చి వేస్తామని అంటూ మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ నాయకులకే కాక రాజీవ్ గాంధీని వ్యక్తిగతంగా ఇష్టపడేవారందరికి చాలా బాధ కలిగిస్తోంది. కొద్దిరోజుల క్రితం మహిళలను కూడా కెటిఆర్ తన మాటలతో అవమానించి చాలా మందికి బాధ కలిగించారు.

-మిథునం, హైదరాబాద్

## రెండు ఇళ్లకు ఒకే నంబర్

**తెలంగాణ** ప్రభుత్వం రాజధాని మహానగరానికి అనేక సౌకర్యాలు కలిగించడానికి అంటూ సర్వే చేస్తామంటోంది. రాజధానిలో కలిసిపోయిన మునిసిపాలిటీలతోనో మహానగర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అయింది. ఈ కలిసిపోయిన మున్సిపాలిటీలలో ఖాళీ స్థలంలో నిర్మితమైన భవనాకి ఇంటి నెంబర్ ఉదాహరణకు 18 ఇస్తే, ఎడమ పక్కన, కుడిపక్కన నిర్మితమైన వాటికి రెంటికీ 19 నెంబరు ఇచ్చేశారు సిబ్బంది. బ్యాంకు ఎటియం కార్డుల వంటివి తికమకలో తిరిగి వెళ్తున్నాయి. ఇలాంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే సరిచేయాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

## పెరుగుతున్న నిరుద్యోగం

**భారత్‌లో** నిరుద్యోగం వివిధకమిటీల ద్వారా అవగతం అయింది. అది దంత్వాల కమిటీ 1969 రూపంలోనూ, 1973 భగవతి కమిటీరూపంలో నిర్వచనాలు వచ్చిన కార్మికశక్తి మొదలైన సామాజిక ఆర్థిక అంశాలపైన ప్రామాణీకరణ జరిగింది. భగవతి ప్రకారం 183రోజుల కంటే తక్కువ రోజులు పని చేసిన వారు నిరుద్యోగిగా పరిగణించి 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో అసంఘటిత రంగంలో ఉద్యోగాల కల్పనమూలంగా సంఘటిత రంగంలో ఉద్యోగాలకల్పన జరగలేదు అని మాంటెక్‌సింగ్ అహ్లువాలియా లాంటి వాళ్ల ప్రతిఘటించారు. అసంఘటిత రంగం ద్వారా 50శాతం ఆదాయం లభించినా అందులో ఐదు శాతం ఉపాధి వృద్ధి లభిస్తున్నది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# 'హైడ్రా'తో అక్రమాలకు చరమాంకం?

తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చతెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించడం లేదు. డ్రగ్స్ మీద ఉక్కుపాదం, శాంతి భద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరోగుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్‌వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటిపార్కులు, హెల్త్‌హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్తనగరంలో కొలువుదీరనున్న వేళ భాగ్యనగరపు భవి తనుదెబ్బతీసే ఏచర్యనూ సహించకూడదనే ధోరణితో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు.



మన్నారం నాగరాజు

అక్రమం, అరాచకం, అన్యాక్రాంతం వంటివి అంతరించేందుకు అడుగులు వేస్తున్న హైడ్రాకు జేజేలు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు, కబ్జాకు గురైనట్టు ఎప్పుడూ కాలేదంటే అతిశయోక్తి కాదు. అబద్ధం అంతకంటే కాదు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోనైతే ఈ పరిస్థితి మరీ దారుణంగా తయారు అయింది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా చెరువులు, కుంటల కబ్జాలు జరిగాయన్న విషయం చిన్న పిల్లలను అడిగినా చెప్పే పరిస్థితి ఉన్నది. కాగా, గతేడాది డిసెంబర్‌లో తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ సర్కారు, కెసిఆర్ హయాంలో అవకతవకలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తూ అడుగులు వేస్తున్నది. తొలుత కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశం, తాజాగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చర్యలతో రాజధాని హైదరాబాద్‌లోని చెరువుల్లో ఆక్రమణలపై ప్రభుత్వం చాలాదృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నది. ఇప్పటికే హైడ్రా అధికారులు హైదరాబాద్ పరిధిలోని అనేక ప్రదేశాలలోని ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లోని అక్రమ భవనాలను కూల్చుతున్నారు. చట్టాల పరిధిలో పనిచేస్తూ, చట్టాలను తోసిపుచ్చి నిర్మించిన అనేక భవనాలను బుల్డోజర్లతో కూల్చేస్తూ ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడం సర్వత్రా సంతోషకరమైన అంశం. ఈ పరిణామం అందరం స్వాగతించాల్సిన విషయం. అయితే పేదల గుడిసెల వైపు హైడ్రా చూడటం సరికాదు. గతవారం రోజులుగా హైడ్రా అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. హైడ్రా వేగం చూసే జన్వాడ ఫాంహౌస్ కేసులో మాజీ మంత్రి కెటిఆర్ తన బినామీ వ్యక్తి (పేరుకే లీజుకు తీసుకున్న అని చెప్పారు)తో హైకోర్టును ఆశ్రయించినా అక్కడేం ఊరట కల్గలేదు. ఇక ప్రముఖ సినీ నటుడు తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చి వేయడం సాహసోపేతలమైన చర్యగా అభివర్ణించవచ్చు. చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు తన మిత్రులైనా విడిచిపెట్టేది లేదని ముఖ్యమంత్రిఅన్నారు. హైడ్రాకు స్వయంప్రతిపత్తి కల్పించి ఆ సంస్థ కమిషనర్‌గా ఏవి రంగనాథ్‌ను నియమించిన ప్రభుత్వం చాలా మంచి పని చేసిందని చెప్పవచ్చు. ఆయనకు మంచి సిన్సియర్ అధికారి అని పోలీసు డిపార్టుమెంటులో పేరుంది. అందుకే అన్యాక్రాంతమైన భూములను రక్షిస్తూ, అక్రమార్కులు, విక్రమార్కుల గుండెల్లో ఆయన రైళ్లను పరిగెత్తిస్తున్నారు. ఆ సంస్థ స్వతంత్రంగా పనిచేసే అవకాశాన్ని కల్పించి, రాజకీయ విమర్శలు రాకుండా జాగ్రత్తపడుతోంది. ఇదే సమయంలో గత పదేళ్లకాలంలో తమ ప్రాంతాలలో జలసిరితో



కళకళలాడిన చెరువులు, కుంటలను పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిన బిఆర్‌ఎస్ నేతల అక్రమాలను బయటపెట్టడమే హైడ్రా లక్ష్యమని, వారు చెరపట్టిన ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల కబ్జాల అంతు చూడాలని కూడా సామాజిక పర్యావరణ వేత్తలు బలంగా కోరుకుంటున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలపై కెసిఆర్ ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలిపోగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ భూములను చెరబట్టిన వారి పీచమణచటమనే పనిని మొదలు పెట్టి తన నిబద్ధతను చాటుకుంటోందనే ప్రశంసలు తెలంగాణ ప్రజానీకం నుంచి వెల్లువెత్తుతున్నాయి. అయితే వివక్ష బిఆర్‌ఎస్ నేతలు మాత్రం హైడ్రా తమ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శలకు దిగుతున్నారు. హైడ్రా కూల్చివేతలపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అయితే ఒక అడుగు ముందుకువేసి ఏకంగా ఎదురుదాడి మొదలు పెట్టారు. హైడ్రా కేవలం తమ పార్టీ నేతల నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటోందని, కాంగ్రెస్ మంత్రులు, టిడిపి అధినేత నిర్మాణాల జోలికిపోగలదా? అంటూ పసలేని వాదనను తెరపైకి తెచ్చే యత్నం చేశారు. తద్వారా ఒక స్వతంత్ర ప్రభుత్వ సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలకు ఆటంకం కలిగించడమే కాకుండా వాటికి రాజకీయ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా తమ పార్టీ నేతలు అక్రమ నిర్మాణాలు చేపట్టారనే విషయాన్ని ఆయన పరోక్షంగా అంగీకరించారని భావించాల్సివస్తోంది. హైడ్రా తీసుకుంటున్న చర్యలను సామాన్యులు స్వాగతిస్తున్నారు. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాదని, రానున్నరోజుల్లో జిల్లా, మండల స్థాయి వరకు హైడ్రా చర్యలు తీసుకోనున్నదనే వార్తలతో క్షేత్రస్థాయిలోని గులాబీ శ్రేణుల్లో కలకలం నెలకొంది. ఇదే సమయంలో గత పదేళ్లుగా వీరు చేపట్టిన అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదులు చేసీ చేసీ విసిగిపోయిన సామాజిక కార్యకర్తలు, పర్యావరణ ప్రేమికులు, మరోసారి ధైర్యంగా తమ ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాల మీద ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్‌ఎస్ హయాంలో సాగిన పలు అక్రమాలను గుర్తించి, వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. వీటిని రాజకీయ కోణంలోచూస్తూ విపక్షాలూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ధైర్యంగా ముందుడుగు వేస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చతెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించడం లేదు. డ్రగ్స్ మీద ఉక్కుపాదం, శాంతి భద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరోగుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్‌వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటి పార్కులు, హెల్త్‌హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్తనగరంలో కొలువుదీరనున్న వేళ భాగ్యనగరపు భవి తనుదెబ్బతీసే ఏచర్యనూ సహించకూడదనే ధోరణితోముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. ఈ సాహసోపేతమైన అడుగుల ద్వారా సిఎం రేవంత్ ఒక మార్కునైతే సృష్టించగలిగారని స్పష్టంగాచెప్పవచ్చు. ఇదేవిధంగా ప్రభుత్వం ముందుకెళ్లి అక్రమార్కులు, వక్రమార్కులకు తగిన గుణపాఠంచెప్పాలి. ●

# చిన్న పరిశ్రమలతో దేశానికి పెద్ద ప్రయోజనాలు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

దేశ సర్వతోముఖాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి చిన్నతరహా పరిశ్రమలు వెన్నెముకగా నిలవడంతోపాటు ఉద్యోగ ఉపాధుల కల్పనలో పెద్దఎత్తున దోహదపడుతున్నాయి. ఈ విషయాలను గ్రహించిన భారత ప్రభుత్వం 30 ఆగస్టు 2000ను చిన్నతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వాలనే సదుద్దేశ్యంతో సమగ్ర పాలసీ ప్యాకేజీని తీసుకురావడం జరిగింది. సమగ్ర దేశాభివృద్ధిలో సింహభాగం తీసుకోవడంతో ఆ రోజుకు గుర్తుగా 2001 నుంచి ప్రతియేటా 30 ఆగస్టు రోజున దేశవ్యాప్తంగా పౌరసమాజం, పరిశ్రమ వర్గాలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, జాతీయ చిన్న పరిశ్రమ దినం (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. దేశాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమల పాత్రను కొనియాడడం, ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం చేయడం, సఫల చిన్న పరిశ్రమల యాజమాన్యాలను సన్మానించడం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూతనివ్వడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, ప్రజల్లో వీటిపట్ల అవగాహన పెంపొందించడం, కష్టసమయాల్లో ఆదుకోవడం, వాటి అవసరాలను సింగిల్‌విండో విధానంలో పరిష్కరించడం లాంటి ఉద్దేశాలను ప్రచారం చేసే వేదికగా 'జాతీయ చిన్న పరిశ్రమ దినం' ఉపయోగపడుతున్నది. పదికోట్లకు మించని పెట్టుబడులతో ప్రారంభమై, 50కోట్లకు మించని వార్షిక ఆదాయాన్నిచ్చే పరిశ్రమలను చిన్నపరిశ్రమలు అంటారు. నేడుఅత్యంత భారీ పరిశ్రమలను నడుపుతున్న యాజమాన్యాలు తొలినాళ్లతో చిన్న పరిశ్రమల స్థాపనతోనే ఎదిగిన వారే అని గమనించాలి. రిలియన్స్, ఇన్ఫోసిస్ లాంటి అనేక ప్రఖ్యాత కంపెనీలు కొన్ని దశాబ్దాల క్రితం చిన్న పరిశ్రమలుగానే ప్రారంభమైనట్లు మనకు చరిత్ర వివరి స్తున్నది. సృజనశీలురు, విలక్షణ ఆలోచనపరులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా వేల, లక్షలమంది సూక్ష్మ, చిన్న పరిశ్రమ స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఉన్నత విద్య అభ్యసించిన యువత ఉద్యోగాల వెంట




పడకుండా సొంత చిన్న పరిశ్రమలను ప్రారంభిస్తున్నారు. అనేకులు సఫలం కూడా అవుతున్నారు. పేదవర్గాలకు చెందిన యువ విద్యావేత్తలకు చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో కూడిన లేదా వడ్డీ లేని రుణాల రూపంలో ఆర్థికసహాయం కూడా అందించడం జరుగుతోంది. డిజిటల్ ప్రపంచ ఆలోచనలను పసిగట్టి వైవిధ్యమైన వస్తువులను తయారు చేయడం, భారీ పరి శ్రమలకు ముడిసరుకు లేదా మధ్యంతర వస్తువులను అం దించడం, వస్తు పంపిణీ వ్యవస్థలో కీలకపాత్ర వహించడం లాంటి ప్రధాన బాధ్యతలను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమ లు సమర్థవంతంగా మోస్తున్నాయి. అధికశాతం దేశ యువత ఎంఎస్‌ఎంఈ రంగాల్లో ఉద్యోగ ఉపాధులు పొందుతున్నారని గమనించాలి. భారత దేశవ్యాప్తంగా 6.3 కోట్లకుపైగా ఎంఎస్‌ఎంఈలు పనిచేస్తున్నాయి. ఈ పరిశ్రమలు భారీ అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన విడి భాగాలను సరఫరా చేయడం జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో అధిక భాగం ఈ రంగంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. ఔళి, తోలు, ఔషధాలు, ఆటోమోటివ్స్, ఆభరణాలు, రత్నాలు లాంటి అనేక ఉత్పత్తులు 45శాతం వరకు ఎంఎస్‌ఎంఈల ద్వారానే జరుగుతున్నాయి. ఎంఎస్‌ఎంఈల కృషితో 2025 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ వ్యవస్థగా అవతరించనున్నది. 2020 నుంచి 'ఆత్మనిర్భర్ భారత్' ప్యాకేజీ కింద ఎంఎస్‌ఎంఈలకు భారీ ఎత్తున ఊతం ఇవ్వడం కొనసాగుతున్నది. చిన్న పరిశ్రమల ద్వారా ఉపాధికల్పన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, సాంస్కృతిక వారసత్వాన్ని, సంప్రదాయాలను సంరక్షించడం లాంటి పలు ప్రయోజనాలు కలిగి ఉన్న ఎంఎస్‌ఎంఈలను కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని గమనించాలి. ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించడానికి ఎగ్జిబిషన్స్, ట్రేడ్ ఫెయిర్స్, సెమినార్లు, వర్క్‌షాపులు, అవార్డులు, గుర్తింపులు, విధానపరమైన మద్దతు ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. ఆర్థిక సహాయం, డిజిటల్ టెక్నాలజీని అందుబాటులోకి తేవడం లాంటివని కాలానుగుణంగా జరగాలి. దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న ఎంఎస్‌ఎంఈలను అక్కున చేర్చుకొని, అవసరమైన మద్దతు ఇస్తూ నిబద్ధతతో కూడిన చేయూతను అందించాలి. ●

# ప్రజాపాలనలో మహిళకు భద్రత కల్పించలేమా?

మేకిరి దామోదర్

మన దేశాన్ని 'భారతమాత'గా సమాజంలో మహిళను తల్లిగా, ఇల్లాలిగా, చెల్లిగా, కన్నబిడ్డగా సమున్నతంగా, సముచితంగా మర్యాదపూర్వకంగా గౌరవించాల్సిన నాగరిక సమాజం మనది. కానీ నేడు మనిషి విచక్షణ కోల్పోయి మహిళలపై ఇంటా, బయట కనీస భద్రత లేని తీరుతో హింస, హత్యాచారాలు, హత్యలు, అఘాయిత్యాలు, నానాటికి పెరిగిపోతున్నాయి. మానవ మృగాలు అనేక విధాలుగా ఆకృత్యాలకు పాల్పడుతూ, అనాగరికతకు ముఖచిత్రంగా మారుతోంది. ప్రజాస్వామ్యదేశంలో చట్టబద్ధ పాలనలో ఆడపిల్లలు, మహిళలపై అమానుష ఆకృత్యాలకు బరితెగిస్తూ, తెగబడుతున్న కీచకులకు సకాలంలో కఠినశిక్షలు విధించలేనప్పుడు, లింగ వివక్షను సమూలంగా సమాజం నుండి నిర్మూలించనప్పుడు చట్టబద్ధపాలన ఎలా అవుతుంది? కోల్‌కత్తాలోని ఆర్జీకర్ వైద్యకళాశాల ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై ఘోరాతి ఘోరంగా, అమానుషంగా హత్యాచార ఘటనకు పాల్పడిన రాబంధులకు శిక్షపడుతుందా? చట్టాలు చట్టుబండలై, నేరస్తులకు చుట్టాలవుతున్నాయని యావత్ దేశం దిగ్భ్రాంతికి లోనవుతుంది. గత 12యేళ్ల క్రితం దేశ రాజధానిలో కదులుతున్న బస్సులో 'నిర్భయ'పై జరిగిన అత్యాచారం దేశవ్యాప్తంగా గగ్గోలు రేపింది. స్త్రీలకు సరైన రక్షణ కల్పించలేని వ్యవస్థఅసమర్థతను చీత్కరిస్తూ ఆనాడు యువత పెద్దఎత్తున ఉద్యమించింది. ఇకపై అటువంటి ఘోరకృత్యాలు దేశంలో చోటుచేసుకోకుండా చూస్తామంటూ మాటలెన్నో చెప్పిన నాటిపాలకులు హడావుడి చట్టాలకు పదును పెట్టారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన కీచకులకు కఠినశిక్షలు పడేలా చట్టాలను రూపొందించారు. అయినా ఆతర్వాత కూడా హైదరాబాద్‌లో 'దిశ' ఉదంతం చూశాం. ఇలా మహిళలపై అకృత్యాలు నిత్యం దేశంలో జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు ఎన్ని వచ్చినా 'శిక్ష పడుతుందనే భయం లేకనే' ఇంత అమానవీయంగా వ్యవహరిస్తున్నారు. ఆనాటితో పోలిస్తే పరిస్థితులు ఇంకా అధ్వాన్నంగా తయారయ్యాయి. అధికారిక గణాంకాల ప్రకారమే 2012లో దేశ వ్యాప్తంగా స్త్రీలపై దాదాపు పాతికవేల అత్యాచారాలు చోటు చేసుకున్నాయి. 2022లో అవి 31,516కు పెరిగినాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, ఒడిశాలో మృగాళ్లు స్వేచ్ఛా విహారం చేస్తున్నట్లు సర్కారీ నివేదికలే వెల్లడిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్త్రీలపై లైంగిక దాడులు ఎక్కువగానే జరుగుతున్నాయి. గృహహింస, అపహరణ, హత్యాచారం, బాలికలు, మహిళల అక్రమ రవాణా, లైంగిక వేధింపుల వంటివి యేడాది యేడాదికి అధికమవుతున్నాయి. ఇది మహిళలకు ప్రాణసంకటంగా, ప్రగతికి ఆటంకంగా మారుతుంది. ఇదిలా



ఉంటే బాలికలు, మహిళలపై నమోదవుతున్న అనేకానేక ఘోర ఘటనలు అసలువెలుగులోకి రావడంలేదు. ఫిర్యాదు చేసేందుకు బాధితులు వెనుకాడడమే అందుకు ప్రధాన కారణం. వారు ధైర్యంగా ఫిర్యాదు ఇచ్చిన సందర్భాల్లోనూ కేవలం 1.6శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడుతుండటం వాస్తవపరిస్థితికి అద్దంపడుతుంది. ఇలాంటి అలసత్వం మూలంగా దేశంలో మహిళలు, బాలికలపై హింస అంతకంతకూ పెరిగిపోతోంది. కేంద్ర గణాంకాలు కార్యక్రమాలు అమలు మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన 'భారత్‌లో మహిళలు- పురుషుల పరిస్థితి- 2023' నివేదిక ప్రకారం మహిళలపై జరిగిన దారుణాలపై విచారణకు వచ్చిన ఉదంతాల్లో కేవలం రెండు శాతంలోపు కేసుల్లో మాత్రమే శిక్షలు పడుతున్నాయి. ఇలా అనేకరకాలుగా స్త్రీలపై హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు, బలవంతపు వివాహాలు, సైబర్ వేధింపులు, అక్రమ రవాణా, దాష్టీకాలు జరుగుతున్నాయి. ఈ హింసాత్మక పరిస్థితులు వారి ఎదుగుదలకు ప్రధాన అవరోధంగా మారుతున్నాయని నివేదిక వివరించింది. దాన్ని అంతం చేయడం ద్వారానే అతివల సాధికారతకు అడ్డంకులు తొలుగుతాయని ఆ నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో బాధితుల్లో అత్యధికులు 18 నుంచి 30 యేళ్లలోపు మహిళలే అధికంగా ఉండడం, బాధితుల్లో పనిచేసే వారిలోనే ఎక్కువ మందిపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇంటా, బయట పనిచేసే చోటుకు వెళ్తున్నప్పుడు అఘాయిత్యాలకు బలవుతున్నారు. రాత్రిపూట పని వేళల్లో పనిచేసే ప్రదేశాలలోఅత్యాచారాలు జరుగుతున్నాయి. హత్యాచార నిరోధానికి ప్రభుత్వాలు అనేకచర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఘటనలు జరగడం మాత్రం ఆగడం లేదు. ఘటనల్లో చాలావరకు ఎక్కువగా వెలుగుచూడడంలేదు. తమపై జరిగిన హింసాత్మక ఘటనలు బయటపెట్టడం తమకు కళంకంగా, అవమానంగా మారుతుందనే భయాందోళన, అపోహలతో చాలా మంది ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. భారతదేశం ప్రగతి పథంలో ఆర్థిక శక్తిగా దూసుకుపోతుందని గొప్పలుచెప్పుకున్నా పాలకులారా ఆర్థిక కార్యకలాపాల్లో అన్ని రంగాల్లో, విభాగాల్లో మహిళా భాగస్వామ్యం పెరగాలి. అది సాధ్యపడాలంటే పని ప్రదేశాల్లో కనీస రక్షణ చర్యలుచేపట్టాలి. కానీ అన్నిచోట్ల విపరీతమవుతున్న లైంగిక వేధింపులు మహిళా అభ్యున్నతికి ఆటంకంగా నిలుస్తున్నాయి. సమాజాన్ని వెనక్కి నడిపించే ఇటువంటి వాటిని అరికట్టాలంటే పని ప్రదేశాల్లో ఇంటా, బయట లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పక్కాగాఅమలు చేయాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో కేసులను సత్వరం విచారణ జరిపి దోషులకు కఠినమైన శిక్షలు విధించాలి. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దేశానికి తలవంపు తెస్తున్న ఈ హత్యాచార విష సంస్కృతిని రూపుమాపినప్పుడే ఈ దేశం బాగుంటుంది. మహిళలు ఆగ్రహిస్తే ఈ సృష్టికి, మానవజాతికి పుట్టగతులుండవు. పాలకా, పొలిటికల్ మైలేజ్ వీడుమా? ఓ ఆధునిక సమాజమా? విద్యాబుద్ధలతో చైతన్యవంతులైన కూడా అనాగరికంగా విచక్షణ కోల్పోయి మహిళలపై నీచాతి నీచమైన అమానుష, ప్రవర్తన వీడండి. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో పాలకులు, పాలితులు తమ తమ బాధ్యతలను తు.చ తప్పక పాటిస్తే మనం ఆశించిన సమున్నత విలువైన సమాజం ఏర్పడుతుంది. ●

గుంటూరు వార్త

# రిజర్వేషన్లు ఎత్తివేస్తారనే దుష్ప్రచారంతోనే సీట్లు తగ్గాయి

## -భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

**గుంటూరు విద్య,ఆగస్టు 29,ప్రభాతవార్త :** బిజెపి అధికారంలోనికి వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేస్తారనే దుష్ప్రచారంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు తగ్గాయని బిజెపి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుష్ప్రచారంతోనే గత ఎన్నికల్లో 60సీట్లు తగ్గాయన్నారు.త్రిపురలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిందని,బిజెపి కార్యకర్తల బలమున్న పార్టీ అని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని,35నుండి 36లక్షల మంది బిజెపి సభ్యులు ఏపిలో ఉన్నారని గడచిన ఎన్నికల్లో బిజెపి అందించిన పాలనతో ప్రజల వద్దకు ధైరంగా వెళ్ళగలుగుతున్నామన్నారు. 2012నుండి బిజెపి సభ్యత్వం 25లక్షలతో మొదలై 18కోట్ల సభ్యత్వం నేడు నమోదు చేసుకుందని సెప్టెంబర్ 2న మొట్టమొదటి బిజెపి సభ్యత్వం ప్రధాన నరేంద్రమోడీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా చేతుల మీదుగా తీసుకుంటారన్నారు.విలేకరుల సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి రాష్ట్ర కిసాన్ మోర్చా ఇన్చార్జి జాతీయ కార్యవర్గ సభ్యులు భారతీ మోహన్, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.సురేష్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాద్,కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, పోకాలస్వామి రవిబాబు,బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండురంగ విఠల్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తుళ్ళిమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీసత్య షిర్డిసాయిబాబాను దర్శించుకున్న సినీనటులు

**మంగళగిరి,ఆగస్టు 29,ప్రభాతవార్త :** నగర పరిధిలోని పెదవడ్లపూడి సత్య షిర్డి సాయిబాబా మందిరంలో గురువారం సాయంత్రం సినీనటులు మాగంటి మురళీమోహన్ బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఆలయ ఛైర్మన్ పాతూరి నాగభూషణం సినీనటులు మురళీమోహన్‌ను ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మురళీమోహన్ గోశాలను సందర్శించి



గోవులకు దానాలు అందించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు,అన్నే శరత్‌బాబు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా క్రీడా, మాతృభాషా దినోత్సవాలు

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గురువారం మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తు పెట్టుకోవాలన్నారు. జిడుగు రామ్మూర్తి భాష అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. అదే విధంగా క్రీడలలో దేశ కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచ వ్యాప్తంగా నిలిపిన మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను గుర్తు పెట్టుకోవాలన్నారు.



చిలకలూరిపేట ఏఎంజి పాంశాల రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. సత్తెనపల్లి మండలం నందిగామ జెడ్పీ పాఠశాల, పసుమర్రు జెడ్పీ పాఠశాల, సుగాలి (సత్తెనపల్లి) జెడ్పీ పాఠశాల, శావల్యాపురం జెడ్పీ పాఠశాలలకు కలెక్టర్ అరుణ్‌బాబు ఈ సందర్భంగా పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్, డిఆర్‌ఓ వినాయకం, డిఈఓ ఎం. వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి సి. హెచ్. కోటేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో కత్తిపోట్ల కలకలం

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** నరసరావుపేటలో గురువారం జరిగిన కత్తిపోట్ల సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ప్రకాష్‌నగర్‌లోని సిరి అపార్ట్‌మెంట్ వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులపై దుండగులు దాడికి పాల్పడ్డారు. దాడి సంఘటనలో విశ్రాంత ఎలక్ట్రికల్ సిఈ రాధాకృష్ణ తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యసేవలను అందిస్తున్నారు. దుండగుల దాడిలో రాధాకృష్ణతో పాటు ఆయన భార్యకు గాయాలయ్యాయి. దాడి చేసిన వ్యక్తులు కారులో వచ్చి కత్తులతో దాడికి పాల్పడినట్లు బాధితులు తెలిపారు. తాము పాస్‌పోర్ట్ పనిపై హైదరాబాద్‌కు వెళ్తుండగా ఈ సంఘటన జరిగిందన్నారు. కాగా బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెస్సెస్ భవన్‌లో హరికృష్ణ వర్ధంతి

**మంగళగిరి,ఆగస్టు 29,ప్రభాతవార్త :** ఎన్టీఆర్ తనయుడు,మాజీమంత్రి నందమూరి హరికృష్ణ 6వ వర్ధంతిని స్థానిక టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ నందమూరి హరికృష్ణ అందరి మనసుల్లో నిలిచిన వ్యక్తి అని,రాజ్యసభలో తెలుగులో మాట్లాడి తెలుగుకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన వ్యక్తి అని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా,రాజ్యసభ సభ్యుడిగా పార్టీకి ప్రజలకు ఎంతోసేవ చేశారని పేర్కొన్నారు.నాడు నందమూరి తారకరామారావు తలపెట్టిన ప్రజాచైతన్యయాత్రను లక్షలాది కిలోమీటర్లు తానే స్వయంగా నడుపుతూ రాష్ట్రం నలుమూలల పర్యటించారన్నారు.హరికృష్ణ మన మధ్యలో లేని లోటు తీర్చలేనిదని ఆయన ఆశయ సాధనకు నాయకులు,కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్,గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్‌బాబు,పట్టణ కార్యదర్శి బైరుబోయిన శ్రీనివాసరావు,తోట శ్రీను బాబు,తోట సాంబయ్య,పిన్నిబోయిన నరేంద్ర,తోట శ్రీనివాసరావు,జంధ్యాల ఏడుకొండలు పాల్గొన్నారు.



# ఎంఎస్ విక్రమ్‌ను అభినందించిన ఏఎన్‌యు విసి గంగాధరరావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్ విభాగంలో పరిశోధన చేసినందుకు ప్రముఖ సినీ నటులు ఎం.ఎస్.నారాయణ కుమార్డు ఎం.ఎస్. విక్రమ్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు అభినందించారు.చైల్డ్ లేబర్ సిథితిగతులపై విక్రమ్ పిహెచ్‌డి చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చైర్ విభాగాధిపతి ఆచార్య అశోక్‌కుమార్‌తో కలసి విక్రమ్ విసి గంగాధరరావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.విక్రమ్ హీరోగా,నటుడిగా,క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తూనే న్యాయశాస్త్ర విభాగంలో పిజీ పూర్తిచేశారు.ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో ఉంటూనే తనకున్న నటన పట్ల ఆసక్తితో వెబ్ సిరీస్‌లలో నటిస్తున్నారు.ఈ సందర్భంలో డి.కిరణ్‌వర్మ,అంబేద్కర్ చైర్ సిబ్బంది డాక్టర్ వి.శ్రీనివాసరావు,ఎన్.అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా రెవిన్యూ, ఆర్‌అండ్‌బి, విద్యుత్‌శాఖ, ఇతరశాఖల కేంద్రంలో శుక్రవారం జెఎన్‌టియు కళాశాల ఆవరణలో నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేశామన్నారు. జిల్లా




వన మహోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

అన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావులతో కలిసి సభా వేదికలను, వేడుకలకు సంబంధించిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పల్నాడు జిల్లాకు తొలిసారిగా వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జెఎన్‌టియు మైదానంలో ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమానికి 600 మందికి పైగా పోలీస్ సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ప్రజల సౌకర్యం కొరకు మంచినీరు, తాత్కాలిక మరుగుదొడ్లు వంటివి ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే వివరించారు. సభకు వేలాదిగా తరలివచ్చే ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కనివిని ఎరుగని రీతిలో వన మహోత్సవాన్ని విజయవంతం చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# వరల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో సాదియాకు గోల్డ్ మెడల్

**మంగళగిరి,ఆగస్టు 29,ప్రభాతవార్త :** మంగళగిరి కి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ సాదియా ఆలామ్స్ మరోసారి మెరిసారు.మాల్టా దేశంలో ఆగస్టు 28నుంచి సెప్టెంబర్ 8వరకు జరిగే జూనియర్ వరల్డ్ మెన్ అండ్ ఉమెన్ ఎక్విప్పుడు పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్‌లో సాదియా అల్మాస్ 57కేజీల విభాగంలో ఓవరాల్ గోల్డ్ మెడల్ సాధించింది.స్క్వాట్ 190కేజీలు,బెంచ్‌ప్రెస్ 97.5కేజీలు,డెడ్ లిఫ్ట్ 175కేజీలు మొత్తంగా 462.5కేజీల బరువుఎత్తి ఓవరాల్ గోల్డ్ మెడల్ సాధించి మంగళగిరి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసింది.ఈ మేరకు సాదియా తండ్రి,కోచ్,ఫిట్‌నెస్ జోన్ అధినేత షేక్ సంధాని తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రజాప్రతినిధి,రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను సాధియ ఆర్థిక సహాయం కోరగా,ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరిట మూడు లక్షల రూపాయల ఆర్థికసాయం నారా లోకేష్ అందించి ప్రోత్సహించిన సంగతి తెలిసిందే.



# ఘనంగా తెలుగు భాషాదినోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త :** వర్సిటీలోని తెలుగు,ప్రాచ్యభాషా విభాగంలో గురువారం గిడుగు వెంకటరామ్మూర్తి 162వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విభాగాధిపతి ఆచార్య ఇ.మాధవి మాట్లాడుతూ తెలుగు భాష జీవన భాషగా వెలుగొందాలంటే



ఆభాష పట్ల భావితరాలు ఆసక్తిని,అనురక్తిని పెంపొందించుకోవాలన్నారు.తెలుగు భాషపై విద్యార్థి లోకమే లోకానికి బాటలని,అది గిడుగు రామ్మూర్తి ఘన నివాళిగా పేర్కొన్నారు.డిగ్రీ పరీక్షల సమన్వయకర్త ఆచార్య ఎన్.వి.కృష్ణారావు మాట్లాడుతూ తెలుగు భాష మధురమైందని,ఆంగ్లభాష నేర్చుకున్నప్పటికి మన అమ్మ బాషను మరువరాదని,తేట తెలుగును చదువుతున్నందుకు తెలుగువాడిగా పుట్టినందుకు మనం గర్వించాలని,గిడుగు వారి వారసత్వాన్ని అందుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.విభాగ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ పవన్ కుమార్, కె.యశ్వంత్ కుమార్‌రెడ్డి,లలితకుమారి పి.వాసు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## లైబ్రరీ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త : వర్సిటీలోని అంబేద్కర్ మెమోరియల్ గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులు లైబ్రరీ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందారు.ఈ మేరకు గురువారం పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఇన్‌చార్జి విసి ఆచార్య గంగాధరరావు,ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి,ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు పదోన్నతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చినందుకు విసి,రెక్టార్,రిజిస్ట్రార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్టాబ్లిష్‌మెంట్ జాయింట్ రిజిస్ట్రార్ సత్యవతి,భానుప్రసాద్ పాల్గొన్నారు.

# తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి సేవలు ఎనలేనివి

**గుంటూరు విద్య,ఆగస్టు 29,ప్రభాతవార్త :** 2000సంవత్సరాల తెలుగు భాషా చరిత్రలో గ్రాంధిక భాషను సరళమైన వ్యవహారిక భాషగా మార్చేందుకు గిడుగు రామ్మూర్తి చేసిన కృషి ఎనలేనిదని శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు.స్థానిక రైలు పేటలోని కన్నా ఇంగ్లీషు మీడియం పాఠశాల్లో గిడుగు రామ్మూర్తి జయంతోత్సవం సందర్భంగా మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన అనంతరం తెలుగు భాష గొప్పతనంపై చిన్నారులు నృత్య రూపకాలు ప్రదర్శించారు.విద్యార్థిని విద్యార్థులు మాతృభాష ప్రాధాన్యత గురించి ప్రసంగించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఒక్క భారతదేశం మాత్రమే భిన్న భాషలు సంస్కృతులతో భినత్వంలో ఏకత్వంతో విరాజిల్లుతుందన్నారు. విద్యార్థులు గా ఆంగ్లభాష నేర్చుకోవడం తప్పనిసరైనా మాతృభాషకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి అనంతరం గురజాడ వెంకట అప్పారావు,కందుకూరి వీరేశలింగం,శ్రీశ్రీ తదితరులు ఆధునిక వ్యవహారిక తెలుగు భాషా వికాసానికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు.సభకు అధ్యక్షత వహించిన డైరెక్టర్ కన్నా మాస్టారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషిచేస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా అరసం జాతీయ అధ్యక్షులు లక్ష్మీనారాయణను పాఠశాల డైరెక్టర్ కన్నా మాస్టారు,ప్రిన్సిపాల్ శ్రీదేవి,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మెస్,కాస్మొటిక్ చార్జీలను

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి : ఏఐఎస్‌ఎఫ్ నాయకులు


**గుంటూరు విద్య,ఆగస్టు 29,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అఖిల భారత విద్యార్థి సమాఖ్య గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టారు.ముఖ్యఅతిధిగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్‌బాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా




సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత 7సంవత్సరాల నుండి ట్రంకుపెట్టెలు,దుప్పట్లు,ప్లేట్లు,గ్లాసులు పూర్తిస్థాయిలో ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు.2023 నవంబర్ నుండి మెస్,కాస్మొటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ మాట్లాడుతూ జిల్లాకు దాదాపు రూ.10కోట్లు మెస్,కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.నగరంలో కోడిగుడ్డు సత్రంలోసమీకృత సంక్షేమ హాస్టల్ భవనానికి కోటి రూపాయలు కేటాయించి తక్షణమే పూర్తిచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.నగరంలోని కొన్ని హాస్టళ్ళలో పూర్తిస్థాయిలో బాత్రూమ్స్ లేవని,120మంది విద్యార్థులు కేవలం నాలుగు బాత్రూమ్‌లు మాత్రమే ఉన్నాయన్నారు దీంతో విద్యార్థులు అనేక ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ దీక్షా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్‌తేజ,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం,ఉపాధ్యక్షులు తిరుమలరావు పాల్గొని మద్దతు ప్రసంగం చేశారు.కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్,కిరణ్, నవ్యశ్రీ, శివా, అభి,దుర్గా సాయి,అజయ్,వెంకట్,రాహుల్,డేవిడ్, అమర్‌నాథ్, గణేష్,విక్రమ్,కిరణ్ ,గౌతమ్,సుభాని,దేవరాజు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పరీక్షల నిర్వహణపై ఎన్‌డిఎస్‌ఎఫ్ పిర్యాదు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త :** వర్సిటీలో ఫైవ్ లాక్స్ విభాగంలో నిబంధనలకు విరుద్దంగా సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్న విభాగం కో ఆర్డినేటర్ బి.శేఖర్‌బాబుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్‌డిఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం విసి ఆచార్య గంగాధరరావు కు గురువారం ఫిర్యాదు చేశారు.ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ఫస్ట్ ఇయర్ సప్లిమెంటరీ ఎగ్జామ్‌ను షెడ్యూల్ ప్రకారం గురువారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరపాల్సి ఉండగా ఎలాంటి సహేతుకమైన కారణం లేకుండా,పై అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్దేశించిన షెడ్యూల్ కంటే ముందు ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్న విషయం తెలియడంతో ఎన్‌డిఎస్‌ఎఫ్ నాయకులువెళ్ళి డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్ ను వివరణ కోరగా ఆయన "నా ఇష్టం వచ్చినప్పుడు పెట్టుకుంటాను మీరేం చేస్తారో చేసుకోండి" అని సమాధానం ఇచ్చారని విద్యార్థి నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయాన్ని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన రిజిస్ట్రార్‌కు కంప్లయింట్ చేయమని సూచించడంతో విద్యార్థి నాయకులు విషయాన్ని ఇన్‌చార్జి విసి,రెక్టార్,రిజిస్ట్రార్‌లకు కో ఆర్డినేటర్ మీద చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎస్‌ఎఫ్ ప్రెసిడెంట్ రత్నసాగర్,సెక్రటరీ గణేష్,వైస్ ప్రెసిడెంట్ రత్న కిషోర్,ట్రెజరర మధు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. గత రెండు రోజులుగా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. వంద మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావలిన్, డిస్కస్‌త్రోలను నిర్వహించారు. విజేతలకు గోల్డ్‌మెడల్, సిల్వర్, బ్రాంజ్ మెడల్‌ను బహూకరించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిభ గల వారికి శిక్షణ అందించి జాతీయ స్థాయి క్రీడలలో ఎన్నో విజయాలు సాధించేందుకు కళాశాల కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పి.డి.ఆదిబాబు, డైరెక్టర్ కె.నాసరయ్య, వైస్ ప్రిన్సిపాల్ సతీష్ పాల్గొన్నారు.

**ఎంఏఎం కళాశాలలో:** ఎంఏఎం కళాశాలలో జరిగిన క్రీడా దినోత్సవానికి చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్ధులతో ఫిట్‌నెస్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ గౌరవ సూచికంగా ఆగస్టు 29న క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ధ్యాన్‌చంద్ మూడు ఒలంపిక్ బంగారు పతకాలను సాధించారన్నారు. క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌తో క్రీడలలో రాణించవచ్చన్నారు. ప్రతి రోజూ 30 నిమిషాల పాటు ఫిట్‌నెస్ కోసం వ్యాయామాలు చేయాలని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఎస్.రామారావు, కె.వీరబ్రహ్మం, డాక్టర్ ఎం. ప్రసాదరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఏఎంరెడ్డి విద్యాసంస్థలలో:** ఏఎంరెడ్డి విద్యాసంస్థలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి పోటీలను ప్రారంభించారు. పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ధ్యాన్‌చంద్ గౌరవ సూచికంగా క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఆటలు ఆడి ఫిట్‌గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవభూషణ్, డాక్టర్ కె.కృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో:** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. క్యాండిల్ బాల్, గ్లాస్ పిరమిడ్, బెలూన్ హ్యాండ్‌లింగ్, టీమ్ బిల్డింగ్, బెలూన్ గేమ్స్, కల్చరల్ విభాగాలలో ఏకపాత్ర అభినయం, భరతనాట్యం, గ్రూప్ డ్యాన్స్ నిర్వహించారు. చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు అవసరమని కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి అన్నారు.

# ఓటు నమోదు దరఖాస్తు పక్కాగా విచారణ చేపట్టాలి: తహశీల్దార్

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును సక్రమంగా విచారణ చేయాలని, అర్హులందరికీ ఓటు హక్కును ఇవ్వాలని చేబ్రోలు తహశీల్దార్ కళ్ళం శ్రీనివాసశర్మ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ స్థాయి అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 17,18,19 వయస్సు కలిగిన ప్రాస్పెక్టివ్ యంగ్ ఓటర్లందరినీ తప్పకు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు అర్హులందరి చేత దరఖాస్తు పెట్టించే విధంగా చూడాలన్నారు. స్థానికంగా నివాసం లేనటువంటి వారి ఓట్లను తొలగించాలన్నారు. ఇంటింటి సర్వే సమయంలో విచారణను పక్కాగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, నాయకులు మాదలవెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, నాగిశెట్టి సుబ్బారావు, దేశింశెట్టి సూర్య, సొంగా సత్యనారాయణ, గోవాడ వెంకటకృష్ణారావు తదితరులున్నారు.



# మునిసిపల్ కమిషనర్‌గా ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** పొన్నూరు మునిసిపల్ కమిషనర్‌గా ముప్పాళ్ళ రమేష్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఎంఎ నయీం అహ్మద్ రాష్ట్ర మునిసిపల్ ప్రధాన కార్యాలయానికి రిపోర్టు చేశారు. రమేష్‌బాబు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మునిసిపల్ కార్యాలయంలో మేనేజరుగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు వివిధ చోట్ల పనిచేసిన అనుభవంతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజలు మునిసిపల్ అధికారులకు సహకరించాలని కోరారు.



# 31న దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవం

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో హనుమత్ సీతాలక్ష్మణ గణపతి సుబ్రహ్మణ్య సహిత శ్రీరామచంద్రమూర్తి యొక్క విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ప్రతిష్ఠా చార్యులు వడ్లమూడి సంగమేశ్వర దీక్షితులు యాజీకత్వంలో రుత్విక్కులు పాల్గొని ప్రతిష్ఠా కార్యక్రమానికి సంబంధించిన క్రతువును నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం గణేష్ పూజ, పుణ్యాహము, గవ్యాధిప్రోక్షణ, యంత్రబింబ సంస్కారములు నిర్వహించారు. రాత్రికి జలాధివాసము, తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామస్తులు పలువురు కంకణ ధారణ ధరించి ఉత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు

## కృష్ణా - వెస్ట్ గోదావరి జిల్లాల మధ్య కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం కృష్ణా - వెస్ట్ గోదావరి జిల్లా క్రికెట్ జట్ల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. కృష్ణా జిల్లా జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పది వికెట్లు కోల్పోయి 331 పరుగులు చేసింది. సుశాంత్‌నాయుడు 86 పరుగులు, కార్తీకేయ 61 పరుగులు సాధించారు. వెస్ట్ గోదావరి జిల్లా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేసింది. హరీష్ 57 పరుగులు సాధించారు.

R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING
(Autonomous) Chandramoulipuram, Chowdavaram, Guntur Dt-522019, Approved by AICTE, Permitted by Govt. of A.P. :: Affiliated to ANU :: Non-minority institution
Estd: 1985
Website: rvrjcce.ac.in; Ph:0863-2288201.
APECET-2024- SPOT ADMISSIONS (B.Tech. Lateral Entry)
APECET-2024, qualified candidates who have not taken admission in any other college so far, are hereby informed to attend Spot Admissions at 11.00 a.m., on 31-08-2024, Saturday at the college premises for admission into II-Year B.Tech., (Lateral Entry) vacant seats in CE, ChE, CSM, EEE and ME with all original certificates, 5 passport size photos along with Tuition Fee – Rs.76,340/-.
If APECET-2024 qualified candidates are not available, seats will be filled with other eligible Diploma / B.Sc., candidates as per Govt. rules
DT: 29.08.2024 Sd/-PRINCIPAL

# యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనపై ఇంత దుమారం బాధాకరం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,ఆగష్టు29,ప్రభాతవార్త:** యాదృచ్ఛికంగా జరిగిన ఒక సంఘటనపై వివాదం చేయడం, ఇంత దుమారం, తప్పుడు ప్రచారం జరగటం బాధాకరమని మాజీమంత్రి, టిడిపి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గత రెండు రోజులుగా కొన్ని పత్రికలు, మీడియా ఛానల్లో వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నానని,అవాస్తవమైన వార్తలు రావడం విచారకరమని ప్రత్తిపాటి తెలిపారు. ఇటువంటి అసత్య ప్రచారాలు కొంత బాధకలిగిస్తున్నాయని అన్నారు. మా కుటుంబ సభ్యులమీద వచ్చిన వార్తలకు సంబంధించిన పరిణామాలు ఆరోజు అనుకోకుండా జరిగాయే తప్ప మరొకటి కాదని అన్నారు. ఆరోజున పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై సమీక్షించ టానికి పోలీసులను రమ్మని తాను పిలవడం జరిగిందని, సిఐలు, ఎస్ఐలు వచ్చినప్పుడు మండల పార్టీ నాయకులు కేక్ తీసుకొచ్చినప్పుడు పోలీసులు అక్కడ నిలబడటం యాదృచ్ఛికంగా తప్ప కావాలని రావడంగానీ, బహిరంగ ప్రదేశాలలో కాదని అన్నారు. దానిని కూడా తాను సమర్థించడం లేదని అన్నారు. కానీ కొందరు దాన్ని మరొక రకంగా చిత్రీకరించి బదిలీలలో జోక్యం చేసుకుంటున్నారని, అక్రమ వ్యాపారాలకు కొమ్ముకాస్తున్నారని కొన్ని పత్రికలలో రావడం బాధకలిగించిం దని అన్నారు. తన కుటుంబసభ్యు లు హైదరాబాద్‌లోనే ఉంటున్నారని, అక్కడ ఉంటున్నవారిపై ఇలా బురదచల్లడం సరికాదని, వాస్తవాలు తెలుసుకోకుండా అందరిలో చర్చకు పెట్టి ప్రతిష్ఠను దెబ్బతీయటం బాధాకరమని ప్రత్తిపాటి వాపోయారు. ఎక్కడైనా బదిలీలలో తన కుటుంబసభ్యుల జోక్యం ఉంటే నిరూపించాలని కోరుతున్నానని, నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికే కాదు పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రత్తిపాటి ప్రకటించారు. తనవల్ల పార్టీకి నష్టం జరగటానికి వీల్లేదని, ఎమ్మెల్యే పదవికి కూడా మచ్చపడటానికి వీలులేదని, ఈ రాజకీయాలలో జీవితాలను త్యాగం చేసామని, ఎన్నో రకాలుగా ఆర్థికంగా గాను ఇబ్బందులు పడ్డామని తెలిపారు. నష్టపోయిన, అనేక ఇబ్బందులు పడిన నాయకులను కాపాడ్డం, టాంపరింగ్ ఉండేవారిలో తాను ఉన్నానని అన్నారు. వైద్యే వైసిపి, దాని అనుబంధ పత్రికలు, ఛానెళ్లలో అనేకరకాల అవాస్తవాలు ప్రచురించి అప్రతిష్ట పాలు చేశారని, తప్పుడు వార్తలు, అవాస్తవాలు రాశారని, అయినా ఏ ఒక్కటి జగన్ ప్రభుత్వం నిరూపించలేకపోయిందని అన్నారు. చివరికి తన కుమారుడిని అక్రమ కేసులో ఇరికించి కోర్టు చివాట్లు కూడా తిన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం తన కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోనే ఉంటున్నారని, కాగా రెండు రోజుల క్రితం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన చంద్ర శ్రీనివాసరావు కుటుంబంలోని వివాహ రిసెప్షన్ చిలకలూరిపేటలో జరుగగా దానికి వారు రావడం జరిగిందని తెలిపారు. ఆ తెల్లవారే పుట్టినరోజు వచ్చిందని చిలకలూరిపేటలో తానెప్పుడూ పుట్టినరోజు వేడుకలు జరుపుకోలేదని తెలిపారు. తమ కుటుంబంలో కూడా అలాంటి వాటిని ఇష్టపడదని పేర్కొన్నారు. కాగా మంగళవారం జరిగింది కూడా కాకతాళీయంగా జరిగిందే తప్ప పుట్టినరోజు వేడుకలు కావని అన్నారు. పత్రికలు, ఛానెళ్లను తాను నిందించడం లేదని, సరిదిద్దాల్సిన బాధ్యత తనపై ఉందని కాబట్టే వివరణ ఇస్తున్నానని తెలిపారు. లేదంటూనే తన కుటుంబసభ్యులను ఇక్కడ ఉన్నట్లు చిత్రీకరించడం, హైదరాబాద్‌లో ఉంటే అన్నిటిలో జోక్యం అని రాసారని, ఏ ఒక్క అధికారి బదిలీలో అయినా వారి జోక్యం ఉంటే నిరూపించాలన్నారు. కొత్తగా ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎమ్మెల్యేలపై బురద జల్లడం సర్వసాధారణమైపోయిందని అన్నారు. తమ కుటుంబానికి ఇష్టమైతే తప్ప తీసుకోవడం లేదని తెలిపారు. పత్రికలు, ఛానెళ్లలో వచ్చిన వార్తల కారణంగా తమ పార్టీకి కొంత నష్టం జరిగిందని, ఈ రాష్ట్ర ప్రజలకు తన నిజాయితీ ఏమిటో తెలుసుకాబట్టి మీ ద్వారా మరోసారి తెలియచేస్తున్నానని ప్రత్తిపాటి వివరించారు.

# ఘనంగా జాతీయ తెలుగుభాషా,క్రీడా దినోత్సవం

**నూజెండ్ల,ఆగష్టు29,ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ క్రీడా దినోత్సవం, జాతీయ తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం వి. నరసింహారావు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి వాడుక భాషకు ప్రాచుర్యం కల్పించారని ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు. క్రీడా రంగంలో ధ్యాన్‌చంద్ చేసిన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శ్రీనివాసరావు, చిన్న, గోవిందు, సూర్య ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన కిరాణా వ్యాపారులు

**వినుకొండ,ఆగస్టు29,ప్రభాతవార్త:** వినుకొండ పట్టణ మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుభాష్‌చంద్రబోస్‌ను వాసవి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. శాలువా, పూలమాలలతో కమీషనర్‌ను సత్కరిం చారు. కమీషనర్ మాట్లాడుతూ వినుకొండ పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పట్టణంలో వ్యాపారం చేసుకునే వారికి ఎమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కోట బాలకృష్ణరావు, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్తిపాటి సమక్షంలో తెదేపాలో చేరిన వైకాపాకి చెందిన మున్సిపల్ చైర్మన్

**చిలకలూరిపేట,ఆగష్టు29,ప్రభాతవార్త:** పార్టీని ఛీకొట్టి వెళ్లిపోయేవారికంటే వారితో ఉండేవారెవరో వైకాపా, జగన్‌రెడ్డి లెక్కచూసుకోవాలని చిలకలూరిపేట యంయల్ఏ ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి మూడు నెలలు అయినా జగన్ ప్రభుత్వంపై కుట్రలు చేయడంలోనూ అతను చూపే శ్రద్ధ స్వంత పార్టీపై కొంతైనా పెడితే వారికి ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోకుండా, ప్రజలు ఛీకొట్టినా తప్పుడు ప్రచారాలు, రాజకీయాలు మానుకోకుండా ఇదే పరిస్థితి కొనసాగితే వైకాపా పూర్తిగా అంతర్ధానమైనా ఆశ్చర్యపోవలసిన పనిలేదని ప్రత్తిపాటి తెలిపారు. వైసిపికి చెందిన చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని గురువారం ప్రత్తిపాటి సమక్షంలో ప్రత్తిపాటి నివాసంలో తన అనుచర వర్గంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి రఫానికిటిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విధానాలు నచ్చి చిలకలూరిపేట అభివృద్ధి కోసమే టిడిపిలో చేరుతున్నట్లు రఫాని ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 12వ తేదీన కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా సుధీర్ఘ కాలం శాసనసభ్యులుగా, మంత్రిగా పనిచేసిన ప్రత్తిపాటి దుస్తుల పంపిణీ కార్యక్రమానికి రావడం జరిగిందని రఫాని తెలిపారు. ఆ సమయంలో ప్రత్తిపాటి అక్కడ మాట్లాడిన విధానానికి వ్యక్తిగతంగా ఆకర్షి తుడిన య్యానని తెలిపారు. సమావేశం లో తనను దగ్గరకు తీసుకొని పలకరించిన విధానం వ్యక్తిగతంగా ఎంతో సంతోషా న్ని ఇచ్చిందన్నారు. ఆ సంద ర్భంగా నే పట్టణ అభివృద్ధి కోసం పని చేద్దామనిప్రత్తిపాటి సూచించారని, వైసిపివారు ఎవరు వచ్చినా తనకు ఏమీ అభ్యంతరం లేదని తెలిపారన్నారు. పట్టణ అభివృద్ధికి అందరం కలసి పనిచేద్దామని ప్రత్తిపాటి సూచించారన్నారు. దానికి అనుగుణంగానే ఈరోజు ఈ నిర్ణయం తీసుకు న్నానని రఫాని తెలిపారు. అదే విధంగా పట్టణానికి సంబందించి అమృతపథకం, టిడ్కో ఇళ్లు,మరెన్నో పథకాలు ఆగిపోయి ఉన్నాయని, వాటిని పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయాలంటే వారితో పాటు తానుకూడా పయనించాలనే ఈ నిర్ణయం తీసుకు న్నానని, అంతే తప్ప తనకు ఎక్కడ ఎలాంటి ప్రేరణ మరొకటి లేదన్నారు. తన నిర్ణయాన్ని పట్టణ ప్రజలంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు రఫాని వివరించారు.



టిడిపిలోకి చేరిన వైసిపికి చెందిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానికి పార్టీ కండువా వేస్తున్న ప్రత్తిపాటి

# ఘనంగా మాతృభాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు

**పెదకూరపాడు, ఆగష్టు 29 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వ్యవహార భాషోద్యమంలో కీలకపాత్ర పోషించిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని మాతృభాషా దినోత్సవంగా జరిపారు. వ్యావహారిక భాషలో బోధన కోసం ప్రచారం చేసి, తెలుగు అనే మాస పత్రికను ప్రారంభించి తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలు చిరస్మరణీయమని, మాతృభాష తల్లితో సమానమని, మనం తల్లికి ఎంత గౌరవము ఇస్తామో, మన మాతృభాషని కూడా అంతే గౌరవించాలి అని వక్తలు అన్నారు. అదే విధంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించారు. హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుడిగా గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచి, భారతదేశానికి హాకీలో స్వర్ణయుగంగా పరిగణిం చదగిన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టిన ఘనత ధ్యానచంద్‌ది అని ప్రముఖు లు కొనియాడా రు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు ఎ.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎం.సి. చైర్మన్ జి.పున్నారావు, పీడి అరుణశ్రీ, తెలుగు ఉపాధ్యాయులు అనురాధ, నాగులుమీరా, మాగులూరి ఫౌండేషన్‌కు చెందిన ఎం.కృష్ణారావు, కిరణ్, కె.ప్రసాద్, ఆదర్శ రైతు బి.జయరామిరెడ్డి, చిరంజీవి, ఎం.అర్జున్, ఎం.సాయి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమ దృశ్యం

# 31న పించన్ల పంపిణీ : ఎంపిడిఓ

**అమృతలూరు, ఆగష్టు29, ప్రభాతవార్త:** ఆగష్టు నెలకు సంబందించిన పెన్షన్‌లు సిబ్బంది ఆగష్టు 31వ తేదినే పెన్షన్ దారులకు అందజేయాలని ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభానీ తెలిపారు. పెన్షన్ ల పంపిణీపై గురువారం సచివాలయం, ఇతర శాఖల సిబ్బందితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతినెల 1వ తేది పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని, అయితే సెప్టెంబర్ 1వ తేది ఆదివారం రావడంలో ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగష్టు 31వ తేది ఉదయం 5గంటల నుండి సిబ్బంది పెన్షన్‌దారు లకు పెన్షన్ పంపిణీ చేయాలని తెలిపారు. మండలంలో మొత్తం 7,540 మంది పెన్షన్‌దారులు ఉన్నారని, వారికి రూ.3,81.95, 000లు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అదే రోజున పెన్షన్‌దారులందరికి పెన్షన్ అందేవిధంగా చూడాలని, వేరే ప్రాంతంలో ఉంటే 31వ తేది స్వగ్రామాలకు వచ్చి పెన్షన్ తీసుకోవాలని కోరారు. సమావేశంలో తహశీల్ధార్ కె.నెహ్రుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్ధార్,ఎంపిడిఓ

# కోటనెమలిపురి గ్రామంలో పొలంబడి

**రాజుపాలెం, ఆగష్టు 29 ప్రభాతవార్త :** మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో గురువారం వరి గ్యాప్ పొలంబడి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.వెంకటనరసయ్య పాల్గొని మాట్లాడుతూ పొలంబడి ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికరాదాయం, సహజ సిద్ధ వనరులతో సాగు చేయుట, భూసార పరీక్షను బట్టి ఎరువులను వాడటం, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచి రసాయనిక ఎరువులను తగ్గించాలన్నారు. అలాగే చీడపీడల నివారణకు ముందస్తుగా ఎర పంటలను, లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకొని పురుగుల ఉనికిని గమనించుకోవాలన్నారు. అదే విధంగా బ్యాక్టీరియా వైరస్ సంబంధిత మందులు, వేప గింజల కషాయంతో శత్రు పురుగులను నివారించవచ్చని తెలియజేశారు. అంతర్ పంటల ద్వారా మిత్ర పురుగులను వృద్ధిచేయుట, వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ సహాయకురాలు జి.జయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



పొలంబడి కార్యక్రమ దృశ్యం

# దివ్యాంగులకు ఉచిత బస్సుపాసులు

**దుర్గి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** దివ్యాంగులకు 50శాతం సబ్సిడీపై బస్సు పాస్‌లు అందచేయనున్నట్లు మాచర్ల ఆర్టీసి డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య, సూపర్‌వైజర్ లాలునాయక్‌లు తెలిపారు. బస్సు పాస్‌కోసం చెల్లించాల్సిన రూ.100ల రుసుం కూడా దాతల సహాయంతో సమకూర్చి ఉచితంగానే పాస్‌లు ఇస్తామన్నారు. అర్హులైనవారు తమ ఆధార్‌కార్డు, సదరన్‌క్యాంప్ సర్టిఫికెట్, ఫోటోలతో మాచర్ల బస్టాండ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అందులకు అందించే బస్సు పాస్‌తో పాటు వారికి సహాయకులుగా వచ్చే వారికి కూడా సబ్సిడీపై బస్సు పాస్‌ను అందిస్తామన్నారు. వివరాలకు 9849248523 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.



# ప్రతిభకు పట్టం కట్టాలి

**పెదకూరపాడు, ఆగష్టు 29 ప్రభాతవార్త :** ప్రతిభకు పట్టాభిషేకం జరగాలని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ అన్నారు. గురువారం పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీలో అత్యంత ప్రతిభా వంతుడు పలుసార్లు భారత జట్టుకు స్వర్ణాలు అందించారు. కానీ అతనికి భారతరత్న ఇవ్వలేద న్నారు. తెలులు భాషా దినోత్సవం సందర్భంగా ప్రజా కవి దర్శి శేషారావును, క్రీడల దినోత్సవం సందర్భంగా గల్లా బాబురావును టీచర్ రాంబాబును సన్మానించారు. ఈ సందర్భంగా దర్శి శేషారావు మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవడానికి తీసుకోవలసిన అంశాలపై మాట్లాడి కవిత గానం చేశారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సాంబశివరావు, నాగరాజు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

# అడిగొప్పలలో పారిశుద్ధ్య పనులు

**దుర్గి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** అడిగొప్పలలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ప్రస్తుత సీజన్‌లో సంక్రమిస్తున్న జ్వరాలకు దోమల నివారణకు గ్రామంలో బ్లీచింగ్‌తో మందులను పిచికారి చేస్తున్నారు. త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేస్తున్నారు. సైడు కాలువల్లో పూడికతీసి మందును పిచికారి చేస్తున్నారు. పంచాయితీ కార్యదర్శి హాఫీజుద్దీన్ పర్యవేక్షణలో సిబ్బంది పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారు.




# మిట్టపల్లిలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**యడ్లపాడు, అగష్టు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలె ం గ్రామ సమీపంలో ఉన్న మిట్లపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిని ్సపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ పర్యవేక్షణలో కళాశాల జాతీయ సేవ సమితి అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ ఎమ్‌బివిఎస్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ ప్రసంగిస్తూ దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవరాయలు చెప్పిన చెయ్యేత్తి జై కొట్టు తెలుగోడా..గతమేంతో ఘనకీర్తి గలవోడా..అనే వేములపల్లి గీతం అలపించిన తెలుగు వాని రోమాలు నిక్కపొడుచుకుంటాయి. దేశంలో 22అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష. 1966లో తెలుగు ను రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించిందని, బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు అని తెలిపారు. ప్రతి యేటా అగష్టు 29న తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవటం అనందదాయక మన్నారు. ఈ ఏడాది కవి గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి వేడుకలు జరుపుకోవడం, మాతృ భాషను పరిరక్షించ వలసిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపై ఉందని ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి యం సుజన్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, వివిధ విభాగాది పతులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి

పెదకూరపాడు, (క్రోసూరు) ఆగష్టు 29 ప్రభాతవార్త : క్రోసూరు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనిక్రిష్టినా పుట్టినరోజు సందర్భంగా గురువారం గుంటూరులోని వారి నివాసంలో హెనిక్రిష్టినా సురేష్‌కు బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలను పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలకా భాస్కరరావు, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గార్లపాటి దాసు మాట్లాడుతూ మున్ముందు మీరు ఉన్నతమైన పదవులు పొందాలని దేవుడు మీకు మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఆగష్టు 29 ప్రభాతవార్త:** అందరం కలిసికట్టుగా ఉండి పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని శాసనసభ్యుడు బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్‌గా పోలూరి నరసింహారావు ఎన్నిక కావడంతో ఆర్యవైశ్యులు గురువారం పట్టణంలో భారీ ర్యాలీ జరిపారు. ప్రత్యేక వాహనంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డితో పట్టణంలోని కోదండ రామాలయంకు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన ఆర్యవైశ్య సంఘీయుల సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని, దేనికీ ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. గత పాలకులు భూకబ్జాలు, అక్రమ వసూళ్లతో ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ఖరీదైన భూములకు సెటిల్‌మెంట్లు చేసి కోట్లాధి రూపాయలను కాజేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిం దన్నారు. దందాలు, దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లతో వైసీపీ నేతలు ఇష్టానుసారంగా వ్యవహరించి వ్యవస్థలను నాశనం చేశారన్నారు. వైసీపీలో నవరత్నాలేమో గానీ శృంగార రత్నాలు బయటకొసు ్న్నాయన్నారు. ముంబాయిలో ఓ హీరోయిన్‌ను వేధింపులకు గురి చేశారన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా 20 యేళ్లు వెనక్కు తీసుకెళ్లారన్నారు. కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని గాడిలో పెడుతు న్నారని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నా రన్నారు. పిన్నెల్లి సోదరుల మాదిరిగా అక్రమ వసూళ్లకు పాల్పడడం మా వంశంలోనే లేదన్నారు. ప్రజల ఆస్థులకు, హక్కులకు రక్షణగా నిలుస్తామ న్నారు. ఏవైనా సమస్యలుంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీ కోసం కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామన్నారు. ఎవరూ అధైర్య పడవద్దని, పార్టీ కోసం పాటుపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ పోలూరి నరసింహారావు, కజ్జం సైదయ్య, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, నక్షత్రపు ప్రసాద్ పాల్గొన్నారు.



# 3వ తేడి నుండి గ్రామ రెవెన్యూ సదస్సులు


యడ్లపాడు, అగష్టు 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించుట జరుగు తుందని తహశీల్దార్ జె విజయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ గ్రామాల వారీగా కొండవీడు రెవెన్యూ పరిధిలోని కొండవీడు గ్రామ సచివాలయంలో 3వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, కొండవీడు రెవెన్యూ పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామ సచివాలయంలో 5వ తేది ఉదయం 9గంటల నుండి 5గంటల వరకు, మైదవోలు గ్రామ రెవెన్యూ పరిధిలోని లింగారావుపాలెం గ్రామ సచివాలయంలో 10వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, సొలస గ్రామ రెవెన్యూ పరిధిలోని సొలస గ్రామ సచివాలయం లో 9గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, తిమ్మాపురం రెవెనూ ్య పరిది ్లోని తిమ్మాపురం గ్రామ సచివాలయం లో 16వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, ఉన్నవ గ్రామ రెవెన్యూ పరిధిలోని ఉన్నవ గ్రామ సచివాలంలో 19వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, మర్రిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని ఉన్నవ గ్రామ సచివాలయంలో 24వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, వంకాయలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని వంకాయలపాడు గ్రామ సచివాలయంలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, కారుచోల గ్రామ రెవెన్యూ పరిధిలోని కారుచోల గ్రామ సచివాలయంలో అక్టోబర్ ఒకటవ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, సందెపూడి గ్రామ రెవెనూ ్య పరిధిలోని తుర్లపాడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో 3వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, తుర్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని తుర్లపాడు గ్రామ సచివాలయంలో 5వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, జాలాది గ్రామ రెవెన్యూ పరిధిలోని జాలాది గ్రామ సచివాలయంలో 8వ తేది ఉదయం 9గంటల నుండి సాయం త్రం 5గంటల వరకు, యడ్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని యడ్లపాడు ఒన్ గ్రామ సచివాలయంలో 10వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, యడ్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని యడ్లపాడు సచివాలయం టూలో 15వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

# మహిళాశక్తి అటో రిక్షా పథకం యూనిట్ సభ్యుల కృషికి నిదర్శనం

**యడ్లపాడు, అగష్టు 29, ప్రభాతవార్త :** ఎన్అర్ఎల్ఎమ్ కౌన్సిల్ మిషన్ ఢిల్లీలో ఈ నెల 22వ తుది సమావేశం నిర్వహించటం జరిగిందని, ఇందులో అన్ని రాష్ట్రాలనుండి లైవ్‌లీహుడ్ యాక్టీవ్ ఫోటోతో ఎన్అర్ఎల్ఎమ్ వారు ఫార్ మార్జినస్ టూదా సెంటర్ బుక్ ప్రింట్ చేశారని, ఇందులో ఏపికీ మన మహిళాశక్తి అటో రిక్షా పథకం ప్రాజెక్టుని ఫోకస్ చేశారని తెలిపారు. ఇది మన సెర్ప్ ద్వారా ఉన్నతి యూనిట్ సభ్యులు అందరూ చేసిన కృషికి నిదర్శం అని, మన రాష్ట్రంలో మొత్తం 238మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు 6,85,18,059లతో అటోలకు యజమానులను చేయగా అందులో జిల్లా లో అరుగురుకి 17,28,032లక్ష విలువ గల అటోలు పంపిణీ చేయటం జరిగిందని, ఇందులో మండలం నుండి ఇద్దరు మహిళలు కూడా ఉన్నారన్నారు. ఈ అర్ధిక సంవత్సరంలో కూడా వివిధ జీవనోపాధులకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణములను అర్హత కలిగినటువంటి ఎస్సీ, ఎస్టీ మహిళా సభ్యులకు మంజూరుకు ప్రణాళిక రూపొందించటం జరిగిందని, జిల్లా మొత్తం 856మంది సభ్యులకు ఏడు కోట్ల 59లక్షల రూపాయలను రుణాలుగా మంజూరుకు నిర్ణయించడం జరిగినదని పథక సంచాలకులు బి బాలునాయక్ తెలిపారు.

# గంగయ్య పార్ధీవ దేహానికి నివాళులు అర్పించిన మర్రి

యడ్లపాడు, అగష్టు 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామ మాజీ సర్పంచ్ నల్లపనేని గంగయ్య బుధవారం సాయంత్రం మృతి చెందటం జరిగింది. విషయం తెల్సుకున్న శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ గురువారం అయన పార్ధీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. అయనతోపాటు షేక్ మాబుసుభాని, అలోకం శ్రీనివాసరావు, మండెపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# కేరళ వరద బాధితుల సహాయార్ధం అవగాహన..రూ.5వేల విరాళం

గుంటూరు కల్చరల్,ఆగష్టు 29,ప్రభాతవార్త : కేరళ వరద బాధితుల సహాయార్ధం అవగాహన సంస్థ తమ సభ్యులకు చేసిన విజ్ఞప్తి మేరకు సంస్థ సీనియర్ సభ్యుడు అడుసుమల్లి శివకుమార్ రూ.5వేలు సంస్థకు అందజేశారు.ఈ విరాళాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ గుంటూరు జిల్లా అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అందజేశారు.ఈ విరాళాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావుకి అందజేసి మార్క్సిస్టు పార్టీ చేపట్టిన విరాళాల కార్యక్రమాన్ని సంస్థ సభ్యులు అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు అడుసుమల్లి శివకుమార్‌ను అభినందించారు.

## మాతృభాష తెలుగు ప్రాముఖ్యతను భావితరాలకు అందించాలి

**బాపట్ల,ఆగస్టు29,(ప్రభాతవార్త):** మాతృభాష తెలుగు ప్రాశస్త్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.గురువారం తెలుగు భాష దినోత్సవం సందర్భంగా స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో తెలుగు తల్లి విగ్రహానికి కలెక్టర్ వెంకట మురళి,ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతను ప్రజలతా తెలుసుకోవాలని అన్నారు.వ్యవహారిక భాషలోనే రచనలు ఉండాలని గిడుగు రామమూర్తి పంతులు విశేషంగా కృషి చేశారన్నారు.1863 సంవత్సరంలో ఆయన చేపట్టిన ఉద్యమంతోనే అన్ని రచనలు తెలుగు భాషలోకి వచ్చాయన్నారు. తెలుగు భాషకు జీవం పోసిన మహోన్నత వ్యక్తిగా రామమూర్తి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.సవరల అనే గిరిజన తెగకు లిపి కనుగొన్న గొప్ప వ్యక్తి ఆయనేని వివరించారు.సవర భాష రూపకర్తగా ఆయన నిలిచారన్నారు.తెలుగు భాషలోనే అనేక కావ్యాలను రచించిన మహాకవి ఎర్రప్రగడ తెలుగు గడ్డపై జన్మించారని కొనియాడారు.అన్ని భాషల్లో కెల్లా తెలుగు భాష లెస్స అని ఆయన అభివర్ణించారు. తెలుగు భాష గొప్పతనాన్ని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా తెలుగు భాష దినోత్సవం జరపాలని ఉత్తర్వులు ఇవ్వడం సంతోషదాయక ^మన్నారు. చోళుల కాలంనాటి దేవాలయాలు బాపట్లలో ఉండడం,బౌద్ధ స్తూపాల, చారిత్రక సంపదలను స్పృశిస్తూ బాపట్ల జిల్లాపై ప్రత్యేక గేయాన్ని తయారు చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. తెలుగు భాషపై ఎంతో మక్కువ ఉన్న ఆనాటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ తెలుగు జాతికొరకు తెలుగుదేశం పార్టీని ఆవిష్కరిం చారని అన్నారు.మాతృభాష తెలుగును అందరూ కాపాడుకోవాల్సి న అవసరం ఉందన్నా రు.తెలుగు భాషను ప్రేమించాలని, భావితరాలకు భాష గొప్పతనాన్ని తెలియపరచాలన్నారు. ఫోరంఫర్ బాపట్ల సంస్థ చేపట్టిన కార్యక్రమాలను అభినందిం చారు.బాపట్ల పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీని నియమిస్తామన్నారు. అనంతరం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు,ఆర్డిఓ జి రవీంద్ర ఫోరం ఫర్ బెటర్ బాపట్ల అధ్యక్షులు సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కొమ్మాలపాటి

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : జెఎన్‌టియు కళాశాలలో నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్‌లకు ఘనంగా స్వాగతం పలికి విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం వన మహోత్సవ సభ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ అధికారులు, పార్టీ నాయకులు ముఖ్యమంత్రి పర్యటన కొరకు తగిన ఏర్పాట్లను చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జెఎన్‌టియు కళాశాలకు శంఖుస్థాపన చేశారని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా జెఎన్‌టియు కళాశాలలో వన మహోత్సవం జరుపుకోవడం శుభపరిణామం అన్నారు.



సభా స్థలంలో జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి, పోలీస్ అధికారులు

గ్రామాలు, పట్టణాలలో ఇటీవల కాలంలో విపరీతమైన కాలుష్యం పెరిగిపోయిందన్నారు. మొక్కలను కాపాడుకోవడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. రాబోయే తరం బాగుండాలనే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. వన మహోత్సవం పల్నాడు జిల్లాలో జరగడం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం అన్నారు. కార్యక్రమంలో తనతో పాటు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కొట్టా కిరణ్, కుమ్మెత కోటిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మద్దిరాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారని కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

## కనుల పండువగా గరుడోత్సవం

**పొన్నూరు,ఆగస్టు29,(ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ స్వర్ణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి గరుడోత్సవం, రథోత్సవం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలపైకి వేంచేపు చేసి ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రథోత్సవం స్వర్ణపురి పట్టణ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చింది. రథోత్సవానికి ముందు కోలాటాలు, చెక్కభజనలు తదితర సాంస్కృతి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకస్వామి రొంపిచర్ల రాజాకృష్ణమా చార్యులు యాజీకత్వంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో దేవాలయం నిర్మాణదాతలు లింగమల్లు మోహనరఘుకుమార్, స్వర్ణలత దంపతులు పాల్గొని ఆలయ మర్యాదలు అందుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



## అత్యంత వైభవంగా శ్రీలక్ష్మీ కుబేర హోమార్చన

**బాపట్ల,ఆగస్టు29,(ప్రభాతవార్త):** అజ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా శ్రీలక్ష్మీ కుబేర హోమార్చన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు.గురువారం స్థానిక చీలురోడ్‌లో వెంచేసియున్న శ్రీ పాండురంగ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాసం సందర్భంగా శ్రీ అష్టలక్ష్మీ దేవికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు కొమ్ములు,కుబేర కుంకుమార్చన,తామరపూలు మరియు అన్నిరకాల పూలతో అర్చన,శ్రీ లక్ష్మీ కుబేర హోమార్చన చేయటం జరిగిందన్నారు. అనంతరం 18రకముల నైవేద్యాలు,హారతలు, తీర్థప్రసాద వినియోగం చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు రొంపిచర్ల కేశవాచార్యులు,పరాశరం రఘురామ్,మేడూరి వెంకట అప్పలాచార్యులు,కొల్లివర ప్రసాద్ స్వామి, సాయి వెంకట్, దేవాలయ ధర్మకర్తగా మార్తూరి బదరీనారాయణ, వక్కలగడ్డ వెంకట శ్రీనివాసరావు,శంకరనారాయణ,కొట్రా శ్రీనివాసరావు,తిరుమలశెట్టి దయాసాగర్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మీ కుబేర హోమార్చన నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

## తుమ్మలపల్లిలో వీధి కుక్కల బీభత్సం

### - 10రోజుల్లో కుక్కల కాటుతో 25 గొర్రెపిల్లలు మృతి

**కర్లపాలెం,ఆగస్టు29,(ప్రభాతవార్త):** కర్లపాలెం మండలం తుమ్మలపల్లి పంచాయితీలో వీధి కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి.ఏకంగా 10రోజుల వ్యవధిలో 25గొర్రె పిల్లలను అతి దారుణంగా చీల్చి చంపాయి.గొర్రెల యజమానులు గొర్రెలను మేత కోసం పచ్చిపూలు అడవికి తోలుకెళ్లగా ఆదును చూసి మాటు వేసిన వీధి కుక్కలు మధ్యాహ్నం పూట గ్రామంలోని పాకల్లోకి దూరి గొర్రె పిల్లలను చీల్చి చంపాయి.అదే సమయంలో వచ్చిన గొర్రెలు కాపర్లు ఆ పిల్లలను చూసి లబోదిబోమని ఏడుస్తున్నారు.గతంలో అనేక సార్లు పంచాయితీ వారికి వీధి కుక్కలను నిర్మూలించాలని చెప్పినప్పటికి పట్టించుకోలేదని తమకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యులు అని ప్రజలు వాపోతున్నారు.దీనిపై తమ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వీధి కుక్కలు నిర్మూలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గొర్రెల కాపర్లు విజ్ఞప్తి చేస్తున్నారు



## 31 నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**కొల్లిపర,ఆగస్టు 29 (ప్రభాతవార్త):** పేదల సేవలో కార్యక్రమం క్రింద ప్రతి నెల 1 వ తేదిన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఈ నెల 31 వ తేదిన పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపీడీఓ విజయలక్ష్మీ తెలిపారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయం లో పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ సెప్టెంబరు 1 వ తేదీ ఆదివారం కావటం తో ఆ రోజున ఉద్యోగులకు సెలవు కారణంగా అగష్టు 31 వ తేదీనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఎవరైనా 31 వ తేదీన పెన్షన్ తీసుకోకపోతే వారికి సెప్టెంబరు 2 వ తేదీన పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు .కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రమోహన్,ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రత్తిపాటిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన తెదేపానాయకులు

**చిలకలూరిపేట,ఆగస్టు29,(ప్రభాతవార్త):** ఎమ్మెల్యే ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారిపై రెండు రోజులుగా కొన్ని వార్తా పత్రికలలో వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూడు మండలాలు, పట్టణానికి చెందిన టిడిపి నాయకులు ఖండించారు.



ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటిరోజునుంచే వెంకటకుమారి హైదరాబాద్‌లోనే ఉంటున్నారని వారు తెలిపారు. సోమవారం కొన్ని ముఖ్యమైన వివాహ వేడుకలలో పాల్గొనటానికి చిలకలూరిపేట రావడం జరిగిందని అన్నారు. ఈ విషయం నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు తెలుసుకొని యాదృచ్ఛికంగా మంగళవారంనాడే కుమారి పుట్టినరోజు కావడంతో శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. ఇదే సమయంలో నియోజకవర్గంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ఆక్రమణలు తొలగింపు వంటి పలు ప్రజాసంబంధిత అంశాలపై చర్చించటానికి నియోజకవర్గ పరిధిలోని పోలీస్ అధికారులతో ప్రత్తిపాటి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశం జరుగుతున్న సమయంలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఏరా ్పటు చేసిన కేక్‌ను కట్‌చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అంతేకాని ప్రత్యేకంగా వచ్చి పుట్టినరోజు వేడుకలలో వారు పాల్గొనలేదని తెలిపారు. అధికారుల బదిలీలలను పర్యవేక్షించారనే వార్త పూర్తిగా సత్యదూరమని, ఆమె రాజకీయ కార్యకలాపాలలో కానీ, అధికార వ్యవహారాలలో కానీ జోక్యం చేసుకోవడంలేదనే విషయం నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా తెలుసునని వారు వివరించారు. ఉద్దేశ్యపూర్వకంగా ప్రత్తిపాటి వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయటానికి నిరాధారనమైె వార్త కథనాలను రాయడం సరికాదని, వ్యక్తిగత వివరణలు తీసుకోకుండా రాయడం ఏమాత్రం సమంజసం కాదని వారన్నారు.

## మంత్రి రవీంద్రను కలిసిన ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, ఆగస్టు 29 ప్రభాతవార్తః** రాష్ట్ర గనులు, భూగర్భ శాఖా మంత్రి, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రను ఇబ్రహీంపట్నంలోని మైన్ డైరెక్టర్ కార్యాలయంలో గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు గురువారం కలిశారు. పిడుగురాళ్ల పట్టణంలోని పల్వరేజింగ్ అసోసియేషన్, లైమ్ అసోసియేషన్, పల్వరైజింగ్ ట్రేడింగ్ అసోసియేషన్లు పడుతున్న ఇబ్బందులను వివరించారు. కరోనా సమయంలో వైసీపీ ప్రభుత్వం పెంచిన రూ. 90ల మైనింగ్ రాయల్టీని



తగ్గించాలని, హోల్డ్ చేసిన పాత రాయల్టీని తిరిగి రిలీజ్ చేయాలని, లారీలకు జీపీఎస్ లేకుండా చేయాలని, మైనింగ్ లీజులు పెట్టుకుంటే వెంటనే లీజులు ఇవ్వాలని అనేక రకాల అంశాలపై యరపతినేని మంత్రి రవీంద్ర, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు వివరించి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పల్వరైజింగ్ అసోసియేషన్, లైమ్ అసోసియేషన్, ట్రేడింగ్ అసోసియేషన్లకు చెందిన వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని ఆర్‌యుబి వద్ద గురువారం తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్, సిఎం చంద్రబాబునాయుడు ప్రపంచంలో తెలుగుభాష వ్యాప్తిచేయడానికి కృషి చేశారన్నారు. తెలుగువారి సత్తా చాటేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం తెలుగు భాషను నాశనం చేసే విధంగా ప్రయత్నించిందన్నారు. ప్రజలు తెలుగుభాషను మాట్లాడేందుకు ఆలోచించే పరిస్థితి రావడం బాధాకర మన్నారు. మాతృభాషలో మాట్లాడేందుకు గర్వించాలన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగుభాషను కాపాడుకోవాలని



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు, అధికారులు

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, కబిరెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో పరిశుభ్రతకు పెద్దపీట :** పట్టణంలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని, ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం లభించేలా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ భాగంగా పట్టణంలోని 10, 11, 12 వార్డుల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా కాలువలలో సిల్టును ఎమ్మెల్యే అరవింద్‌బాబు తొలగించారు. పట్టణంలోని 10,11,12 వార్డుల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ జరుగుతుందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంద న్నారు. మన ఇళ్ల నుండి వచ్చే చెత్తను, వ్యర్థాలను రోడ్లపై, డ్రైన్లలో వేయవద్దని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా సూచించారు.

## ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ4లక్షలు సహాయం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు29,(ప్రభాతవార్త):** రాష్ట్రంలో స్వంత స్థలం ఉండి ఇంటి నిర్మాణంకొరకు చూస్తూన్నవారి స్వంత ఇంటికల నెరవేర్చటానికి రూ 4లక్షలు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థలం ఉండి, తెల్లరేషన్ కార్డు కలిగినవారు ఇందుకు అర్హులవుతారని, ఆదిశగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన కూడా చేశారని గుర్తుచేశారు. ఈమేరకు త్వరలో అర్హులైన వారందరికి ఇళ్లస్థలాలు పంపిణీ చేయడం, ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. చిలకలూరిపేట వైసిపికి చెందిన ఛైర్మన్ షేక్ రఫాని మరో 8మంది కౌన్సిలర్లు కూడా టిడిపిలో చేరడం శుభపరిణామని తెలిపారు. మరో నలుగురైదుగురు కూడా కౌన్సిలర్లు కూడా టిడిపిలోకి చేరటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపికి ఉపయోగపడతారు అనుకుంటే వారిని తప్పక అహ్వానిస్తామని అన్నారు. గురువారం శివప్రియ నగర్‌ను ప్రత్తిపాటి సందర్శించారు. ప్లాట్ల యజమానుల సంఘం సభ్యులతో మాట్లాడారు. వెంచర్‌లో కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ శివప్రియనగర్ ఏర్పాటు చేసి 25 ఏళ్లు అవుతుందని, అప్పుడు డిటిసిపి పంచాయితీ లేఅవుట్‌గా ఏర్పాటు చేశారన్నారు. 40 ఎకరాలలో 613 మంది పేద,మద్యతరగతివారు ఈ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేశారని అన్నారు. ఎవరిప్లాటు ఎక్కడ ఉన్నదో అర్థంకాని పరిస్థితి నెలకొని ఉన్నదని అన్నారు. శివప్రియనగర్ అభివృద్ధికి కమిటి సిద్ధంగా ఉందని దానికి ప్రభుత్వంకూడా పూర్తి సహకారం అందిస్తుందని ప్రత్తిపాటి వివరించారు.

## పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పండుగలా చేద్దాం : పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,ఆగస్టు29,(ప్రభాతవార్త):** పర్యావరణ ప్రేమికుడు, జనసేన అధినేత, ఉపముఖ్యమం త్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని అదే పవన్‌కళ్యాణ్‌కు మనమిచ్చే కానుక అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సమాజాన్ని ఎంతో ఇష్టపడే నాయకుడిగా, ప్రకృతిని అమితంగా ప్రేమించే వ్యక్తిగా పవన్‌కళ్యాణ్ ఆలోచనలు, ఆశయాలమేరకు ఆయన పుట్టినరోజైన సెప్టెంబర్ 2వతేదిన క్లీన్ ఆంధ్రా, గ్రీన్ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకు తగ్గట్లు ప్రజలంతా మెచ్చేలా కార్యక్రమాలు చేయడానికి క్లీన్ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా కాలువలను శుభ్రం చేయడం, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడం, పాఠశాలలు, ఇతర ప్రాంతాలను స్వచ్ఛందంగా, పరిశుభ్రంగా చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు సూచించారని పేర్కొన్నారు.

## వేద పాఠశాలలో తెలుగుభాష దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట,ఆగస్టు29,(ప్రభాతవార్త):** పట్టణంలోని వేదపాఠశాలలో గురువారం తెలుగుభాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో బాగంగా వందేమాతరంతో సభ ప్రారంభించి మా తెలుగుతల్లికి మల్లెపూదండ అనే దేశభక్తి గేయంతో, శతక పద్యాల ఆలాపనలతో, ఉపన్యాసాలతో మనోహరంగా సభా కార్యక్రమం జరిగింది. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా క్రీడా జ్యోతిని వెలిగించి విద్యార్థులలో క్రీడలో ఉత్సాహాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర డాక్టర్ సత్యదీప్తి, పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసఫ్, తెలుగు అద్యాపకులు పార్థసారథి, పాఠశాల ఇన్‌చార్జి టీనా, వ్యాయామ ఉపాధ్యాయులు పి మనోహర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో తెలుగుభాష దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట,ఆగస్టు29,(ప్రభాతవార్త):** ప్రపంచ దేశాలయందు తెలుగుభాష మాట్లాడేవారు కోట్లమంది ఉన్నారుకానీ అతి ప్రాచీనమైన మన తెలుగుభాషకు ప్రాచీన హోదా రావటానికి ఇన్న సంవత్సరాలు పట్టిందని, మన భాషను మనం కాపాడుకోలేకపోతే కొన్ని సంవత్సరాలకు తెలుగుభాష కనుమరుగయ్యే ప్రమాదం ఉందని మోడరన్ విద్యాసంస్థల ఛైర్మన్ చేబ్రోలు మహేష్ తెలిపారు. స్థానిక మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు చెందిన చిన్నారులు గిడుగు రామ్మూర్తి, తెలుగు కవుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణ స్కూల్‌లో తెలుగు బాషా దినోత్సవం

**మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్తః** పట్టణంలోని నారాయణ స్కూల్‌లో గురువారం స్పోర్ట్స్, తెలుగు బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్ధేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల వాడుక బాషలోనే రచనలు చేయాలంటూ ఉద్యమించి సాహిత్యాన్నే



కాకుండా ప్రపంచ శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని సైతం సామాన్యులకు చేరవ చేసిన భారత ప్రధమ బాషా శాస్త్రవేత్త గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు బాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.

## పాడి రైతుల ఆర్థిక ఎదుగుదలకు దోహదం

### -జిల్లా పశుగణాభివృద్ధి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బాలశంకర్

రెంటచింతల, ఆగస్టు 29 ప్రభాతవార్తః పాడి రైతుల ఆర్థిక ఎదుగుదలకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఉచిత పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా పశుగణాభివృద్ధి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బాలశంకర్ పేర్కొన్నారు. మండలంలోని మిట్టగుడిపాడులో ఉచిత పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సర్పంచ్ ప్రమీలా గురవారెడ్డి, టీడీపీ మండల అద్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి గురువారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బాలశంకర్ మాట్లాడుతూ పశుపోషకులు గేదెలు ఈనిన తరువాత 60 నుంచి 90 రోజులపాటు ఎదకు వచ్చేలా యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. తద్వారా ప్రతి యేడాది ఒక దూడు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో 55 పశువులకు పరీక్షలు నిర్వహించారు. 12 దూడలకు నట్టల నివారణ మందులు, 73 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గురజాల పశువైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ నాగమల్లీశ్వరరావు, మండల పశువైద్యాధికారి బషీర్, మల్లారెడ్డి నాగార్జున, దీపక్, బాబు, రమేష్‌నాయక్, భాస్కర్ నాయక్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలను చూసి కాదు.. ప్రజలను చూపి పనిచేయడం

**రెంటచింతల, ఆగస్టు 29 ప్రభాతవార్తః** పార్టీలను చూసి కాదు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అదికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మంచికల్లులో ఓ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు ఎమ్మెల్యే జూలకంటికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రంతోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్, ఎంపీటీసీలకు నిధులు అందించకుండా దుర్వినియోగం చేశారని, దీంతో గ్రామాల అభివృద్ధి శూన్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. పార్టీలతో సంబధం లేకుండా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, ఎటువంటి సమస్యలున్నా నేరుగా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్‌కు స్వగ్రామంలో యువత బైకు ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల చెంచయ్య, గోగుల వెంకట రామిరెడ్డి, శీలంనేని బ్రదర్స్, యరపతినేని మట్టయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, రామకృష్ణ, ప్రభురాజు, చేరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించండి

రెంటచింతల, ఆగస్టు 29 ప్రభాతవార్తః మాచర్ల - గుంటూరు రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కరుణకుమార్ హెచ్చరించారు. గురువారం డిప్యూటి తహసీల్దార్ బ్రహ్మయ్య నేతృత్వంలో పంచాయతీ, రెవెన్యూ సర్వే యర్లు కొలతలు తీసి హద్దులు నిర్ధారించారు. ఆర్అండ్‌బి రహదారి 7 మీటర్ల వెడల్పుతో ఉందని, రోడ్డుకు ఇరువైపులా 1600 మీటర్ల స్థలం ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈనెల 23వ తేదీన టీడీపీ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, రామకృష్ణ నేతృత్వంలో పార్టీ నేతలు తహసీల్దార్‌కు రహదారిలో ఆక్రమణలు తొలగించి విస్తరించాలని వినతిపత్రం అందించారు. ఈసర్వేలో ఆర్ఐ కాంతారావు, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సర్వేయర్ అర్జున్ తదితరులు ఉన్నారు.



# ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే ధ్యేయంగా శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పనిచేస్తున్నారు. అందుకు అనుగుణంగా తాను ప్రమాణం స్వీకారం చేసిన 100 రోజుల లోపల మెగా జాబ్‌మేళా నిర్వహించి సుమారు 803 మంది నిరుద్యోగ యువతకు ఆఫర్ లెటర్లు ఆయా మల్టీ నేషనల్ కంపెనీల ద్వారా అందించారు. వీరిలో సుమారు 450 మంది విధుల్లో చేరిపోయారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలు తనకు అందించిన అఖండ విజయం తన భుజ స్కందాలపై పెద్ద బాధ్యతనే ఉంచిందన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం అందించే నోటిఫికేషన్లపై ఆధారపడకుండా దేశంలోని పలు మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి వారిని మాచర్ల నియోజకవర్గాని ఆహ్వానించి ఈ ప్రాంత ప్రజల సమస్యలను వివరించి వారికి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం ఆయన ముందు చూపునకు నిదర్శనం అని పలువురు రాజకీయ పండితులు కొనియాడుతు న్నారు. జూలకంటి బ్రహ్మారెడ్డి తండ్రి నాగిరెడ్డి రెండు పర్యాయాలు గురజాల, మాచర్ల ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన సమితి ప్రెసిడెంట్‌గా పనిచేసిన సమయంలోనే పల్నాడు ప్రాంతంలో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఇప్పటికీ ఆయన ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన ఆ కుటుంబసభ్యులు జూలకంటి కుటుంబానికి విధేయులుగా ఉంటూ వస్తున్నారు. సుధీర్ఘకాలం మాచర్ల సమితి ప్రెసిడెంట్‌గా పనిచేసినా, గురజాల, మాచర్ల నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పనిచేసిన నాగిరెడ్డి సతీమణి జూలకంటి దుర్గాంబ ఒక పర్యాయం మాచర్ల ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ ఆస్తులు కోల్పోయారే కూటబెట్టలేదని నిజాయితీకి జూలకంటి కుటుంబం నిదర్శనమని గురజాల, మాచర్ల నియోజకవర్గ ప్రజలు వారిని అభినందిస్తూ వెన్నంటే నడుస్తు న్నారు. గడచిన 20 సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గంలో నిరుద్యోగ యువకులు భారీగా పెరిగారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనుచూపు మేరా కనిపించకపోవడంతో యువత నిరాశ, నిస్పృహలో మునిగిపోయి ఉన్నారు. ఈ సమయంలో బ్రహ్మానందరెడ్డి నిరుద్యోగ యువతకు నేను ఉన్నాను అంటూ మెగా జాబ్ మేళా నిర్వహించి వారికి ఉపాధి కల్పించి అభినవ బాల చంద్రుడిగా వారి మనసుల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని పలువురు యువకులు అభినందిస్తున్నారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి సామాజిక న్యాయం చేస్తానని సాగు, తాగునీరు, మెరుగైన వైద్యం, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ధ్యేయం అంటున్న బ్రహ్మానందరెడ్డి వెంట నడిచేందుకు యువత ఉత్సాహంగా ఆసక్తి చూపుతున్నారు.

## తెలుగు బాష పరిరక్షణ మనందరి బాధ్యత



**రెంటచింతల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన తెలుగు బాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు వారిపై ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా బావించాలని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ మోహన్ తెలిపారు. గురువారం తెలుగు బాషా దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి రోజున తెలుగు బాష దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలుగుతల్లి, రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**క్రీడలతో ఆరోగ్యం...**

నిరంతరం క్రీడల సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ప్రిన్సిపాల్ మోహన్ అన్నారు. గురువారం జాతీయ క్రీడల దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ప్రతి యేటా క్రీడా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, భాగ్యమేరి, లూర్దు మర్రెడ్డి, బేగం, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గృహంలో చోరీ

**రెంటచింతల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** రెంటచింతలలోని బాలవికాస్ స్కూల్ సమీపంలోని సింగారెడ్డి ప్రతాపరెడ్డి గృహంలో చోరీ జరిగింది. ప్రతాపరెడ్డి దంపతులు రాజుపాలెం వద్ద మిర్చి నర్సరీ నిర్వహిస్తున్నారు. గత వారం రోజులుగా అక్కడే ఉంటున్నారు. గురువారం ఇంటికి రాగా గేటు తాళాలతోపాటు బీరువా తాళాలు పగులకొట్టి ఉండడాన్ని గుర్తించారు. బీరువాలోని బంగారు గొలుసు, ఏడు పట్టుచీరలు, ఎల్ఈడీ టీవీని అపహరించారు. వీటి విలువ సుమారు రూ. 75 వేలు ఉంటుందని అంచనా.

## ఒప్పిచర్ల చెంచులకు మౌలిక వసతులు కల్పిస్తాం



**కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో ఉన్న చెంచులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో 14 అంశాలపై చర్చించి వారికి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎనిమిది శాఖల అధికారులతో ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విద్య, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్ సంబంధించి వసతులు, వైద్య ఆరోగ్య వసతులు, వెలుగు సంబంధించి ప్రత్యేక అవకాశాలు కల్పించి ప్రతిఒక్కరూ కూడా మంచి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అధికారులు తీర్మానించారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ సత్యప్రసాద్, ఎంఈఓ రవికుమార్, హౌసింగ్ ఏఈ నసీరుద్దీన్, హెల్త్ సీహెచ్ఓ మల్లయ్య, ఏసీడీఎస్ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శి భూతేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జన్‌మన్‌కు సమస్యల వెల్లువ
### పట్టాలిచ్చారు... వాటికి రుణాలివ్వరు!

**వెల్దుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమంలో దావుపల్లి, కుంకుడు చెట్టు తండా, సిలువకొండ, గుడిపాడు చెరువు గ్రామాలకు చెందిన చెంచులు సమస్యల చిట్టాను అధికారుల ముందు పెట్టారు. ప్రభుత్వం తమకు ఆర్ఓ ఎఫ్ఆర్ పట్టాల ద్వారా అటవీ భూముల నుంచి 48 మందికి 265 ఎకరాలను ఇచ్చిందని అన్నారు. అయితే ఈ భూములలో ఎటువంటి అభివృద్ధి పనులు చేసుకోవడానికి అటవీ శాఖ అధికారులు అంగీకరించడం లేదని, బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేయకుండా తమను ఇబ్బంది పెడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గతంలో జిల్లా కలెక్టర్ అటవీ భూముల యజమానులకు కౌలు పత్రాలను మంజూరు చేసి వాటి ద్వారా రుణాలు ఇప్పిస్తామని మాట ఇచ్చారని ఇంతవరకు ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదన్నారు. రూరల్ ట్రైబల్ డెవలప్‌మెంట్ సంస్థ ద్వారా ఇప్పటి వరకు 88 గృహాలు నిర్మించారని మరో 20 గృహాలు మంజూరయ్యాయని అధికారులకు విన్నవించారు. తమకు ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించి ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేయాలని కోరారు. 40 మందికి ఇప్పటి వరకు ఆధార్ కార్డులు లేవని తెలపగా మంగళవారం ప్రత్యేకంగా ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మంజూరు చేస్తామని మాట ఇచ్చారు. అలాగే రేషన్ కార్డులలో తమ కుటుంబ సభ్యుల పేర్లను చేర్చాలని, అంతేకాకుండా వివాహం జరిగిన వారికి కొత్త కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పనులను అడవిలో చేయకుండా అటవీ అధికారులు ప్రతిసారి అడ్డగిస్తున్నారని ఆ ఇబ్బందిని తొలగించాలని మొర పెట్టుకున్నారు. గిరిజనులకు ప్రత్యేకంగా 104 వాహనాన్ని కేటాయించాలని, పాఠశాలకు ప్రహరీ గోడ, ప్రత్యేక హెల్త్ సెంటర్ కావాలని అధికారులకు తమ సమస్యల చిట్టాను విప్పారు. దీనిపై ఐటీడీఏ ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పల్నాడు జిల్లాలో ఉద్యాన పంటలు వేసే చెంచు రైతులకు స్ప్రింక్లర్స్‌ను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఓ డి.ప్రసాదరావు, ఈఓపీఆర్డీ మకట్‌లాల్, ఏపీఓ రేఖాజ్యోతి, చెంచులు పాల్గొన్నారు.



## పలు విద్యా సంస్థల్లో ఘనంగా తెలుగు బాష దినోత్సవ వేడుకలు

**తెనాలి, ఆగస్టు 29 (ప్రభాతవార్త :** తెలుగు బాషను వ్యవహారిక బాషగా తీర్చిదిద్దేందుకు ఉద్యమించిన తెలుగు బాషా పితామహుడు గిడుగు రామమూర్తిని స్మరించుకుంటూ పట్టణంలోని పలు కళాశాలలో తెలుగు బాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ హైస్కూల్ నందు తెలుగు బాషోద్యమ సమితి నిర్వహణలో సమితి అధ్యక్షులు సాయి లక్కరాజు పర్యవేక్షణలో తెలుగు బాషా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మౌలాభి, సాయి లక్కరాజు తదితరులు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు బాష వికాసం కోసం రామమూర్తి సేవలను గుర్తు చేసుకున్నారు. సాయి లక్కరాజు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు బాష ప్రాధాన్యతను పెంచాలన్నారు. కారా ్యలయాల్లో సచివాలయంలో తెలుగు బాషా వికాసానికి విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు కోడెల పద్మను సత్కరించారు. ప్రతి ఒక్కరూ తెలుగులోనే మాట్లాడతామన, తెలుగులోనే సంతకం చేస్తామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. అదే విధంగా స్థానిక వివిఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవీంద్రనాథ్ అధ్యక్షతన తెలుగు బాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ తన్నీరు కళ్యాణ్‌కుమార్ ప్రాధాన వక్తగా పాల్గొని తెలుగు బాష ప్రాధాన్యతను వివరించారు. మధురమైన మాతృబాష తెలుగు బాష అని చెబుతూ ఎంతో మంది మహనీయులు కొనియాడిన తెలుగు బాష వికాసం ఆశించిన మేరా అందుబాటులోకి రావడం లేదన్నారు. తెలుగు బాష పట్ల వివక్షత బాధాకరమని, ఆంగ్లబాష అవసరం మేరకే ఉపయోగించుకుని మాతృబాషకు తగు ప్రాధాన్యం ప్రతి అంశంలోనూ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు బాష గొప్పతనాన్ని చాటుకోవడం కాకుండా ఎల్లవేళలా తెలుగు బాషకు తగు గుర్తింపునిచ్చే కార్యచరణ అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు నాంచారయ్య, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొత్తపేటలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు అధ్యక్షతన తెలుగు బాషా దినోత్సవాన్ని నిర్వహించారు. డిగ్రీ కళాశాల అధ్యక్షులు బొల్లిముంత అమరేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ బాషల్లోనే తెలుగు బాష సాహిత్యానికి ఒక విశిష్ట స్థానం ఉందన్నారు. నేడు తెలుగు వ్యవహారిక బాషగా అన్ని రంగాల్లో విరాజిల్లడానికి గిడుగు రామమూర్తి చేసిన పోరాటాలే కారణమన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంగ్లబాష ప్రస్తుత జీవన గమనానికి అవసరమైన మాతృబాష తెలుగును విస్మరించడం సమంజసం కాదన్నారు. మాతృబాష వ్యక్తిలోని సృజనాత్మకతను వెలికి తీస్తుందన్నారు. ఒక జాతి ప్రజల యొక్క సంస్కృతి, సంప్రదాయాలను బాషలో నిష్పక్షతం చేయబడి ఉంటాయన, అలాంటి మాతృబాషను విస్మరించిన జాతికి మనుగడ ఉండదన్నారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ తన్నీరు కళ్యాణ్‌కుమార్‌ను, కళాశాల యాజమాన్యం దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకుమాను వెంకటేశ్వరరావు, ఎన్.అపర్ణ, బాలకృష్ణ, అడుసుమల్లి జగన్మోహనరావు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణులు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పత్తిపాటి హరికృష్ణ, కొమ్మూరి కామేశ్వర రావు, శ్రీనివాసరావు, చంద్రగిరి కోటేశ్వరరావు, పిల్లుట్ల ఆంజనేయులు మాట్లాడారు. ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేయడం సంతోషమన్నారు. నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వడం సంతోషమన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల సుబ్బారావు మాట్లాడుతూ క్షౌర వృత్తిలోకి కార్పోరేట్ సెలూన్లు రావడంతో తమ జీవనం ఇబ్బందిగా మారిందన్నారు. బార్బర్ షాపులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తాము కృతజ్ఞతగా ఉంటామని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.



## నందమూరి హరికృష్ణకు ఘన నివాళి



**సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** నందమూరి తారక రామారావు చైతన్య రథసారధి, ఉమ్మడి రాష్ట్ర రవాణాశాఖామంత్రి నందమూరి హరికృష్ణకు టిడిపి నాయకులు గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు చౌట శ్రీనివాసరావు, సయ్యద్ పెద్ద కరిముల్లా, కంభాల వెంకటేశ్వరరావు, కోమటినేని శ్రీనివాసరావు, సయ్యద్ రాంబో బుడే, నూర్ బాషా జాన్‌బాబు, నోముల రమణ, మారెళ్ళ స్వామి, జింకా లోకేశ్వరరావు లు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలుగువారికి హరికృష్ణ ఆదర్శప్రాయుడన్నారు. ఆర్టీసీలో మహిళా కండెక్టర్లను ఆయనే నియమించారని తెలిపారు. ఆయన 6వ వర్ధంతిని నిర్వహించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సత్తెనపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు తెలియజేశారు.

## అధికారులకు ముస్లింల వినతి



**మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండలంలోని జమ్మలమడకలో మసీదును కట్టడానికి వీల్లేదని కొందరు గొడవలకు దిగుతున్నారని, చర్యలు తీసుకోవాలని కోరుతూ ముస్లిం కమిటి సభ్యులు గురువారం మండల రెవెన్యూ, పోలీస్‌స్టేషన్లో అధికారులకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ గ్రామ పెద్దలు తీర్మాణం చేసి ముస్లిం కమ్యూనిటీకి మసీదు కట్టుకునేందుకు 4 సెంట్లు స్థలం కేటాయించార న్నారు. గొడవలకు దిగుతున్న వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## చక్రధర్ డిగ్రీ కళాశాలలో తెలుగు బాషా దినోత్సవం



**మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త:** పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు బాషా దినోత్సవం, స్పోర్ట్స్ డే దినోత్సవంను నిర్వహించారు. తెలుగు అధ్యాపకురాలిని, స్పోర్ట్స్ మెన్ మహేశ్వరరెడ్డిని సన్మానించారు. తెలుగులో అనర్గళంగా మాట్లాడిన నాగలక్ష్మికి బహుమతి అందించారు. డిగ్రీలు సాధించిన విద్యార్థులకు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ పోతిరెడ్డి కోటిరెడ్డిలు డిగ్రీలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె సాయిమార్కొండారెడ్డి, డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, నవీన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 31న పింఛన్ల పంపిణీ

**కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలో పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు సెప్టెంబరు నెలకు సంబంధించి 31వ తేదీ శనివారం సాయంత్రం ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లు అందించే కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, పంచాయతీ ఈఓ కసిన్యానాయక్ గురువారం తెలిపారు. సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లు అందిస్తారని వారు తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

**వెల్దుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఉడతల అంజమ్మ (36) అనే మహిళ తన గృహంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అంజమ్మ మనస్థాపంతో చనిపోవడానికి నిర్ణయం తీసుకొని ఉరి వేసుకున్నట్లు తెలుస్తోంది. మృతురాలు అంజమ్మకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పవర్ లిఫ్టింగ్‌లో సత్తా చాటుతున్న డిగ్రీ విద్యార్థి

**సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** పవర్ లిఫ్టింగ్‌లో సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామానికి చెందిన నార్నెపాటి శరత్ సత్తా చాటుతున్నారు. నార్నెపాటి అంజయ్య - వెంకాయమ్మలది రైతు కుటుంబం. వారి కుమారుడైన శరత్ ఎస్.బి.జి. డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతున్నారు. ప్రతి రోజూ జిమ్‌కు వెళ్ళి కోచ్ పసుపులేటి సురేష్ ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్ నేర్చుకున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం నుండే పవర్ లిఫ్టింగ్‌లో సత్తా చాటుతున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 2023 రాష్ట్రస్థాయి పోటీలో బంగారు పతకాలు సాధించారు. తెనాలిలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పోటీలలో బంగారు పతకం సాధించారు. జూన్ 6న రాజస్థాన్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలలో మూడవ స్థానంలో నిలిచారు. కోల్‌కత్తా పోటీలలోనూ శరత్ పతకం సాధించారు. పవర్ లిఫ్టింగ్ పోటీల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని అదే తన లక్ష్యమని శరత్ తెలియజేశారు.

## విజ్ఞాన్ యూనివర్సిటీలో వేడుకగా జాతీయ క్రీడా దినోత్సవం

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముందుగా జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో దేవానికి వరుసగా మూడు సార్లు స్వర్ణపతకాలను అందించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కుతుందన్నారు. ఆయన పేరుమీదనే భారత ప్రభుత్వం క్రీడల్లో అత్యున్నత పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును క్రీడాకారులకు అందజే స్తుందన్నారు. విద్యార్థులం దరూ ఆటల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు సెమిస్టర్‌లలో స్పోర్ట్స్‌కు సంబంధించిన అంశాలకు మార్కులు కూడా కేటాయించామన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, అనుకున్నది సాధించేదా కష్టపడి పనిచేయాల న్నారు. విద్యార్థులు ఎప్పుడూ కూడా నిర్లక్ష్యంగా ఉండకుండా.. ఎప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమం లో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయక్రీడా దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ క్రీడాకారులు

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యత
### - రోటరీ నాయకులు ఈదర పూర్ణచంద్

**తెనాలి, ఆగస్టు 29 (ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించడంలో కూడా తగు శ్రద్ద చూపడం ద్వారా భావితరాలకు మెరుగైన పర్యావరణాన్ని చేరువ చేసిన వారమవు తామని సీనియర్ రోటరీ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. స్థానిక చినరావూరు ఐటిఐ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు పర్యవేక్షణలో వివిధ రకాల ఫలాలను అందించే మొక్కలను, కళాశాల ప్రాంగణంలో నాటారు. కార్యక్రమానుద్దేశించి జిల్లా ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్ చైర్మన్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ సభ్యులు ఓ మంచి కార్యక్రమాన్ని చేపట్టారని, మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత కూడా అవసరమని ఆ దిశగా కళాశాల నిర్వాహకులు మొక్కలు పరిరక్షణకు తగు విధంగా తోడ్పాటును అందించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ సభ్యులు ఆరోగ్య వంతమైన సమాజాన్ని ఏర్పర్చుకునేందుకు దోహదపడే పర్యావరణ పరిరక్షణ కార్యచరణకు మొక్కలు తమ కళాశాలలో నాటడం సంతోషకరమైన విషయమని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి దేవయజనం మురళీకృష్ణ, కన్నెగంటి మురళీకృష్ణ, చేతన్‌రాజ్ కొఠారి, పావులూరి రాంబాబు, జి.వి.నారాయణ, కె.ఉపేంద్ర, రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.



## జాతీయ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన పల్నాడు స్విమ్మర్లు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** జాతీయ ఛాంపియన్‌షిప్‌కు పల్నాడు జిల్లా స్విమ్మర్లు ఎస్.జగదీష్‌వర్మ, ఎస్.మానసకుమార్ ఎంపికయ్యారు. వివరాలను గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు. సెప్టెంబర్ 10 నుండి 13 వరకు మంగుళూరులో అంతర్జాతీయ స్విమ్మింగ్ కాంపిటీషన్‌లో ఏపి నుండి జగదీష్‌వర్మ, మానసకుమార్ పాల్గొంటారన్నారు. 18 నుండి 22వ తేదీ వరకు కేరళలోని తిరువనంతపురంలో వాటర్ పోలో ఆటలు జరుగుతాయన్నారు. ఆగస్టు 25న ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ ఫూల్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో జగదీష్ బటర్‌ఫ్లై, ఫ్రీ స్టైల్ విభాగాలలో బంగారు పతకాలు సాధించడం జరిగిందన్నారు. అదే విధంగా ఎస్.మానసకుమార్ ఫ్రీ స్టైల్ విభాగంలో కాంస్య పతకం సాధించారన్నారు. కోచ్ సురేష్, అసోసియేషన్ సభ్యులు అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారని కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు.



## హెచ్ఐవి - ఎయిడ్స్‌పై అవగాహన

రొంపిచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త : హెచ్ఐవి - ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం నిర్వహించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతీ, కౌన్సిలర్ జ్యోతి, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను తెలియజేశారు. హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వారి పట్ల సమాజంలో వారు కలిసి నడిచేలా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. 1097 టోల్‌ఫ్రీ నెంబర్‌లో గర్భిణీ స్త్రీలకు అందించే ఆరోగ్య సేవలను తెలియజేస్తారన్నారు. పాలల్లో నీటి శాతం పెరిగితే విరోచనాలు, శ్వాసకోశ వ్యాధులు, పోషక ఆహార లోపాలు వస్తాయన్నారు. హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్ట్ ఓఆర్‌డబ్ల్యూ మేరీ, శివ, అంజలి మాట్లాడుతూ హెచ్ఐవి గురించి తెలిసిన విషయాలను ఇతరులతో పంచుకోవడం వలన అపోహలను తొలగించవచ్చన్నారు. కార్యక్రమంలో పిఈలు విజయరజిని, మీరా, ప్రసన్న, నాయక్, జ్యోతిరాణి, వాసవి పాల్గొన్నారు.

## జెఎంజె కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**తెనాలి, ఆగస్టు 29 (ప్రభాతవార్త :** విద్యార్దులు కేవలం విద్యకే పరిమితం కాకుండా క్రీడలకు తగు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా భవిష్యత్‌లో అనేక ప్రయోజనాలు వనగూరుతాయని ఫవర్ లిఫ్టింగ్ గోల్డ్‌మెడలిస్టు నాగదివ్య అన్నారు. జెఎంజె కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ షైనీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కామన్ వెల్త్ క్రీడల్లో పవన్ లిఫ్టింగ్ నందు గోల్డ్ మెడల్ సాధించి భారతదేశానికి ఖ్యాతిని తెచ్చిపెట్టిన నాగదివ్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రతి ఏటా జరుపుకుంటున్నామని అన్నారు. విద్యార్ధులు విద్యతో పాటు క్రీడలకు తగు ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వాహకులు నాగ దివ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అరుణ సుజాత, విద్యార్ధులు, విదార్థినులు, అద్యాపకులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మినా, రవాణా చేసినా కఠినచర్యలు : సి.ఐ. రాంబాబు



**సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** గంజాయి అమ్మినా, సేవించినా, రవాణా చేసినా కఠినచర్యలు తీసుకుంటామని సి.ఐ. ఎం.రాంబాబు అన్నారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలోని చౌటపాపాయపాలెం, ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలపై, నేర చరిత్ర ఉన్నవారిపై నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. గంజాయితో పాటు నాటుసారా అమ్మినా చర్యలు ఉంటాయన్నారు. ఏమైనా సమాచారం ఉంటే నేరుగా 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చట్టాలను ఉల్లంఘిస్తే ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని సి.ఐ. రాంబాబు తెలిపారు. నకరికల్లు ఎస్.ఐ. సురేష్, రాజుపాలెం ఎస్.ఐ. వేణుగోపాల్, ముప్పాళ్ళ ఎస్.ఐ. హజరత్తయ్యలు, వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలను ముంచేస్తున్న వర్షాలు



## విశ్వామిత్రి నది పొంగడంతో వీధుల్లోకి వచ్చిన మొసళ్లు

**అహ్మదాబాద్, ఆగస్టు 29:** గుజరాత్‌లో ఉప్పొంగిన వరదలకు గాను ఇప్పటివరకూ 26 మంది ప్రాణాలు కోల్పోయారు. గడచిన మూడు రోజులుగా గుజరాత్‌లో సౌరాష్ట్ర, కచ్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోకూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరద పీడిత ప్రాంతాలనుంచి మూడురోజుల్లోను 18 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ ఎత్తున ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు రాష్ట్రాన్ని ముంచెత్తుతున్నాయి. ట్రాక్టర్‌ట్రాలీ ఒకటి కొట్టుకుపోయిన సంఘటనలో ఏడుగురి మృతదేహాలు ఇప్పటికీ లభించలేదు. వడోదరలో కూడా భారీఎత్తున వర్షాలుకురిసి లోతట్టుప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. విశ్వామిత్రి నది గట్లు తెగిపోవడంతో నివాసిత ప్రాంతాలు, రోడ్లను ముంచెత్తింది. దీనితో వాహనాలు కూడా కొన్ని కొట్టుకునిపోయాయి. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీ ఆర్‌ఎఫ్, సైన్యం రంగంలోకి దిగి సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఒక్క వడోదర నుంచే ఐదువేల మందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సౌరాష్ట్ర ప్రాంతంలో దేవ్‌భూమి ద్వారక, జామ్‌నగర్, రాజ్‌కోట్, పోర్బందర్ జిల్లాలు 50 మిల్లీమీటర్లనుంచి 200 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు వాతావరణశాఖ ప్రకటించింది. భనవాడ్ తాలూకాలో అత్యధిక వర్షపాతం అంటే 185 మిల్లీమీటర్లు కురిసిందని తేలింది. 120కిపైగా ఉన్న రిజర్వాయర్లు పూర్తిస్థాయి నీటిమట్టంతో నడుస్తున్నాయి. 24 నదులు ప్రమాదకరస్థాయినిమించి ప్రవహిస్తున్నాయి. ట్రాఫిక్, రైలు సర్వీసులకు తీవ్ర విఘాతం కలిగింది. గురువారంకూడా సౌరాష్ట్రప్రాంతంలో వర్షాలు కురిసాయి. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా హెచ్చరికలుచేసింది. ప్రస్తుతం గుజరాత్‌కు 105శాతం సగటు వార్షికవర్షపాతం నమోదయింది. మరింతగా వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే భారీ వర్షాలకు విశ్వామిత్రి నది పొంగిప్రవహిస్తుండటంతో నదిలో ఉన్న మొసళ్లు అన్నీ బయటకు వచ్చేసాయి. వడోదరలో పెద్దసంఖ్యలో మొసళ్లు రోడ్లపైకి రావడంతో స్థానికులు, ఆప్రాంత వాసులు భీతిల్లిపోయారు. స్థానికులు ఒక 15 అడుగులమొసలిని పట్టుకుని అటవీశాఖకు అప్పగిస్తే ఆమొసలిని తిరిగి నదిలో వదిలివేసారు. అకోటా స్టేడియం ప్రాంతంలో ఈ భారీ మొసలి రోడ్డుపైకి వచ్చింది. ఇదే ప్రాంతంలో ఒక మొసలి వీధి శునకాన్ని తన పళ్లబిగువున పట్టుకుని నీటిలో కదులుతుండటం కనిపించింది. విశ్వామిత్రి నది పొంగి ప్రవహించడమే ఇందుకు కారణమని చెపుతున్నారు.



## త్వరలో భారత్ మొత్తం డోజోయాత్ర!

### -రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కాంగ్రెస్ నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ త్వరలోనే భారత్‌జోడో యాత్ర తరహాలో భారత్ డోజోయాత్రను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తన సోషల్‌మీడియా హ్యాండిల్ ఎక్స్ ఖాతాలో ఈ అంశాన్ని తెలియజేసారు. మార్షల్ ఆర్ట్స్‌కు స్కూలుగా ఈ డోజో యాత్ర పనిచేస్తుందని అన్నారు. గతంలో నిర్వహించిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో కూడా జియు-జిట్సు అభ్యాసాలను చేసారు. జర్మనీ వ్యాయామ క్రీడను తన జోడోయాత్రలో తానుచేయడంతోపాటు ఔత్సాహికులతో కూడా చేయించారు. రెండునెలలపాటునిర్వహించిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర మణిపూర్‌నుంచి ముంబయి వరకూ సాగింది. భారత్ జోడో యాత్ర నిర్వహించిన ఏడాది తర్వాత భారత్‌జోడో న్యాయ్‌యాత్ర నిర్వహించారు. జోడో యాత్రను 2022 సెప్టెంబరునుంచి 2023 జనవరి వరకూ నిర్వహించారు. సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో విడుదలచేసిన ఎనిమిది నిమిషాల వీడియోలో చిన్నారులకు వివిధ మెళుకువలను నేర్పుతూ కనిపించారు. ఐయికిడోలో తనకు బ్లాక్ బెల్ట్‌రాగా జియు-జిట్సు క్రీడలో ఆయనకు బ్లూబెల్ట్ లభించినట్లు తేలింది. మెడిటేషన్‌కు అత్యంత వీలుగా ఉంటే జియు జిట్సు, ఐయికిడో కళను భావితరానికి చేరువచేసేందుకు కొన్నిమెళుకువలు వారికి అలవడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మీ అందరితో ఉన్న అనుభవాన్ని షేర్‌చేసుకోవాలనే డోజో యాత్రగురించి వివరించినట్లు రాహుల్ తెలిపారు. ఆయనవిడుదలచేసినవిడియోకు భారత్‌డోజో యాత్ర సత్వరమే వస్తోంది అన్న శీర్షికను జతచేసారు.

## పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

### ముగ్గురు మహిళా నక్సల్స్ మృతదేహాలు లభ్యం

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా, కాంకేర్ సరిహద్దులోని మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీఎస్‌ఎఫ్ సంయుక్త బృందాలు యాంటీ నక్సల్ పెట్రోలింగ్ శోధనకు బయలుదేరగా గురువారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసపడడంతో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ నిర్ధారించారు. కాల్పుల అనంతరం సంఘటన స్థలంలో శోధించగా ముగ్గురు మహిళా నక్సలేట్ మృతదేహాలు లభ్యమయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఆయుధాలతో సహా నక్సల్స్‌కు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సైనికులదరూ సురక్షితంగా ఉన్నారని, శోధన ఆపరేషన్ జరుగుతోందని, ప్రచారం పూర్తయిన తరువాత వివరణాత్మక సమాచారం విడుదల చేయబడుతుందని ఎస్పీ వెల్లడించారు.

## హర్యానా మాజీ సిఎం ఆస్తులు జప్తుచేసిన ఇడి

**చండీగఢ్, ఆగస్టు 29:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్రసింగ్ హుడాకేసు విషయంలో ఇడి కీలక చర్యలు తీసుకుంది. ఎంజిఎఫ్ డెవలెప్‌మెంట్ లిమిటెడ్‌తోసహా హుడా ఎమ్మార్ ఇతర నిందితులపై మనీ లాండరింగ్‌కేసులో రూ.834 కోట్ల విలువైన ఆస్తులను దర్యాప్తు సంస్థ అటాచ్‌చేసింది. ఈ ఆస్తులు గురుగ్రామ్ ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి. ఎమ్మార్ ఎంజిఎఫ్, హుడా, డైరెక్టర్ డిటిసిపి త్రిలోక్‌చంద్ గుప్తాతో కలిసి చౌకధరలకు భూమిని లాక్కున్నారనే ఆరోపణలున్నాయి. దీనితోప్రజలకే కాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లిందని అధికారులు చెపుతున్నారు. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దర్యాప్తుచేస్తోంది. ఈ ఎఫ్ఐఆర్‌లో అప్పటి హర్యానా సిఎం భూపేంద్రసింగ్ హుడా అప్పటి డిటిసిపి డైరెక్టర్‌త్రిలోక్‌చంద్ గుప్తా ఎంఎస్ ఎమ్మార్‌ఎంజిఎఫ్ ల్యాండ్ లిమిటెడ్, 14 వలసదారుల కంపెనీలపై చర్యలుచేపట్టారు. ఎమ్మార్ ఇండియాకు చెందిన 501.13 కోట్లు, ఎంజిఎఫ్ డెవలప్‌మెంట్స్ లిమిటెడ్‌కు చెందిన 332.69 కోట్ల విలువైన 401.654 ఎకరాల్లో విస్తరించిన స్థిరాస్తులను ఈడీ జప్తుచేసింది. ఈ ఆస్తులు హర్యానా, ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి.

## బెంగాల్‌లో బిజెపి అరాచకం

### ఆర్జేడి నేత తేజస్వియాదవ్

**పాట్నా, ఆగస్టు 29:** పశ్చిమబెంగాల్‌లో బిజెపి అరాచకం సృష్టిస్తోందని బీహార్‌లో విపక్ష ఆర్జేడి నేత తేజస్వియాదవ్ ఆరోపించారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటనపై తేజస్వి గురువారం స్పందించారు. మార్కెట్లలో దుకాణాలను కాషాయ శ్రేణులు లూటీచేస్తున్నారని ఆరోపించారు. శాంతియువత వాతావరణాన్ని భగ్నంచేయాలని బిజెపి కోరుతోందని మండిపడ్డారు. వారు ప్రజలను నిరంతరం రెచ్చగొడుతూ అలజడులకు ప్రేరేపిస్తున్నారని దుయ్యబట్టారు. ఇక లైంగిక దాడుల పరంగాచూస్తే యూపి సహా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అధికంగా వెలుగుచూస్తున్నట్లు తెలిపారు.

బీహార్‌లోను లైంగిక దాడుల ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నా యనిఅన్నారు. వీటిపై వారు ఎందుకు మౌనంగా ఉంటున్నారని తేజస్వియాదవ్ నిలదీసారు. బిజెపి ప్రతిచోటా భయానక వాతావరణం సృష్టించాలని కోరుకున్నా అలాచేయడంలో ఆపార్టీ ఎప్పుడూ ఫలప్రదం కాలేదని అన్నారు. కాగా కోల్‌కత్తాలోని రాధాగోవిందకర్ వైద్య కళాశాల ఆసుపత్రిలోట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా పెనుదుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బిజెపి ఇచ్చిన బెంగాల్ బంద్ హింసాత్మకంగా మారింది.

# బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం..

## ప్రపంచ బ్యాంకు సాయానికి వినతి



**ఢాకా, ఆగస్టు 29:** రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌లో బీభత్సం సృష్టించింది. అల్లర్ల కారణంగా దేశానికి ఎంతో నష్టం జరిగింది. ప్రస్తుతం బంగ్లా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక ప్రభుత్వం.. ఆర్థిక మద్దతు కోసం ప్రపంచ బ్యాంకు సాయం కోరినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. తమకు ఆర్థిక మద్దతు అందించాలని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఎడిబిలను సాయం కోరింది. 8 బిలియన్ డాలర్లను సమకూర్చాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఈ దేశానికి 100 బిలియన్ డాలర్లకుపైగా విదేశీ అప్పు ఉంది. ఈ రుణాలు చెల్లించడానికి ఐఎంఎఫ్ నుంచి 300 బిలియన్ డాలర్లు, పునరావాస కార్యక్రమాలకు మరో 300 డాలర్లు కావాల్సి ఉంది.

ఈ నేపథ్యంలోనే తాత్కాలిక ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు ఐఎంఎఫ్ బృందం వచ్చే నెల ఢాకాకు వెళ్లనున్నట్లు సమాచారం. గతేడాది షేక్ హసీనా ప్రభుత్వం రుణ కార్యక్రమం కింద ఐఎంఎఫ్ నుంచి 4.7 బిలియన్ డాలర్లకు గాను ఇప్పటివరకు 2.3 బిలియన్ డాలర్లను పొందింది. ప్రస్తుతం బంగ్లాలో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఆహార ఉత్పత్తుల ధరలు 14 శాతానికి పైగా పెరిగింది. 13 యేళ్లలో ఇదే అత్యధికం. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకింగ్ రంగంలో ఒత్తిడిని అధిగమించేందుకు యూనస్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్‌ను సాయం కోరినట్లు తెలుస్తోంది.

కాగా.. రిజర్వేషన్లకు స్వస్తిపలికి ప్రతిభ ఉన్నవారికి పట్టం కట్టాలనే డిమాండ్.. షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చేసింది. దీంతో ఆమె ప్రధాని పదవితోపాటు దేశాన్ని వీడారు. ఆ తర్వాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా యత్నించింది. రాజకీయ అనిశ్చితితో తీవ్ర పరిణామాలు ఎదుర్కొన్న బంగ్లాదేశ్‌లో పరిస్థితులు సద్దు మణిగినట్లు ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.

## తెలుగుభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మోడీ

### తెలుగులోనే ట్వీట్ చేసిన ప్రధాని



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భాషా జ్ఞాని గిడుగురామ్మూర్తి పంతులు జయంతిరోజున తెలుగుభాషా దినోత్సవం అమలవుతున్న సంగతి తెలిసిందే. గురువారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా ప్రధానిమోడీ శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగుభాషాభివృద్ధికి పాటుపడుతున్న అందరికీ, ముఖ్యంగా యువతకి నా ధన్యవాదాలు అంటూ మోడీ తెలుగులోనే ట్వీట్‌చేయడం విశేషం. తన సాహిత్యంతో తన సాంఘిక సంస్కరణా ధృక్పథంతో ఎన్నో తరాలపై చెరగని ముద్రవేసిన గిడుగు వెంకట రామ్మూర్తికి ఈరోజు నివాళులు అర్పిస్తున్నాను అంటూ మోడీ తన ట్వీట్‌లో వెల్లడించారు. నేడు విద్యార్థులతో జరిగిన ఒక విడియోకాన్ఫరెన్స్‌లో మోడీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. టోనీ అనే తెలుగు విద్యార్థితోమాట్లాడుతూ తనకు తెలుగు బాగా వచ్చునని చమత్కరించారు. టోనీ తెలుగులో మాట్లాడిన కొన్ని మాటలు విని చూడు నాకెంత బాగా అర్థం అయిందో అంటూ నవ్వేసారు.

## బిజెపిచీఫ్ నడ్డాను కలిసిన ఎంపి కంగనా రనౌత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** రైతుల నిరసన ప్రదర్శనలపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసి హైకమాండ్ మందలింపులకు గురయిన బాలివుడ్‌నటి ఎంపి కంగనా రనౌత్ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన నివాసంలో కలిసారు. ఈవారంలో రైతులపట్లచేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం అయిన తర్వాత కంగనా రెండోసారి బిజెపి అధ్యక్షుడిని కలిసారు. రైతులు వివాదాస్పద మూడు రైతు చట్టాలను రద్దుచేయాలని, కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలంటూ రైతులు సుదీర్ఘకాలంగా ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. రైతు అందోళనలు బంగ్లాదేశ్ తరహా అందోళనను తలపిస్తున్నా యని, అయితే దేశంలో పటిష్టమైన నాయకత్వం ఉందని కంగనా వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల్లో చైనా, అమెరికాల కుట్ర కూడా ఉండి ఉంటుందని చేసిన వ్యాఖ్యలపై విపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి.

పార్టీపరంగా బిజెపి వెంటనే స్పందించింది. పార్టీకి సంబంధంలేదని ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలని, పార్టీకి ఆమె వైఖరికి ఎలాంటిసంబంధం లేదని వివరించింది. అంతేకాకుండా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ హైకమాండ్ ఆమెను సున్నితంగా మందలించింది. బిజెపి ముందునుంచి సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్,సబ్‌కా ప్రయాస్, సామాజిక సామరస్యం కూడా పాటిస్తుందని ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకుతావులేదని వ్యాఖ్యానించింది.

# వెస్ట్‌బ్యాంక్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

## 9 మంది పాలస్తీనియన్ల మృతి



**జెరూసలెం, ఆగస్టు 29:** ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై ఇజ్రాయెల్ భారీ స్థాయిలో విరుచుకుపడింది. జెనిన్ సహా పలు నగరాల్లో సోదాలు నిర్వహించింది. డ్రోన్లు, ప్రత్యేక దళాలతో ఉగ్రవాదుల కోసం జల్లెడ పట్టింది. బుల్‌డోజర్లను రంగంలోకి దించింది. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో తొమ్మిది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అక్టోబరు 7న హమాస్ చేసిన దాడి తర్వాత గాజాపైనే కాదు వెస్ట్‌బ్యాంక్‌లోని పలు నగరాలపై తరచుగా ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది.

తుల్కరెమ్ నగరంలోపాటు, అల్ ఫరా శరణార్థి శిబిరాన్ని కూడా ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. హమాస్, పాలస్తీనా, ఇస్లామిక్ జిహాదీ సంస్థలకు చెందిన మిలిటెంట్లు కూడా కాల్పులు జరిపారు. అల్ ఫరా శరణార్థి శిబిరానికి వెళ్లే రహదారులన్నింటిని ఇజ్రాయెల్ దిగ్బంధించింది. గత 20 ఏళ్లలో వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన అతి పెద్ద ఆపరేషన్ ఇదేనని రక్షణ రంగ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గాజాలోని ఉగ్రవాద మౌలిక వసతులను నాశనం చేస్తున్న తరహాలోనే వెస్ట్‌బ్యాంక్‌లోను దాడులు చేయాల్సిన అవసరం ఉందని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాంట్జ్ పేర్కొన్నారు. గత 10 నెలలుగా ఇజ్రాయెల్ దాడుల్లో వెస్ట్‌బ్యాంక్‌లో 652 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. మరోవైపు ఇజ్రాయెల్, హెచ్‌బొల్లా మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని 15 దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి. ఉద్రిక్తతలు పెరిగితే సంఘర్షణ విస్తృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాయి.

# జపాన్‌లో జనాభాకు టోక్యోనే అడ్డంకి

## పల్లెకు వెళ్లి పెళ్లి చేసుకుంటే ప్రభుత్వ సాయం!

**టోక్యో, ఆగస్టు 29:** జపాన్‌లో వేగంగా తగ్గిపోతున్న జనాభా సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం వినూత్న పథకాన్ని సిద్ధం చేసింది. టోక్యోలోని ఒంటరి యువతులు పల్లెటూళ్లకు వెళ్లి పెళ్లి చేసుకుంటే ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. 2025 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిర్ణయాన్ని అమలుచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక మహిళ టోక్యో నుంచి గ్రామీణప్రాంతాలకు వెళ్లి పెళ్లి సంబంధాలను చూసుకోవడానికి అవసరమైన ఖర్చులను ప్రభుత్వం భరించనుంది. అదే ఆ మహిళలు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలకే తమ మకాం మారిస్తే మరింత నగదును సాయం రూపంలో అందించాలని నిర్ణయించింది. ఇటీవల కాలంలో గ్రేటర్ టోక్యోకు భారీ సంఖ్యలో యువతులు విద్యా, ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాల కోసం వలస వచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

వీరి సంఖ్య పురుషులతో పోలిస్తే అధికంగా ఉంది. సదరుమహిళలు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లకుండా టోక్యోలోనే స్థిరపడుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ, పురుష నిష్పత్తి గణనీయంగా పడిపోయింది. జపాన్‌లోని మొత్తం 47 ప్రిఫెక్చర్స్‌లో టోక్యోను మినహాయిస్తే 46 చోట్ల 15,49 ఏళ్ల మధ్య మహిళల సంఖ్య 91 లక్షలు. అదే ప్రాంతాల్లో పురుషుల సంఖ్య 1.11 కోట్లుగా ఉంది. కొన్ని ప్రిఫెక్చర్స్‌లో స్త్రీ పురుషుల సంఖ్య మధ్య తేడా 2:30 శాతాన్ని మించిపోయింది. జపాన్‌లో తగ్గిపోతున్న జనాభా సంఖ్యను అడ్డు కోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో స్థిరపడాలనే యువతులను ప్రోత్సహించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తోంది. ప్రస్తుతం జపాన్‌లో అతి తక్కువగా 7,27,277 జననాలు మాత్రమే నమో దయ్యాయి. ప్రస్తుత జనాభా సంఖ్య కొనసాగాలంటే ఇది 2.1గా ఉండాల్సిన అవసరం ఉంది.

## భారత్‌కు రెండో అణుజలాంతర్గామి సిద్ధం

### పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే ఐఎన్‌ఎస్ అరిఘాత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** దేశ నావికాదళంలోకి మరో కొత్త నౌక వచ్చిచేరింది. అణుసంపత్తిని మెండుగా కలిగి ఉన్న ఐఎన్ఎస్ అరిఘాత్ నౌక తాజాగా పరీక్షల అనంతరం వాడుకలోనికి తెచ్చేందుకు సముద్రజలాల్లోకి వదిలారు. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్ రూపొందించిన ఈ అరిఘాత్ జలాంతర్గామి గంటకు 44 కిలో మీటర్లవేగంతో ప్రయాణిస్తుంది. అలాగే గంటకు 2228 కిలోమీటర్ల వేగంతో జలాల అంతర్భాగంలోకి వెళ్లిపోతుందని నేవీ అధికారులు ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, భారతీయ వ్యూహాత్మక కమాండ్ వైస్ అడ్మిరల్ సూరజ్ బెర్రి, చీఫ్ ఆఫ్‌నేవల్ స్టాఫ్ దినేశ్ త్రిపాఠిలు ఇతర డిఆర్‌డిఒ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. శత్రువులను నిర్మూలించే శక్తిగా అరిహాంత్‌ను సంస్కృతంలో భావిస్తారు. అన్నివర్గాలనుంచి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మొదటి అణుజలాంతర్గామికి అరిహాంత్ అని పేరుపెట్టారు. ఇపుడు అరిహాంత్‌కు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా ఐఎన్ఎస్ అరిఘాత్‌ను వైజాగ్‌లోని షిప్‌బిల్డింగ్‌సెంటర్ నిర్మించింది. కొత్త అణు జలాంతర్గామి 83 మెగావాట్ల ఒత్తిడితోకూడిన జల రియాక్టర్ల సాయంతో పనిచేస్తుంది. ఎక్కువ కాలం సముద్రం అడుగున నిలిచి ఉండే సామర్థ్యంతో ఉంటుంది. దీర్ఘకాలిక రక్షణరంగ ప్రయోజనాల నిమిత్తం ఐఎన్ఎస్ అరిఘాత్‌ను రూపొందించినట్లురక్షణ శాఖ ఒక ప్రకటనను విడుదలచేసింది.

# జీతాలు వద్దనుకున్న సిఎం, మంత్రులు..



**సిమ్లా,ఆగస్టు29:** ప్రకృతి విపత్తుతో అల్లకల్లోలమైన రాష్ట్రానికి అండగా నిలిచేందుకు సిఎం, మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నెలల పాటు జీతభత్యాలు తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. అందులో చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు భాగం కానున్నారు. ఈ ప్రకటన చేసింది హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు. గురువారం అసెంబ్లీలో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు. అధికార, విపక్ష ఎమ్మెల్యేలు కూడా ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. హిమాచల్‌ప్రదేశ్ భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడటంతో అల్లకల్లోలమైంది. ఆగస్టు నెలలో కులు, మండి, శిమ్లా జిల్లాల్లో కురిసన వర్షాల కారణంగా సంభవించిన వరదల్లో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయింది. జూన్ 27 నుంచి ఆగస్టు 9 మధ్యలో 100 మంది మృతి చెందారు. బ్రిడ్జిలు, రోడ్లు, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. దాంతో రోజువారీ కార్యకలాపాలతో పాటు పర్యాటకంపై ప్రభావం పడింది. గత ఆగస్టులో కూడా హిమాచల్‌ప్రదేశ్‌కు ఇదే పరిస్థితి ఎదురైంది. రూ.10 వేల కోట్ల ఆస్తినష్టం సంభవించిందని అప్పట్లో సిఎం వెల్లడించారు. ఈ విలయంతో ఉక్కిరిబిక్కిరి అయిన రాష్ట్రానికి గత ఏడాది, ఈసారి కేంద్రం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. విపత్తు అనంతరం పునర్నిర్మాణంకింత రూ.9వేలు కోట్లు అవసరమవుతాయని ఈ రోజు అసెంబ్లీలో సుఖు వెల్లడించారు. కేంద్రం ఇంకా నిధులు విడుదల చేయలేదని చెప్పారు. 68 సభ్యుల అసెంబ్లీలో కాంగ్రెస్ 40, బిజెపికి 28 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఇంటిముందే పార్టీ కార్యకర్త ఆత్మాహుతియత్నం



**చెన్నై, ఆగస్టు 29:** తమిళనాడులోని డిఎంకె కార్యకర్త ఒకరు మదురై ఎమ్మెల్యే జి తలపతి ఇంటివద్ద సజీవదహనానికి పాల్పడ్డాడు. తీవ్రంగా కాలిన గాయాలతో ఆసుపత్రిలో చేరాడు. గణేశన్ అనే వ్యక్తి సుదీర్ఘకాలంపాటు పార్టీకి సేవలు అందిస్తున్నాడు. గురువారం హటాత్తుగా పార్టీ డిఎంకె ఎమ్మెల్యే ఇంటివద్దకు ఉదయం ఎనిమిది గంటల సమయంలో వచ్చి తనకుతానుగా సజీవదహనానికి ప్రయత్నించాడు. అంతేకాకఉండా తళపతికి వ్యతిరేకంగా నినాదాలు కూడాచేసాడు.

పలువురు జోక్యంచేసకునే ముందే తనకుతానుగా కాల్చుకుని చనిపోవాలని ప్రయత్నించాడు. వెంటనే ఆతడిని తిరుపరకుంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఐసియులో చేరి చికిత్సపొందుతున్నాడు. పార్టీలో తన హోదాను తగ్గించడంలో ఎమ్మెల్యే గణేశన్ పాత్ర ఎంతో ఉందని అందువల్లనే ఆత్మాహుతికి పాల్పడినట్లు చెపుతున్నారు. పోలీసులు ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తును ప్రారంభించారు.

# సీఎం చంద్రబాబుకు కాణిపాకం బ్రహ్మోత్సవాల ఆహ్వానం

## - ముఖ్యమంత్రి చేతుల మీదుగా గోడపత్రికలు, బ్రోచర్ల ఆవిష్కరణ



చంద్రబాబునాయుడుకు స్వామివారి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, కమీషనర్ సత్యనారాయణ, ఇఒ వాణి

**కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబునాయుడును ఆహ్వానిస్తూ గురువారం దేవస్థానం తరపున ఆహ్వానపత్రాలను అందజేశారు. దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి 27 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు జరుగనున్నాయి. అమరావతిలోని సచివాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, కాణిపాకం ఆలయ ఈఓ కె.వాణిలు స్థానిక టీడీపీ నాయకులతో కలసి చంద్రబాబును కలసి బ్రహ్మోత్సవాలకు సీఎంను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రచారంలో భాగంగా దేవస్థానం ముద్రించిన గోడపత్రికలు, బ్రోచర్లును సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం దేవస్థానం తరపున అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావు, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరధర్‌బాబు, నాయకులు హేమాద్రినాయుడు, నరసింహులునాయుడు, హరిబాబునాయుడు, తెల్లగుండ్లపల్లె మోహన్‌నాయుడులతో పాటు ఆలయ అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# జంపింగ్‌ల ఎఫెక్ట్.. జగన్ బ్రిటన్ పర్యటన రద్దు?

**ఒంగోలు, ప్రభాతవార్త:** వైసీపీ అధినేత జగన్ వచ్చే నెలలో తన కుమార్తె పుట్టిన రోజును పురస్కరించుకుని బ్రిటన్ పర్యటన పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారని సమాచారం. అనూహ్యంగా బుధ, గురువారాల్లో ఉరుములు లేని పిడుగులు పడినట్లుగా పార్టీ పరిస్థితి మారిపోయింది. నిన్నగాక మొన్న తనతో కలిసి నెల్లూరు జైలుకు వచ్చి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ పోతుల సునీత వంటి నమ్మకస్తురాలు అయిన నాయకురాలు పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన సంఘటన తెలిసిందే. ఎంతో నెత్తిన పెట్టుకుని అన్ని పదవులకు ఎంపిక చేసిన మోపిదేవి వెంకటరమణ కూడా గురువారం నాడు ఢిల్లీలో ఎంపీ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇక రేపో మాపో తెలుగుదేశం తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మరో వ్యక్తి తెలుగుదేశం నుంచి వైసీపీలో చేరిన రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు కూడా మోపిదేవి బాటలో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామ చేశారు. ఆయన ఏ పార్టీలో చేరేది స్పష్టత లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు బ్రిటన్‌కు వెళ్తే పార్టీపై మరింత ప్రభావం పడే అవకాశం ఉంటుందని జగన్ మదిలో ఉన్నట్లు తెలిసింది. నిజానికి వచ్చే నెలలో 20 రోజుల పాటు ఆయన బ్రిటన్‌లో ఉండేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సీబీఐ కోర్టు నుంచి అనుమతి కూడా లభించింది. కుమార్తెలతో కలిసి అక్కడ కొన్ని రోజులు ప్రశాంతంగా ఉండాలని నిర్ణయించుకున్న తరువాత అనూహ్యంగా చోటుచేసుకున్న పరిణామాలతో జగన్ ఒక్కసారిగా ఆలోచనలో పడ్డారు. అయితే జగన్‌కు ఇలాంటి పరిస్థితులు కొత్త కావని పలువురు విశ్లేషకులు అంటున్నారు. గతంలోనూ అనేక మంది నాయకులు వచ్చారు వెళ్లారు, కానీ ఇప్పుడు పార్టీ బలంగా ఉంది కాని ఇప్పుడు ప్రజల్లోనే పార్టీ బలంగా లేదు. పైగాప్రత్యర్థి పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జగన్ ఇప్పుడు స్థానికంగా ఉండాల్సి ఉంది. అందుకే ఆయన బ్రిటన్ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఏమి జరిగినా ఎదిరించాలంటే ఆయన ఇక్కడే ఉండటం మంచిదని కొందరు సీనియర్లు కూడా భావిస్తున్నారు. అవసరమైతే కొందరిని బుజ్జగించాలని కూడా భావిస్తున్నారు. నిజానికి ఇది మనస్తత్వానికి వ్యతిరేకం అయినా ఇప్పుడు తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందని చెప్తున్నారు. మొత్తానికి పార్టీలో ఏర్పడిన కల్లోలం కారణంగా జగన్ విదేశీ పర్యటన క్యాన్సిల్ కావొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని మీడియా సంస్థల్లో రాజ్యసభ సభ్యులు 8 మంది పోతున్నారు పార్టీ వీడి అని ప్రచారం జోరందుకుంది. మోపిదేవి వెంట గొల్లా బాబురావు పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. గొల్ల పరిస్థితి కూడా సేమ్‌టూసేమ్‌గా ఉంది. ఇక్కడ పరిస్థితి ఏంటంటే వీరి వ్యవహార శైలి కళ్లముందు కనిపిస్తూనే ఉంది. అధిష్టానం ఎంత ప్రేమగా చూసినా వారు అక్కడ ఉండలేదు. మరి ఇలాంటి వారిని తీసుకుని చంద్రబాబు సాధించేది ఏమిటి. మోపిదేవిని జగన్ చూసుకున్నట్లుగా ఇంకెవ్వరూ చూడలేదు. మంత్రి పదవి ఇచ్చారు. ఓడిపోయినా ఎమ్మెల్సీని చేశారు. తరువాత రాజ్యసభకు పంపించారు. కేబినెట్ హోదా కల్పించారు. అయిన ఆయన పార్టీకి రామ్ రామ్ చెప్పేశారు. ఇక బీదా కూడా టీడీపీ నుంచి వచ్చాకా 2019లో ఆయనకు రాజ్యసభ సీటును ఆఫర్ చేశారు. వ్యాపారాలకు కూడా అనుమతి ఇచ్చారు. ఎక్కడా ఇబ్బంది పెట్టలేదు. గొల్ల బాబురావు అయితే మరీ విడ్డూరం. ఈ ఏడాది ఎన్నికల ముందు రాజ్యసభ సీటు తెచ్చుకుని తృటిలో బ్రతికిపోయారు. లేకపోయిఉంటే ఆయన కూడా పాయకరావుపేట నుంచి పోటీ చేసి ఓడిపోయేవారు. ఇంత చేసిన జగన్‌పై వారికి ఏ మాత్రం అభిమానం లేదు. మరి ఇలాంటి నాయకులను తీసుకుంటే చంద్రబాబుకు అవమానం కాదా. రేపు అవసరం తీరాకా చంద్రబాబును మాత్రం వారు ఉపేక్షిస్తారా అనేది ప్రశ్న. ఏది ఏమైనా ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేయకపోతే చంద్రబాబుకు నష్టసంభవిస్తుందని పలువురు పరిశీలకులు అంటున్నారు.

# బిఎల్‌ఒ విధులు నిర్వహించిన విఆర్‌ఒలకు తక్షణమే గౌరవవేతనమివ్వాలి

**విజయవాడ, ఆగస్టు 29, ప్రభాత'వార్త' :** ఇంటింటికి తిరిగి ఓటర్‌లిస్టులు తయారు చేసిన రాష్ట్ర వ్యాప్తంగా బిఎల్‌ఓలుగా 34వేల 651 మంది విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది కి గత నాలుగు సంవత్సరాలుగా చెల్లించాల్సిన గౌరవవేతనం ఇవ్వకపోడంతో తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని వాటిని వెంటనే చెల్లించాలని ఏపి విఆర్‌వో అసోసియేషన్ అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ఇప్పుడు మరలా కేంద్ర ఎన్నికల అధికారి స్పెషల్ క్యాంపింగ్ డేస్‌లో పాల్గొనాలని, డోర్‌టుడోర్ వెరిఫికేషన్ చేయ్యాలని ఆదేశాలిచ్చారన్నారు. కావున వెంటనే బిఎల్‌వో విధులు నిర్వర్తించాలంటే ముందుగా పాతబకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

# ఆచార్య సుధాకర్‌బాబుకు తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం



**అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత రసాయన శాస్త్ర విభాగపు ఆచార్యులు, మాజీ కుల సచివులు, మాజీ పాలక మండలి సభ్యులు ఆచార్య సుధాకర్‌బాబుకు తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారం లభించింది. రసాయన శాస్త్ర బోధన, పరిశోధనలో దాదాపు 25 సంవత్సరాలు విస్తృత సేవలందించి, వివిధ స్థాయిల్లో జాతీయ స్థాయి అవార్డులు అందుకొని, సంగీత సాహిత్యవేత్తగా, గాయకుడిగా, సామాజిక సేవారంగానికి విశేష కృషి చేస్తూ, సాంస్కృతిక కళారంగ అభివృద్ధికి కృషి చేసి సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ జాతీయ ఛైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మండలి లక్ష్మణబాబు ప్రకటించినట్లుగా ఆచార్య కె.సుధాకర్‌బాబు తెలియజేశారు. కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులు, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 15వ తేదిన విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. వివిధ సాంస్కృతిక కళా రంగాల్లో గౌరవ సభ్యుడిగా సేవలందిస్తూ, రచయితగా, గాయకుడిగా, విద్యా రంగంతోపాటు సాహితీ సామాజిక సేవా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు జాతీయ నంది పురస్కారం అందిస్తున్నట్లు తెలిపారు.

# సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

## - జిల్లాయంత్రాంగంతో టిటిడి అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,ఆగస్ట్ 29ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అక్టోబర్‌లో జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలను అన్ని విభాగాలు కలసి సమన్వయంతో విజయవంతం చేద్దామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. బ్రహ్మోత్సవాల భద్రత, యాత్రికులకు సదుపాయాలు, వాహనాల పార్కింగ్ , పారిశుధ్యం తదితర అంశాలపై గురువారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ ఎస్.శ్రీధర్, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్,లోకనాథం, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లం సురేంద్రతో కలిసి సమీక్షించారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాలు, తప్పిదాలను పునరాలోచన చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలన్నారు.

తొమ్మిదిరోజులు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించుకుని సమన్వయంతో సేవలందించాలన్నారు.

# క్రికెట్ అభిమానులకు అనంతలో ధనాధన్ విందు

## - 31న ఆర్డీటి స్పోర్ట్స్ సెంటర్‌లో పాస్‌ల జారీ

## - ఎసిఎ త్రిమెన్ కమిటీ మెంబర్ మాంచో ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,ఆగస్టు29,ప్రభాతవార్త:** దేశీయ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ వచ్చే నెల 5 నుంచి 22వ తేది వరకు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) త్రీమెన్ కమిటీ మెంబర్ ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంటో ఫెర్రర్ వెల్లడించారు.దులీప్ కమిటీ





ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కె.ఎస్.సాబుద్దీన్, ఏడీసీఏ కార్యదర్శి కె.మదు ఆచారి,కమిటీ సభ్యులు పగడాల మల్లికార్జున,జోన్న జయప్రకాష్‌లతో కలసి గురువారం అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో మాంచో ఫెర్రర్ మీడియాతో మాట్లాడారు. అనంతపురంలో మొత్తం 5 మ్యాచ్‌లు నిర్వహిస్తున్న తెలిపారు.ఇందుకోసం చక చక ఏర్పాట్లు జరుగుతున్నాయి.అదేవిధంగా భారి భద్రత కల్పించే విశయమై పోలీసులు దృష్టి సారించారు.మ్యాచ్ తిలకించేందురు ప్రతి రోజు 4 వేల పాలస్‌లను జారి చేస్తామన్నారు.ఒక్కకికి ఒక్క పాసన మాత్రమే ఆస్తామన్నారు.మ్యాచ్ రోజు ఉదయం 8.30 గంటల నుండి 10.30 గంటల వరకు మాత్రమే పాస్లఉ ఉన్న వారిని పంపిస్తామన్నారు. అనంతపురం క్రికెట్ చరిత్రలో తొలిసారిగా దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్‌ను స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.క్రికెట్ చూసేందుకు వచ్చే అభిమానుల వాహనాల కోసం ప్రత్యేకంగా పార్గింగ్‌ను ఏర్పాటుచేస్తున్నాము.క్యాంపస్‌లో స్నాక్స్ కౌంటర్ కూడా అందుబాటులో ఉంటుంది.

మ్యాచ్‌ల షెడ్యూల్ సెప్టంబర్ 5 నుంచి 8 వరకు (టీమ్ సి- టీమ్ డి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ సెప్టంబర్ 12 నుంచి 15 వరకు (టీమ్ ఏ - టీమ్ డి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ సెప్టంబర్ 12 నుంచి 15 వరకు (టీమ్ బి - టీమ్ సి) ఆర్డీటీ స్టేడియం-బీ గ్రౌండ్ సెప్టంబర్ 19 నుంచి 22 వరకు (టీమ్ ఏ - టీమ్ సి) ఆర్డీటీ స్టేడియం-ఏ గ్రౌండ్ సెప్టంబర్ 19 నుంచి 22 వరకు (టీమ్ బి - టీమ్ డీ) ఆర్డీటీ స్టేడియం-బీ గ్రౌండ్ టీమ్ ఏ : శుభమన్ గిల్,మయాంక్ ఆగర్వాల్,రియాన్ పరాగ్,ధ్రువ్ జురేల్,కేఎల్ రాహుల్,తిలక్ వర్మ,శివమ్ దూబే,తనుష్ కోట,కుల్దీప్ యాదవ్, ఆకాష్ దిప్,ప్రశిద్ద్ కృష్ణ,ఖలీల్ అహమ్మద్, అవేష్ ఖాన్,విద్వాద్ కావరప్ప,కుమారన కుశగ్రా,శాశ్వత్ రావత్ టీమ్ బీ : అభిమన్యూ ఈశ్వరన్,యశస్వి జైస్వాల్, సర్పరాజ్ ఖాన్,రిషబ్ పంత్,ముషీర్ ఖాన్,నితీష్ కుమార్‌రెడ్డి,వాసింగ్టన్ సుందర్, నవదీప్ సైనీ,యశ్.దయాల్,ముఖేష్ కుమార్, రాహుల్ చాహర్,సాయి కిషోర్,మెహిత్ అవస్తి,జగదీశన్ టీమ్ సీ : రుతురాజ్ గైక్వార్డ్,సాయి సుధర్శన్,రజత్ పతిదార్,అభిషేక్ పోరెల్,సుర్య కుమార్ యాదవ్,ఇంద్రజిత్,హ్రితిక్ షోకిన్,మానవ్ సుతార్,గౌరవ్ యాదవ్,వైశాక్ విజయ్ కుమార్,అన్షుల్ ఖాంబోజ్,హిమాన్స్ చౌహన్,మయాంక్ మార్కెండే,ఆకాష్ సేన్‌గుప్తా, సందీప్ వారియర్‌పటేల్,అర్షదీప్ సింగ్,అదిత్య థాకరే,హర్షిత్ రాణా,తుషార్ దేవ్‌పాండే.



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**ముద్దనూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలుగు భాష దినోత్సవం సందర్భంగా తెలుగు తొలి శాసనం లభ్యమైన యర్రగుంట్ల మండలం కలమళ్ల గ్రామం నందు గురువారం నాడు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకటయ్యనాయుడు, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితీ సింగ్, కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డిలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు తెలుగు భాష దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నామంటే తెలుగు భాష పదంలోనే ఎంతో మాధుర్యం ఉంది కదా తేనెలొలుగు బాష మన తెలుగుభాష అమ్మదనం నిండిన కమ్మనైన భాష మన తెలుగు బాష ఆగస్టు 29వ తేదిన ఒక ప్రత్యేకత ఉంది. వ్యవహారిక బాష ఉద్యమకర్త అయిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి పుట్టినరోజు ఈ రోజు గ్రాంధిక భాషలో ఉండే పాఠ్యాంశాలను వాడుక భాషలలోకి మార్చాలని ఎంతగానో కృషి చేసిన వారు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు. తెలుగు భాషకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం ప్రతి విద్యార్థికి సులువైన పద్ధతిలో పాఠ్యాంశాలు ఉండాలని ఆలోచించి మన ఇంట్లో మాట్లాడే బాష బడిలో మాట్లాడే భాష వేరువేరుగా ఎందుకు ఉండాలి అని అనుకొని వాడుక భాషలోనే పాఠ్యాంశాలు ఉండాలి అని ఉద్యమం చేశాడు. ఈయన చేసిన కృషిని గుర్తించి ఈయన పుట్టినరోజు అనగా ఆగస్టు 29న తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటారు. మనిషి పుట్టిన తర్వాత మొట్టమొదటగా భాష నేర్చుకునేది అమ్మ ఒడిలోనే అదే మన మాతృభాష ఈ సృష్టిలో 84లక్షల జీవరాశులు ఉన్నాయి, కానీ అందులో ఒక మానవునికి మాత్రమే తమ మనస్సులోని భావోద్వేగాలను బయట పెట్టడానికి భాష అని ఆయుధం తోడపడుతుంది. ఈ భాష ద్వారా బావాలను వ్యక్తపరిచగలం ఎన్ని భాషలు ఉన్నాయి. మన మాతృభాష యొక్క గొప్పదనం గురించి వేరే చెప్పనవసరం లేదు. మన తెలుగు భాషలోని పద్యాలు కవితలు, గేయాలు, చంధస్సు మొదలగునవి వాటికి అవే సాటి వాటికి లేవు పోటీ అందుకే అన్నారు శ్రీ కృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అన్నారన్నారు.

# పుస్తక రచనల్లో వ్యావహారిక భాషా వినియోగం అధికంగా ఉండాలి

## - ఎన్టీఆర్ సాహిత్య,అంతర్జాల మండలి అధ్యక్షుడు టిడి జనార్దన్



తెలుగుభాషా దినోత్సవంలో ఎన్టీఆర్ సాహిత్య,అంతర్జాల మండలి అధ్యక్షుడు టీడీ జనార్దన్,నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ,గిడుగు వారసురాలు కాంతికృష్ణ,బిక్కికృష్ణ

**విజయవాడ, ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి:** పుస్తక రచనల్లో వ్యవహారిక భాషా వినియోగం అధికంగా ఉండాలని ఎన్టీఆర్ సాహిత్య, అంతర్జాల మండలి అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నిర్ణయ నిర్వాహక సంస్థ సభ్యుడు తొండెపు దశరథ్ జనార్ధన్ వ్యాఖ్యా నించారు. విజయవాడ ఠాగూర్ గ్రంథాలయ సమావేశ ప్రాంగణంలో నవ్యాంధ్ర రచయితల సంఘం,గిడుగు రామ్మూర్తి పంతులు సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జనార్దన్ మాట్లాడుతూ ప్రజలు ఏ భాషనైతే నిత్యజీవితంలో వ్యవహారంలో వాడతామో, రచనల్లోను అదే భాష ఉండాలన్నారు.ఇందువలన ప్రతి విజ్ఞానంశం ప్రజలకు దగ్గరవుతుందన్నారు. అమరావతి తెలుగు అభ్యున్నతి దృష్ట్యా కళాభవన్,తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు జరుగాల్సి ఉందన్నారు.సీఎం చంద్రబాబు గతంలో మాదిరిగా తిరిగి కళారత్న,ఉగాది పురస్కారాలు అందించే దిశలో చర్యలు తీసుకుంటున్నారన్నారు. గతంలో కవులు, సాహితీవేత్తలను సత్కరించేందుకు చంద్రబాబు ఈ పురస్కారాలను అందించా రన్నారు. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసిందన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ) మాట్లాడుతూ గిడుగు భాషా సంస్కర్తనే కాదు,సామాజిక విప్లవకారుడన్నారు.సవరులు,హరిజనులలను విస్మృతులుగా చూస్తున్న తరుణంలో ఆయన ఆ వర్గాలకు చెందిన విద్యార్థులకు తన ఇంట ఆశ్రయం కల్పించి,అక్షరజ్ఞానం నేర్పారన్నారు. సవర భాషాభ్యున్నతికి కృషి చేసారు.బిక్కి కృష్ణ అధ్యక్షోపన్యాసంలో తెలుగు భాష సరళతను, స్వీయ ప్రతిభా ప్రజ్ఞను గురించి వివరించారు. జరిగిన

ఈ కార్యక్రమంలో రాజధాని ఫైల్స్ నిర్మాత కంఠంనేని రవిశంకర్, సాహితీవేత్త జల్లి విద్యాధరరావు,అధికార భాషా సంఘము పూర్వపు సంచాలకుడు,ఉపాధ్యాయుడు కత్తివెంకటేశ్వర రావు, అభ్యుదయ రచయిత శ్రీనివాస్ గౌడ్,గిడుగు వారసురాలు కాంతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ రాష్ట్రాల మధ్య తిరిగే అరవై రైళ్లు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29 ప్రభాతవార్త** రైల్వే శాఖ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ రాష్ట్రాల/ప్రాంతాల మధ్య నడుపుతున్న అరవై ప్రత్యేక రైలు సర్వీసులను నవంబర్, డిసెంబర్ వరకు పొడిగించినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. రానున్న గణేష్ చతుర్థి, దసరా, దీపావళి, చాట్ పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి తమిళనాడు, కేరళ,త్రిపుర, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, రాష్ట్రాల మధ్య ప్రస్తుతం తిరుగుతున్న అరవై ప్రత్యేక రైలు సర్వీసులను నవంబర్, డిసెంబర్ చివరి వరకు నడుపుతున్నట్లు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాపై ఎస్ఇసి సమీక్ష

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబరు 6 నాటకి ఓటరు జాబితా ముసాయిదా తయారు చేయాలని ఆదేశించారు. సెప్టెంబరు 21న తుది ఓటరు జాబితా ప్రచురించాలని సూచించారు. ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదుల స్వీకరణ కోసం గ్రీన్ మాడ్యుల్‌ను ఎస్ఈసీ ప్రారంభించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డివిజన్ పంచాయతీ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# తెలుగుభాషను పరిరక్షించుకుందాం : రాష్ట్ర బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత, జౌళి మంత్రి ఎస్.సవిత




తెలుగుతల్లి,గిడుగువారి చిత్రపటాలకు నివాళిని అర్పిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ ఆగస్టు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** మాతృభాషతోనే మానవ జాతీ మనుగడ సాధ్యమవుతుందని, తెలుగు భాషను తెలుగు ప్రజలంతా ఐక్యంగా పరిరక్షించుకుందామని రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మాత్యులు ఎస్.సవిత పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తో కలిసి గురువారం తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుభాషాదినోత్సవం జరుపుకున్నారు. తెలుగు భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సంరద్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను గౌరవిస్తూ ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుటున్నా మన్నారు. వీరేశలింగం పంతులుగారు, గురజాడ అప్పారావు గారుకూడా తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేశారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు అంటే ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ గా తెలుగు భాషను ఐరోపా దేశస్తులు కొనియాడు తుంటారన్నారు. ఎంతో విశిష్టత కలిగిన తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. భావ వ్యక్తీకరణ మాతృభాషతోనే సాధ్యమని, కష్టాన్ని, దుఃఖాన్ని ఆనందాన్ని అమ్మ భాషలోనే పంచుకుంటేనే తీవ్రత తెలుస్తుందన్నారు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపైనా ఉందని, చెయ్యేతి జై కొట్టు తెలుగోడా గతమెంతో ఘనకీర్తి గలవోడా అని నివదించిన వేములపల్లి శ్రీకృష్ణ బాటలో నడుద్దామని మంత్రి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపుల్లో రూ.2కోట్ల 76లక్షలు

## - అమ్మవారికి హారతుల్లో ఆహ్లాదపరచిన తెలుగు పద్యాలు



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి శ్రీసుధ దంపతులకు దుర్గమ్మవారి వేదాశీర్వచనమందిస్తున్న దృశ్యం



హుండీ లెక్కింపులు జరుపుతున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 29, ప్రభాత'వార్త' :** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించుకున్న కానుకలను గురువారం డిప్యూటి ఇఓ లీలాకుమార్ సమక్షంలో లెక్కించగా రు.2,76,66,261లు నగదుతో పాటు బంగారం 523 గ్రాములు, వెండి 7కెజిల 30 గ్రాములు, విదేశీకరెన్సీ 327 అమెరికన్ డాలర్లు, 35 ఆస్ట్రేలియన్ డాలర్లు, 10 ఇంగ్లాండ్ పౌండ్లు, 5 కెనడా డాలర్లు, 2 కువైట్ దీనార్లు, 25 యూరోలు, 5 సౌదీ రియాల్స్, 10 సింగపూర్ డాలర్లు, 98 కతార్ రియాల్స్ లభించినట్లు ఇఓ తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, 1టౌన్ పోలీస్, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

దుర్గమ్మవారికి జరుగుతున్న పంచహారతుల్లో భాగంగా గురువారం నుండి హారతులు నిర్వహిస్తుండగా జరిగే వేదస్వస్తితో పాటు జరుగుతున్న పురాణ శ్రవణంలో తెలుగు పద్యాలను వినిపించి భక్తులను ఆహ్లాదపరచారు. తెలుగు భక్తి వాగ్గేయకారులు అయిన పోతనామాత్యులవారు, నన్నయభారతం తదితర పద్యసంపుటిని ఇకపై పురాణశ్రవణంతో పాటు జరుగుతాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి శ్రీసుధ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎశ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులతో కలిసి రు.1లక్ష విరాళాన్ని గురువారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

30-8P□g7exHMNWJQE.qxd:30-8P□g7exHMNWJQE.qxd 01/01/01 10:02 AM Page 1



# బాలీవుడ్ నటి కాదంబరి జత్వాని వేధింపుల కేసులో ట్విస్ట్

## - విచారణాధికారిగా ఎసిపి స్రవంతీరాయ్ - గత ప్రభుత్వం తీగ లాగుతున్న అధికారులు

**విజయవాడ క్రైం,ఆగస్టు 29,ప్రభాతవార్త** బాలీవుడ్ నటి కాదంబరి జత్వాని వేధింపులపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీని వెనుక వైసిపి నేతలు ఉన్న విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో సదరు జత్వాని ఆమె కుటుంబ సభ్యులను వేధించిన ఘటనలపై విచారించడానికి గాను దర్యాప్తు అధికారిగా ఎసిపి స్రవంతీరాయ్‌ను నియామకం చేస్తూ విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సదరు నటి ముంబాయిలో ఒక ప్రముఖ వ్యాపారిపై అత్యాచారం కేసు పెట్టారు. దాంతో సదరు వ్యాపారి ఎపి లోని వైసిపి పెద్దలను ఆశ్రయించాడు. ఈ విషయంలో వైసిపి పెద్దలు కల్పించుకోవడంతో సదరు నటి ఆమె కుటుంబ సభ్యులపై ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దానిని ఆధారంగా చేసుకొని అప్పటి విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు పోలీసులువ ముంబాయిలో ఉన్న సదరు నటిని ఆమె కుటుంబ సభ్యులను అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై నగరానికి తీసుకొచ్చారు. వ్యాపారిపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చి పలు రకాలుగా వారిని హింసించారని వార్తలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైసిపి నాయకుల హింసలను భరించలేని సదరు నటి ఆమె కుటుంబ సభ్యులు రాజీకి ఒప్పుకున్నారు. అనంతర పరిణామాల నేపథ్యంలో ముంబాయిలో వ్యాపారిపై పెట్టిన కేసును వెనక్కు తీసుకోగా, ఇబ్రహీంపట్నంలో నటి ఆమె కుటుంబ సభ్యులపై పెట్టిన కేసును కూడ రాజీ చేసుకున్నారు. అయితే ఈ ఘటన గురించి రెండు రోజులుగా ప్రసార మాధ్యమాల్లో ప్రసారం కావడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టింది. ఈ కేసులో నిజానిజాలను నిగ్గు తేల్చేందుకు గాను ఎసిపి స్రవంతిరాయ్‌ను దర్యాప్తు అధికారిగా నియమిస్తూ సిటీ పోలీస్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎక్కడ తీగ లాగుతే డొంక కదులుతుందోనని వైసిపి శ్రేణులు ఆందోళన చెందుతున్నట్లు అభిజ్ఞవర్గాల భోగట్టా.



నటి కాదంబరి జత్వాని వేధింపుల కేసు విచారణాధికారి ఎసిపి స్రవంతీరాయ్



# కొత్తపేటలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు!

## - ఫ్యాన్సీ షాపులో రూ.1.71 లక్షల విలువైన నిషేధిత సిగరెట్లు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 29, ప్రభాతవార్త:** కొత్త పేటలోని ఒక ఫ్యాన్సీ షాపుపై గురువారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడి చేసి రూ.1.71 లక్షల విలువైన నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

కొత్తపేటలోని శ్రీ లహరి ఫ్యాన్సీ అండ్ జనరల్ షాపుపై గురువారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు, రెవెన్యూశాఖ, లీగల్ మెట్రోలజీ, కమర్షియల్ టాక్స్, పోలీసు అధికారులతో కలిపి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు షాపులో బ్రాండెడ్ కాని ఆరు కంపెనీల నిషేధిత సిగరెట్లు భారీగా గుర్తించారు. రూ.1,71,000 విలువైన 3,420 సిగరెట్ ప్యాకెట్ల ను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయాలు చేస్తున్న షాపు యజమాని, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. కొత్త పేటకు చెందిన గ్రంధి నాగ వెంకట సూర్యనారాయణ మూర్తి అమలాపురంకు చెందిన తాళ్లరేవు రాజు అనే వ్యక్తి నుంచి ఈ సిగరెట్లను కొనుగోలు చేసి తన షాపులో రిటైల్‌గా స్థానిక వ్యాపారులకు విక్రయిసు న్నాడని అధికారులు తెలిపారు. సదరు షాపులో సిగరెట్ ప్యాకెట్లపై చట్టబద్ధమైన వివరాలను ప్రకటించినందుకు లీగల్ మెట్రాలజీ అధికారులు కూడా రెండు కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లో నిషేధిత సిగరెట్లను నిల్వ చేసినా, అమ్మకాలు చేసినా సదరు దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ఎస్ఐ టి జగన్నాధరెడ్డి, కానిస్టేబుల్స్ వలీ, వీరబాబు, కిషోర్, తూనికలు కొలతల శాఖ అధికారి కుటుంబరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ కోర్టుకు నా సొంత ఖర్చులతోనే వచ్చా

## - ప్రముఖ దినపత్రిక పై పరువునష్టం కేసులో విశాఖ కోర్టుకు హాజరైన మంత్రి లోకేష్ - తదుపరి విచారణ అక్టోబర్ 18కి వాయిదా

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త** ప్రజా కోర్టులో ఎన్డీయే కూటమికి బ్రహ్మాండమైన తీర్పు వచ్చిందని ఇక విశాఖ జిల్లా కోర్టులోనే తీర్పు రావాల్సి ఉందని విద్య ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు ప్రముఖ దినపత్రిక పై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం గురువారం విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో మంత్రి హాజరయ్యారు. తదుపరి విచారణకు కోర్టు అక్టోబర్ 18కి వాయిదా వేసింది. చినబాబు చిరుతిండి..25లక్షలండి పేరుతో ప్రముఖ దినపత్రిక అసత్య కథనం ప్రచురించింది. దీంతో అవాస్తవాలతో తన ప్రతిష్టను ఉద్దేశపూర్వకంగా దిగజార్చారంటూ నారా లోకేష్ ఆ దినపత్రికపై 75లక్షలకు పరువు నష్టం దావా వేశారు. కోర్టు విచారణ అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే నాపై ప్రముఖ దినపత్రిక విశాఖ ఎడిషన్ లో అవాస్తవాలతో కూడిన కథనం ప్రచురించారు విశాఖ ఎయిర్ పోర్ట్‌లో తాను టీ ,కాఫీల కోసం రూ. 25లక్షలు ఖర్చుచేశానని రాశారు. పత్రికలో పెట్టుబడులు మొత్తం వైఎస్ కుటుంబానివే,ఢీల్లి లో ఉన్న వీక్లీ మేగజైన్ కూడా అసత్యాలతో కూడిన కథనం ప్రచురించింది. దీనిపై ఆధారాలతో సహా ఇరువురికి లీగల్ నోటీసులు పంపించడం జరిగింది. బిల్లులు జనరేట్ అయిన 26రోజుల్లో నేను ఒకే ఒక్క రోజు విశాఖలో ఉన్నానని స్పష్టంగా చెప్పడం జరిగింది. వీక్లీ మేగజైన్ తన తప్పుడు కథనంపై రిజాయండర్ వేశారు. క్షమించమని కోరారు. విశాఖ దినపత్రిక మాత్రం ఒప్పుకోలేదు. దీంతో రూ.75లక్షలకు ఆ పత్రికపై పరువునష్టం దావా వేశాను. టీడీపీకి అధికారం కొత్త కాదు ప్రజాధనం దుర్వినియోగం చేయవద్దని మా నాయకుడు చంద్రబాబునాయుడు పదే పదే చెబుతారు అని అన్నారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కూడా నా సొంత వాహనాలనే వినియోగించాను. వాటర్ టీ ఖర్చుకు కూడా నేను డబ్బులు చెలి ంచాను. ఇప్పుడు మంత్రి అయిన తర్వాత ఈ రోజు నా సొంత వాహనంలోనే వచ్చాను. డీజిల్ ఖర్చు కూడా నా జేబు నుంచే చెల్లిస్తున్నాను విమానానికి కూడా నా సోంత డబ్బులే ఖర్చు పెట్టాను. ఒక కప్పు కాఫీ తాగను ఒక బాటిల్ నీళ్ల కూడా ప్రభుత్వం నుంచి ఏనాడూ తీసుకోలేదు. నా తల్లిదండ్రులు నాకు నేర్పిన విలువలు అవి. బుధవారం రాత్రి కూడా విశాఖ పార్టీ కారా ్యలయంలో నా సొంత బసు ్సలోనే నిద్రించాను జగన్‌రెడ్డి మాదిరగా ఫైవ్ స్టార్ హోటళ్ల మేం వినియోగించం సిగ్గులేకుండా ఇప్పుడు కూడా ప్రముఖ దినపత్రిక తరపున వచ్చిన న్యాయవాదులు వాదనలు వినిపించడం చాలా బాధాకరం చిన్నబాబు చిరుతిండి రూ.25లక్షలంటూ కథనంలో నా పేరు ప్రస్తావించారు. సొంత బాబాయిని జగనే లేపేసి నారా సుర రక్తచరిత్ర అంటూ వారి పత్రికలో అసత్య కథనం ప్రచురించారు. దీనికి ఫుల్ స్టాప్ పడాలనే డిఫమేషన్ సూట్ వేశాను. జగన్‌రెడ్డిలాగా నాకు ప్రజాధనం లూటీ చేయడం రాదు దాదాపు రూ.700కోట్లు ఖర్చు పెట్టి రుషికొండలో విలాసవంతమైన ప్యాలెస్ పెట్టారు. సర్వే రాళ్ళపై జగన్మోహన్‌రెడ్డి బొమ్మ కోసం సుమారు రూ.900కోట్లు దుర్వినియోగం చేశారు. అడ్డగోలుగా ప్రజాధనాన్ని లూటీ చేశారు. ఖర్చు నాడు నేడు ఎప్పుడూ ఆ విధంగా తెలుగుదేశం పార్టీత చేయదు. క్రమశిక్షణతో మేం మొదటి నుంచి పనిచేస్తున్నాం ప్రజల కోసం కష్టపడతాం అని అన్నారు.



# రేవంత్‌రెడ్డి.. పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబడ్దార్



ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట బోయిన్‌చెరువు చుట్టూ ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

**60 గజాల్లో ఇల్లు కట్టుకున్న వారి జోలికొస్తే ఊరుకునేది లేదు**

**హస్మత్‌పేట బోయిన్‌చెరువు పరిసరాలను పరిశీలించిన ఎంపి ఈటల**

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 29, ప్రభాతవార్త:** పేదల ఇళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అంటూ ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని హస్మత్‌పేట బోయిన్‌చెరువు చుట్టూ ఉన్న పేదలకు నోటీసులు ఇవ్వడంతో వారి దగ్గరకు వచ్చిన

ఎంపి ఈటల రాజేందర్ వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భయపడవద్దంటూ భరోసా ఇచ్చారు. పేదలకు నోటీసులు ఇవ్వడం ఏంది. అరవై గజాల్లో ఇళ్లు కట్టుకున్న వారి జోలికివస్తే ఖబడ్దార్ అంటూ ఈటల ఘాటుగా హెచ్చరించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి వారికి ఒక్క ఎన్ కన్వెన్షన్ మాత్రమే కనిపిస్తుంది. ఈ పేదలకు ఎందుకు నోటీసులు ఇచ్చినట్లు.. ఈ పేదలు మేధావులకు కనిపించడం లేదా, సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేసేవారు ఈ పేదలను కూడా చూయించండి అంటూ ఆయన ప్రశ్నించారు. ఇక్కడ పేదలు 1982లో ఇళ్లు కట్టుకున్నారని, 125 మంది పేదలకు నోటీసులు ఇచ్చారని అన్నారు. అల్వాల్ చెరువు దగ్గర ఉన్న 120 మందికి కడు పేదరికంలో ఉండి 40, 45 యేళ్లుగా ఇక్కడే పనిచేసి 60, 70 గజాల్లో భూములు కొను క్కొని ఇల్లు కట్టుకుని నివసిస్తున్నారని అన్నారు.

ఏ పార్టీ కానీ ఏ నాయకుడు కానీ చెరువులు ఉండాలని, చెరువుల్లో నిండుగా నీళ్లు ఉండాలని, భూగర్భ జలాలు పెరగాలని, మంచి ఎకలాజికల్ బ్యాలెన్స్ ఉండాలని కోరుకుంటారని, కానీ సిఎం రేవంత్‌రెడ్డి ఇవ్వాళే రాష్ట్రం ఏర్పడినట్లు, తానే మొట్టమొదటి ముఖ్యమంత్రి అయినట్లుగా వారు చేస్తున్న పనులు చూస్తుంటే తనకు బాధనిపిస్తుం దన్నారు. రాష్ట్రాన్ని 17 సంవత్సరాలు టీడీపీ పాలించిందన్నారు. పది సంవత్సరాలు టీఆర్ఎస్ పాలించిందన్నారు. కానీ 40సంవత్సరాలకు పైగా పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు.

అంతకు ముందు ఉన్న ముఖ్యమంత్రులు,అధికారులు వీటిన్నింటిపైనా రిపోర్టులు తీసుకొచ్చి పేదలకు విఘాతం కలగని పద్దతిలో చెరువులకు కట్టలు పోసి చెరువు నుంచి నీరు బయటకు వెళ్లే మార్గాల నుంచి నీటిని కాపాడారన్నారు. పెద్దోళ్లకు చెందిన ఒకటో రెండో కొట్టి వందల మంది పేదలకు నోటీసులు ఇవ్వడం బాధాకరమైన విషయమ న్నారు.

హైడ్రా పేరుతో మీరు ఏం చేస్తున్నారో తెలియదు. పేదోళ్ల జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదంటూ ఈటల హెచ్చరించారు.

నోటీసులు ఎందుకు పంపారో చెప్పాలన్నారు. పేదల భూములు గుంజుకున్నా, ఇబ్బంది కలిగించినా కన్నీళ్లు తెప్పించినా దానికి తాను వ్యతిరేకం అని అన్నారు.

# ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ వర్సిటీ



ధ్యాన్‌చంద్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క

**ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాలు**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29, ప్రభాతవార్త:** విశ్వ క్రీడావేదిక ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు పథకాలు సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్ ్స యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను గురువారం గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర పంచయతీ రాజ్ శాఖ మంత్రి డి.సీతక్కతో కలిసి మంత్రి శ్రీధర్‌రాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాకీ స్టేడియంలో గల మేజర్ ద్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం ద్యాన్‌చంద్ స్మారక హాకీ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన తెలంగాణ క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్ తదితరులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో మార్పును తీసుకువస్తుందన్నారు.

గత పది సంవత్స రాలుగా తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యం లేకుండా పోయిందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం మరోసారి క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఉత్తమంగా రాణించే క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడాకారులు నిఖత్ జరీన్, క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌లను రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్ ఉద్యోగాలతో సత్కరించడంతో పాటు ప్రోత్సాహకాలను అందజేసిందని తెలిపారు. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేత ృత్యంలో ప్రతే ్యకంగా తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సౌత్ కొరియాలో పర్యటించి అక్కడి శిక్షణా విశేషాలు, సదుపాయాలను పరిశీలించామని, తెలంగాణ రాష్ట్రంలో సైతం అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. క్రీడాకారులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం క ృషి చేయాలని, తమ వెంట రాష్ట్ర ప్రభుత్వం ఉందనే నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహిత ముఖేష్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్, మధుసూధన్‌రెడ్డి, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాలచారి, సాట్స్ చైర్మన్ శివసేనరెడ్డి, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్, అధికారులు వాణిప్రసాద్‌లతో పాటు హాకీ క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ భేటీ

## ఎంపి ల్యాడ్స్ నుంచి రూ. 25 లక్షలు కేటాయించిన ఎంపి

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 29, ప్రభాతవార్త:** హైడ్రా కమిషనర్ రంగ నాథ్‌ను ఎంపి అనిల్ కుమార్‌యాదవ్ గురు వారం బుద్ధభవన్‌లో కలి సారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్‌యాదవ్ ఎంపీ ల్యాడ్స్ నుంచి 25లక్షల రూపాయలను హైడ్రాకు కేటయిస్తూ లేఖను కమిషనర్ రంగ నాథ్‌కు అందజేసారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ హైడ్రా పనితీరు ఎంతో బావుం దని హర్షం వ్యక్తం చేసారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను కబ్జాల నుంచి కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా ఏర్పాటు చేసారన్నారు. హైడ్రాకు కమిషనర్ గా మంచి అధికారి రంగనాథ్‌ను నియమించడాన్ని స్వాగతిస్తున్నానని అనిల్ కుమార్‌యాదవ్ అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆర్ హైదరాబాద్ నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతాం అన్నారు కానీ హైదరాబాద్‌లోని అన్ని చెరువులు కబ్జాలకు గురయ్యా యన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కబ్జా కాకుండా కేసీఆర్ కాపాడలేక పోయారని అనిల్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్ తరాల గురించి ఆలోచించి హైదరాబాద్ అద్భుతమైన నగరంగా ఉండాలని కీలక నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేసారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టిన విషయాన్ని అనిల్‌కుమార్ యాదవ్ ఈ సందర్భంగా గుర్తు చేసారు.



బుద్ధభవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నిధుల లేఖను అందజేస్తున్న ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్

# కన్హా ప్రపంచ శాంతికి సోపానం

## హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ దాజీ సేవలు అభినందనీయం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**నందిగామ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మానవాళి మనుగడ కోసం ప్రపంచ శాంతి కోసం హార్ట్ ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ దాజీ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క అన్నారు. గురువారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఉన్న కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో ఇంటి గ్రేటెడ్ ట్రీట్‌మెంట్ కేంద్రాన్ని ఆయన ప్రారం భించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారికి యోగ కే ంద్రం ద్వారా మాన సిక ప్రశాంతతను అందించడం తెంగాణకే తల మానికమన్నారు. అంతేకాకుండా విద్యా ర్థులకు మంచి విద్య బోధన యువతను ప్రోత్సహించ డానికి క్రీడా ఎ ా ై దా ా న ా ల ు వ్యవసాయంలో ఆధునిక మెలుకువలపై ప్రదర్శన సంపూర్ణ ఆరోగ్యం కోసం అన్ని రకాల రోగాలను నయం చేసే విధంగా ఇంటిగ్రేటెడ్ ట్రీట్‌మెంట్ ఒకే చోట లభించే అదృ ష్టం దొరకడం ఈ ప్రాంత ప్రజలకు వరమన్నారు. ప్రపంచ శాంతి కోసం మానవ మనుగడ కోసం మనమందరం భాగస్వా మ్యం అవుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మధు ఆర్ట్ ఫుల్ నెస్ ఇన్‌చార్జి డాక్టర్ అనిత వైద్య బృందం ఆచారి సాత్విక్ ఇక్తా ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం ప్రియాంక మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ నాయకులు బాబర్ అలీఖాన్ జంగా నరసింహులు యాదవ్ కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్ చంద్రపాల్‌రెడ్డి పసుల బుచ్చయ్య సూక్య నాయక్ బుగ్గ నరసింహులు బుగ్గ శ్రవణ్ మంకాల శ్రీశైలం బుయ్యని వీరేందర్ గౌడ్ గుండాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




కన్హా శాంతి వనంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

# త్వరలో రాష్ట్రానికి కొత్త రవాణా పాలసీ

## ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో అధికారుల అధ్యయనం

**ఆదాయ మార్గాలు, వినియోగదారులకు సేవలపై నివేదిక**

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం పలు రాష్ట్రాలలో పర్యటించింది. ముందుగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలో బృందాలు పర్యటించింది. రెండు రోజుల క్రితం తమిళనాడులో రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారుల బృందం బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను రెండు రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో భేటీ అయ్యారు. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయింటెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై తమిళనాడులో అమలవుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, మంగళవారం ఆ రాష్ట్రంలో ఆర్టీవో కార్యాలయాల నిర్వహణ, పనితీరును పరిశీలించింది. కాగా, తెలంగాణ అధికారుల బృందం అధ్యయనానికి వీలుగా తమిళనాడు జేటీసీ సురేశ్, ఆర్టీవో సంపత్ కుమార్, ఎంవీఐ కార్తీక్‌లను ఆ రాష్ట్ర రవాణా శాఖ నియమించింది. ఇతర రాష్ట్రాలలో రవాణా శాఖ పనితీరు, ఆదాయ మార్గాలపై అధ్యయనం చేసిన మేరకు తమిళనాడులో రవాణా శాఖ వినియోగదారులకు సేవలపరంగా అలాగే, ఆదాయం పరంగానూ ముందు వరుసలో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ వాహన్ పోర్టల్‌లో చేరే అంశంపై కూడా అధ్యయనం చేసిన బృందం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఈ అంశాన్ని కూడా పొందుపరచినట్లు సమాచారం.

# నిరుద్యోగ కళాకారులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం

## టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ ఉపాధికల్పనకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిపిసిసి సాంస్కృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలోని కళాకారులను రెచ్చగొట్టే పద్దతి టిఆర్ఎస్ మానుకోవాలని హితవు చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి కళాకారులకు మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ అని ఆయన ఆరోపించారు. నిజమైన ఉద్యమకారులకు కాకుండా వారి వెంట తిరిగిన వారికి ఉపాధి కల్పించారని ఆవేదన చెందారు. మోసపూరిత పాలన వద్దని బిఆర్ఎస్‌ను పాతిపెట్టారని ఆయన తెలిపారు. ఇందిరమ్మరాజ్యం ప్రజపాలన తెచ్చుకోవడంతో ఇప్పుడు అందెశ్రీని గౌరవించుకున్నామని గద్దరన్న జయంతిని అధికారికంగా జరిపామని రఘు గుర్తుచేశారు. గద్దరన్న పేరుతో సినిమా అవార్డు ఇచ్చారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కళాకారులకు ఎంతో గౌరవం ఇస్తున్నారని కళాకారులు తప్పుదోవలో వెళ్ళి ఉద్యమాలు చేయవద్దని ఆయన కోరారు. ఉద్యమాలు వద్దు ఉద్యోగాలు ముద్దుఅని ఆయన తెలిపారు.

# బిజెపి మహిళా నేత కంగనారనౌత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభాపక్షనేత రాహుల్‌గాంధీపై ఎంపీ, బీజేపీ నేత కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కంగనాపై ఫిర్యాదు చేశారు. తక్షణమే రాహుల్ గాంధీకి కంగనా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమె పాపులారిటీ కావటం కోసమే రాహుల్ పై వ్యాఖ్యలు చేశారని, కంగనా ఏదైనా పార్లమెంటులో మాట్లాడాలని సూచించారు. ఆమె రాహుల్‌తో పాటు బడుగు, బలహీన వర్గాల ప్రజలందరినీ అవమానించారని మండిపడ్డారు.

30-8pg10exHMNWJQEVT.qxd:30-8pg10exHMNWJQEVT.qxd 01/01/01 9:05 AM Page 1



## ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ టోర్నీలో.. తొలి రౌండ్‌లోనే భారత్ షట్లర్ల ఓటమి

**ఢిల్లీ:** కొరియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భాతర్ షట్లర్ల పోరాటం ముగిసింది. బరిలోకి దిగిన యువ షట్లర్లు అస్మిత చాలిహా, మాళవిక, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలయ్యారు. సియోల్‌లో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 53వ ర్యాంకర్ భారత్‌కు చెందిన అష్మిత 8-21, 23-21తో 17 ర్యాంకర్ థాయ్‌లాండ్‌కు చెందిన పోన్‌పానీ చొచువాంగ్ చేతిలో ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్‌లో ప్రపంచ 41వ ర్యాంకర్ భారత్ షట్లర్ మాళవిక 21-18, 15-21, 17-21తో ప్రపంచ 18వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన లిన్ హోజ్‌మార్క్ చేతిలో పరాజయం చెందింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం అయుశ్ రాజ్ గుప్తా-శ్రుతి 7-21, 12-21తో కొరియాకు చెందిన కోసంగ్ హ్యాన్-ఇయోమ్ హ్యువోన్ జోడీ చేతిలో ఓడింది.

## టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకిగ్స్ టాప్ 10లో.. భారత్ నుండి 3 స్టార్ ప్లేయర్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బ్యాటింగ్ ర్యాకింగ్స్ విడుదలయ్యాయి. టాప్-10లో భారత్ నుండి ముగ్గురు స్టార్ ఆటగాళ్లకు స్థానం దక్కింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గతంలో ఉన్న దాని కంటే ఒక స్థానం తగ్గి 751 రేటింగ్ పాయింట్లతో 6వ ర్యాంక్‌కు పడిపోయాడు. ఇక యశస్వి జైస్వాల్ గతం కంటే ఒక స్థానం మెరుగుపరచుకుని 740 రేటింగ్ పాయింట్లతో 7వ ర్యాంక్‌లోకి ఎగబాకాడు. కాగా విరాట్ కోహ్లి రెండు స్థానాలు పురోగతి సాధించి 737 రేటింగ్ పాయింట్లతో తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకోగా, న్యూజిలాంట్‌కు చెందిన విలియమ్సన్ 859 రేటింగ్ పాయింట్లతో రెండో ర్యాంక్‌లోను, న్యూజిలాండ్‌కు చెందిన మిచెల్ 768 రేటింగ్ పాయింట్లతో 3వ ర్యాంక్‌లో ఉన్నాడు. కాగా ఇంగ్లండ్‌కు చెందిన మ్యారీ బ్రూక్ 3 స్థానాలు ఎగబాకి 4వ ర్యాంక్‌ను అందుకున్నాడు. పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ అజమ్ 6 స్థానాలు పడిపోయి 9వ ర్యాంక్‌లోకి దిగిపోయాడు. టెస్టు బౌలింగ్ ర్యాకింగ్స్‌లో భారత్ స్పిన్నర్ అశివన్ 870 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన హాజల్ వుడ్, భారత్‌కు చెందిన బుమ్రా ఇరువురూ 847 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు.

## మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో.. బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో దక్కని ఊరట

ఢిల్లీ: రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట దక్క లేదు. అతనిపై నమోదు అయిన కేసును కొట్టివేసేందుకు కోర్టు నిరాకరించింది. ఆరుగురు మహిళా రెజర్లు బ్రిజ్‌పై లైంగిక వేధింపుల ఫిర్యాదుపై కోర్టులో గురువారం విచారణ జరిగింది. కేసును ఎందుకు కొట్టి వేయాలన్న అంశంపై షార్ట్ నోట్ ఇవ్వాలని సింగ్ తరపున లాయర్‌ను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. కాగా మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించినట్లు బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణల నేపధ్యంలో కేసులు ఉన్నాయి. ఈ కేసులను సవాల్‌చేస్తూ ఆయనకోర్టును ఆశ్రయించారు. దీనిపై జరిగిన విచారణలో బ్రిజ్‌పై నమోదుఅయిన కేసును కొట్టివేయలేమని ఢిల్లీ హైకోర్టు జస్టిస్ నీనాబన్సల్ కృష్ణ స్పష్టం చేశారు.

## పారాలింపిక్స్‌లో తొలి రోజే భారత్‌కు నిరాశ

**ఢిల్లీ:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్ తొలి రోజునే భారత్‌కు నిరాశ ఎదురైంది. బ్యాడ్మింటన్, తైక్వాండోలో భారత్ స్టార్లు ఓటమి పాలయ్యారు. తైక్వాండోలో పతకం గెలుస్తుందనుకున్న అరుణ తన్వర్ గాయంతో వెనుదిరిగింది. మహిళల 44-45 కిలోల విభాగంలో పోటీ పడిన అరుణ 16వ రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన తైక్వాండో 16వ రౌండ్‌లో అరుణ అత్యుత్తమ ఆటను కనపరచ లేకపోయింది. టర్కీకి చెందిన సురిచన్ ఎకిన్‌స్కీ చేతిలో ఆమె 0-19తో ఘోరంగా ఓటమి పాలైంది. 5 నిముషాల పాటు సాగిన రౌండ్‌లో అరుణ తన ప్రత్యర్థికి ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. ఇదేఅదనుగా డిఫెన్స్‌లో అరుణబలహీనతను సొమ్ముచేసుకున్న సురిచన్‌తొమ్మిది సార్లు బాది కిక్స్‌తో కీలక పాయింట్లు సాధించింది. ఇక పారా షట్లర్ మన్‌దీప్ కౌర్ బాడ్మింటన్ తొలి రౌండ్‌లోనే చేతులెత్తేసింది. ఎన్నో అంచనాలతో పారిస్ వచ్చిన మన్‌దీప్ కౌర్ రెండో సీడ్, నైజీరియా ప్లేయర్ మరియమ్ ఎనియోల బొలాజీ చేతిలో ఓడింది. తొలి సెట్‌ను 8-21 భారీ తేడాతో చేజార్చుకున్న మన్‌దీప్, రెండో సెట్‌లో అసమానంగా పోరాడింది. కానీ వరల్డ్ నెంబర్ 2 బొలాజీ ధాటికి నిలువలేక చివరకు 8-21, 14-21తో మన్‌దీప్ పోరాడి ఓటమి చెందింది.

# వరల్డ్ కప్‌లో రాయల్ ఛాలెంజర్స్

## మహిళా టీమ్‌లో ఐదుగురికి ఛాన్స్

## టి20 టీమిండియాలో యువ సెన్సేషన్




**ఢిల్లీ:** గత కొంత కాలంగా అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న భారత్ మహిళల క్రికెట్ జట్టు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నీల్లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతోంది. మెగా టోర్నీల్లో మంచి ఆరంభాలు లభించినా, చివరి దశకు వచ్చే సరికి ఒత్తిడిని తట్టులోక రిక్తహస్తాలతో వెనుదిరుగుతోంది. ఆ అడ్డంకిని అధిగమించి ముందడుగు వేసి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించేందుకు భారత్ మహిళా జట్టును ప్రక్షాళన చేసి మరింత పటిష్ఠంగా తీర్చి దిద్దేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే అక్టోబరు 3 నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్-2024లో పాల్గొన్న భారత్ జట్టును ఎంపిక చేసింది. ఈ టీమ్‌లో మరోసారి హర్మన్‌న్ ప్రీత్ కౌర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ భారత్ మహిళా జట్టు ఎంపికలో సెలక్టర్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకే అత్యధి ప్రాధాన్యత కల్పించారు. ఈ ఫ్రాంచైజీలోని 5 గురు ఆటగాళ్లను టీ 20 ప్రపంచ కప్‌కు ఎంపిక చేయడం విశేషం. ఈ టీమ్‌లో వైస్ కెప్టెన్‌గా ఎంపికైన స్మృతి మంధాన మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. బ్యాటింగ్‌లో మంధాన 449 పరుగులు చేసింది. ఇందులో 2 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి. ఆమె కెప్టెన్సీలో రాయల్ ఛాలెంజర్స్ మహిళల ప్రీమియర్ లీగ్ టైటిట్‌ను గెలుచుకుంది. ఇప్పుడు ప్రపంచ కప్‌లో తన సత్తా చూపించేందుకు స్మృతి సిద్ధమైంది. అలాగే వరల్డ్ కప్‌కు వికెట్ కీపర్‌గా ఎంపిక చేసిన రిచా ఘోష్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడుతోంది.

ఉమెన్ ప్రీమియర్ లీగ్-2024లో రాయల్ ఛాలెంజర్స్ జట్టులో ఆమె పలు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడింది. రిచా ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో ఆమె 395 పరుగులు చేసింది.

మరో రాయల్ ఛాలెంజర్స్ ప్లేయర్ శ్రేయాంక పాటిల్ ప్రపంచ కప్ టీమ్‌లోకి తీసుకున్నారు. శ్రేయాంక అద్భుతమైన బౌలర్‌గా పేరుంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది.

ఇందులో బౌలింగ్ చేస్తూ 19 వికెట్లు పడగొట్టింది. రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆడుతున్న ఇంకో ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ కూడా టీ20 వరల్డ్ కప్‌లో స్థానం దక్కించుకుంది. ఇప్పటి వరకూ ఈ ఫ్రాంచైజీ తరపున 16 మ్యాచ్‌ల్లో పాల్గొంది. తన బౌలింగ్‌లో రేణుక 3 వికెట్లు పడగొట్టింది. ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆశా శోభన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు నుండి ఆడుతోంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆశా బౌలింగ్‌లో 17 వికెట్లు పడగొట్టింది. ఇప్పుడు ఆమెను టీ20 ప్రపంచ కప్ కోసం భారత్ మహిళల జట్టులో ఎంపిక చేశారు.

# బుచ్చిబాబు టోర్నీలో నిరాశపరచిన భారత్ స్టార్స్



## తొలి ఇన్నింగ్స్‌లో 141 పరుగులకే ముంబై పరిమితం

**ఢిల్లీ:** బుచ్చిబాబు టోర్నీలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ తీవ్ర నిరాశపరిచారు. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహించిన ఈ ఇద్దరు బ్యాటర్లు తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ముంబై ఇన్నింగ్స్‌లో 3 బంతుల్లో 2 పరుగులు చేసి ఘోరంగా వైఫల్యం చెందిన శ్రేయస్ తమిళనాడు బౌలర్ సాయి కిశోర్ చేతిలో ఔట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ 38 బంతుల్లో 3 ఫక్షర్లు, ఒక సిక్సర్ సాయంతో 30 పరుగులు చేసి అజిత్ రామ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఫలితంగా ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. దివ్యాన్ష్ సక్సేనా 61 పరుగులతో హాఫ్ సెంచరీతో రాణించి నాటౌట్‌గా నిలవగా, మిగిలిన బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకు ముందు తమిళనాడు 117.3 ఓవర్లలో 379 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రదోష్ 65 పరుగులు, ఇంద్రజిత్ 61 పరుగులు, భూపతి 82 పరుగులు చేయగా, ముంబై బౌలర్ హిమాన్షు 81 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. కాగా బుచ్చిబాబు టోర్నీలో సత్తా చాటి బంగ్లాదేశ్ సిరీస్‌కు ముందు భారత్ సెలక్టర్లను ఆకర్షించాలని శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ అనుకున్నారు. అయితే వారి ఆశలు అడియాశలయ్యాయి. సాయి కిషోర్, అజిత్ రామ్ వారి ఆశలపై నీళ్లు చల్లారు. వీరిద్దరూ మిగిలిన టీమిండియా ఆటగాళ్లతో కలిసి సెప్టెంబరు నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ టోర్నీలో రాణిస్తే బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు టీమిండియాలో చోటు దక్కడం దాదాపుగా ఖయమనే చెప్పాలి. అయితేఈ టోర్నీలో సత్తా చాటడం అంత ఈజీ కాదు. జాతీయ జట్టుకు ఆడిన ఆటగాళ్లు అంతా ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. దీంతో ఇక్కడ పరుగులు సాధించడం కష్టమవుతుంది. వచ్చే నాలుగు నెలల్లో భారత్ 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుండటంతో శ్రేయస్, సూర్యకుమార్ లాంటి చాలా మంది క్రికెటర్లు రెడ్ బాల్ క్రికెట్‌పై దృష్టి పెట్టారు. టీమిండియా చోటే లక్ష్యంగా వీరంతా పావులు కదుపుతుండటం గమనార్హం.

# అంబానీని దాటేసిన అదానీ

## హురూన్ జాబితాలో నంబర్‌వన్ స్థానంలో గౌతమ్ అదానీ



**ముంబయి, ఆగస్టు 29:** ఆదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదాని భారత అపరకుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీని దాటేసి తొలిస్థానం దక్కించుకున్నారు. ఈ మేరకు హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్‌ను వెలువరించింది. గత ఐదేళ్లుగా దేశంలో బిలియనీర్లు పెరుగుతున్నారని నివేదిక పేర్కొంది. దేశంలో మొత్తం 334 మంది బిలియనీర్లు ఉన్నారని, ఏడాదిలో 29శాతం పెరుగుదల నమోదయిందని తెలిపింది. అదే సమయంలో చైనాలో వీరి సంఖ్య 25శాతం మేర తగ్గిందని పేర్కొంది. జులై 31నాటి గణాంకాలను ఆధారంగాచేసుకుని ఈ నివేదికను రూపొందించింది. హురూన్ ఇండియా వెల్లడించిన జాబితాలో 11.61 లక్షలకోట్ల సంపదతో ఆదాని అగ్రస్థానంలో నిలిచారు. గత ఏడాదిలో ఆయన సంపద ఏకంగా 95శాతంపెరిగినట్లు తేలింది. రూ.10.14 లక్షలకోట్లతో అంబాని రెండోస్థానంలో నిలిచారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివనాడార్ ఆయన కుటుంబం రూ.3.14 లక్షలకోట్లతో మూడోస్థానంలోఏ నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత సైరస్ పూనావాలా సన్‌ఫార్మా అధినేత దిలీప్ సంఘ్వీ నాలుగైదు స్థానాలు దక్కించుకున్నారు. కుమార మంగళం బిర్లా, గోపిచంద్‌హిందూజా, రాధాకృష్ణ దమాని, అజీమ్‌ప్రేమ్‌జీ, నీరజ్ బజాజ్ టాప్‌పది జాబితాల్లో నిలిచారు. బాలివుడ్ నటుడు షారూక్‌ఖాన్ 7300 కోట్లతో ఈజాబితాలో చేరారు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వాటాలు, సొంత ప్రొడక్షన్ రెడ్‌చిల్లీస్‌తో కీలకభూమిక పోషించాయని నివేదిక తెలిపింది. సినీప్రముఖల విషయంలో జుహీ చావ్లా హృతి క్రోషన్ అమితాబ్ కరణ్‌జోహార్ టాప్-5లో నిలిచారు. 21 ఏళ్లకైవల్య వోహ్రా అతిపిన్న వయసులో బిలియనీర్ హోదాతో జాబితాలోనిలిచాడు. మరో సహ వనయవస్థాపకుడు అదిత్‌పలిచా 22 ఏళ్లకే హురూన్‌జాబితాలో నిలిచారు.

వాణిజ్యం



# స్వల్ప లాభాలతోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఆగస్టు 29:** ఈక్విటీ మార్కెట్లు వారాంతానికి వచ్చేసరికి స్వల్పలాభాలతోనే ముగిసాయి. ట్రేడింగ్ అనిశ్చితంగా సాగింది. ఆగస్టునెల ఎఫ్‌అండ్ఓ సిరీస్ కాలపరిమితి ముగింపు కూడా మార్కెట్లపై ప్రభావంచూపింది. నిఫ్టీ 25,150 మార్క్‌వద్ద స్థిరపడగా చివరి నిమిషంలో 24,998.50 వద్ద ముగిసాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్‌ఎంసిజి, ఆటో షేర్లు దూకుడుగా సాగితే మెటల్ ఫార్మా, మీడియా స్టాక్స్‌మాత్రం క్షీణించాయి. ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగి 82,134.61 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 99.60 పాయింట్లు పెరిగి 25,151.95 పాయింట్లు వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ నిఫ్టీలు ఇంట్రాడేలో ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి వెళ్లాయి. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.27శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.72శాతం క్షీణించింది. మారెనకట్లపరంగా బిఎస్ఇలో 1435 షేర్లు పెరిగాయి. 2510 షేర్లు క్షీణించాయి. 102 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక ఐపిఓలపరంగాచూస్తే ఎకోస్ ఇండియా కంపెనీకి 10,59,37,172 బిడ్లు దాఖలయ్యాయి. 8.41 రెట్లు అధికంగా కొనుగోళ్లు జరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ప్రీమియర్ ఎనర్జీస్ షేర్లుకూడా 2,83,98,21,798 బిడ్లు దాఖలయ్యాయి. ఊహించినదానికంటే63.61 రెట్లు దాఖలు కావడంతో కంపెనీకి రెట్టింపు రాబడులు వచ్చే అవకాశం ఉంది. ఇక నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్‌సూచీ 0.94శాతం, పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌షేర్లు 1.43శాతంగా ఉన్నాయి. టిసిఎస్ కంపెనీ షేర్లు 0.10శాతం దిగజారాయి. ప్రాక్టర్ అండ్‌గ్యాంబుల్ హైజీన్ అండ్ హెల్త్‌కేర్ సంస్థలు 2.42శాతం క్షీణించాయి. కంపెని నికరలాభాలు 81.06 కోట్లుగా నమోదుకావడమే ఇందుకు కీలకం. ఇక పేటిఎం షేర్లు 3.08శాతం ర్యాలీ తీసాయి. జిల్లెట్ ఇండియా కూడా 0.24శాతంపెరిగింది. కంపెనీ నికరలాభం 115.97 కోట్లుగా అంచనావేసింది. అలాగే సొనాటా సాఫ్ట్‌వేర్ కూడా 5.61శాతం పెరిగాయి. ఇక యూరోపియన్ మార్కెట్లపరంగా లాభాల్లోనే నడిచాయి. ఎన్విడా ఆర్థికఫలితాలు ఊతం ఇచ్చాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా నడిచాయి. ఇన్వెస్టర్లు అమెరికా నిరుద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ గణాంకాలపై ఎక్కువ దృష్టిపెట్టారు. జర్మనీ, స్పెయిన్‌లలో కూడా ద్రవ్యోల్బణ గణాంకాలుపైనే దృష్టిపెంచారు. అలాగే ఫెడ్ రిజర్వు కూడా చెప్పుకోదగిన విధంగా రేట్ కట్ ఉండవచ్చున్న అంచనాలు ఇన్వెస్టర్లను అప్రమత్తంగా వ్యవహరించేటట్లుచేసాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 244 పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1.12శాతం క్షీణించగా ఎస్‌అండ్‌పి 500 , డౌజోన్స్ పారిశ్రామిక సగటు కూడా స్వల్ప నష్టాల్లోనే ముగిసాయి. ఎన్విడియాస్ కంపెనీల షేర్లు8.5శాతం క్షీణించాయి. ఇదే ప్రభావం అన్ని మార్కెట్లపైనా చూపించింది.



## లక్షకోట్ల డాలర్ల టర్నోవర్ దాటేసిన వారెన్ బఫెట్

**వాషింగ్టన్, ఆగస్టు 29:** బిలియనీర్ వారెన్ బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే కంపెనీ రికార్డు సృష్టించింది. ఈ సంస్థమార్కెట్ విలువ బుధవారం ఒక లక్షకోట్ల డాలర్లను దాటేసింది. అమెరికాలో ఈమార్క్‌ను ఇప్పటివరకూ కేవలం టెక్ జెయింట్‌లు మాత్రమే దాటాయి. తాజాగా తొలిసారి ఒక ఇన్వెస్ట్‌మెంట్‌కంపెనీ ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. బుధవారం న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజిలో షేరుధర 3.96 డాలర్లుపెరిగి 464.59 డాలర్లకుచేరింది. అమెరికాలో ఇప్పటికే ట్రిలియన్‌డాలర్లు దాటిన కంపెనీల జాబితాలో యాపిల్, ఎన్‌వీడియా, మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్ మెటా వంటి టెక్ దిగ్గజాలున్నాయి. ఈ ఏడాది బెర్క్‌షైర్ హాత్‌వేలో వేగంగా వృద్ధిచెందింది. 2024లోనే 30శాతానికి షేరు విలువలు పెరిగాయి. ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ సంస్థను వృద్ధిచేయడంలో కొన్ని దశాబ్దాలు శ్రమించాడు. తొలుత వస్త్రతయారీ పరిశ్రమగా ప్రారంభించి విభిన్నరంగాల్లోకి విస్తరించింది. 1965నుంచి ఏటా 20శాతం వృద్ధినమోదుచేసింది. ఎఉస్‌అండ్‌పి 500 రాబడితో పోలిస్తే ఈ సంస్థ రాబడి రెట్టింపు ఉంటుందని మార్కెట్ వర్గాలు చెపుతున్నాయి. సంస్థ నగదు నిల్వలు కూడా రెండో ద్వైమాసికానికి 276 బిలియన్ డాలర్లుగా ఉంది. యాపిల్‌లో స్టాక్‌ను విక్రయించడంవల్ల ఈ ఏడాది పెద్దమొత్తంలో నగదు రిజర్వులు సమకూర్చుకుంది.


## జియో క్లౌడ్‌స్టోరేజి సేవలు షురూ

## వెల్‌కమ్ ఆఫర్ 100 జిబి ఫ్రీ




**ముంబయి, ఆగస్టు 29:** జియో యూజర్లకు రిలయన్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ ఏడాది దీపావళినుంచి ఎఐక్లౌడ్ స్టోరేజి సేవలుప్రారంభిస్తున్నది. వెల్‌కమ్ ఆఫర్‌కింద జియో యూజర్లకు 100 జిబి ఉచిత స్టోరేజిని అందించనుంది. ఈ మేరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబాని కంపెనీ ఏజిఎంలో దీనిపై కీలకప్రకటన చేసారు. 47వ సాధారణ సమావేశం సందర్భంగా 35 లక్షలమంది వాటాదారులనుద్దేశించి ముకేష్ ప్రసంగించారు. డిజిటల్‌క ంటెంట్‌ను జియో యూజర్లుభద్రంగా దాచుకునేలా జియో క్లౌడ్‌స్టోరేజిని తెస్తున్నామన్నారు. 100 జిబికంటే ఎక్కువ కావాలనుకునేవారికి అందుబాటుధరల్లోనే ఇస్తామని ఎఐ కొందరికిమాత్రమే అందే లగ్జరీగా మిగిలిపోకుండా చర్యలు తీసుకుంటామని, ఎఐసేవలు అందరికీ అందుబాటులోకి రావాలనిముకేష్ అంబాని అన్నారు. అలాగే కస్టమర్ల అవసరాలకోసం జియో ప్లాట్‌ఫామ్‌లో జియోబ్రెయిన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. విద్య ఆసుపత్రి వ్యాపారం వ్యవసాయరంగాల్లో ఈసేవలుంటాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా మార్కెట్‌గా భారత్ నిలిచిందని అంబాని అన్నారు. మొత్తం 49 కోట్ల కస్టమర్లు ఉన్నారని నెలకు సగటున 30 జిబి డేటాను వాడుతున్నట్లు తెలిపారు. ప్రపంచ మొబైల్‌ట్రాఫిక్‌లో జియోవాటా 8శాతంగా ఉందన్నారు. 5జ4, 6జి టెక్నాలజీలో 350 పేటెంట్లను ఫైల్‌చేసినట్లు తెలిపారు.

# డాలర్ వర్సెస్ రూపాయి 83.87



**న్యూఢిల్లీ,ఆగస్టు 29:** డాలరుతో రూపాయి మారకం విలువలు 83.87రూపాయలుగా చెలామణి అయ్యాయి. అంతకుముందు ముగింపు కంటే 10 పైసలు గరిష్టంగా నిలిచాయి. బుధవారం రూపాయి నాలుగు పైలు క్షీణించి 83.97గా నిలిచింది. రూపాయి మారకం ట్రేడిగ్‌లో 84 వరకూ వెళ్లింది. ఆ తర్వాత 83.75వద్దకు వచ్చింది. సానుకూల ట్రేడింగ్‌లో డాలరుకు రూపాయి 84 నుంచి 83.70 ఆమధ్యలో నడుస్తున్నదని ఎల్‌కేపి సెక్యూరిటీస్ వైస్‌ప్రెసిడెంట్ జతీన్ త్రివేది పేర్కొన్నారు. డాలరుసూచీలో ఆరు కరెన్సీలత మారకం విలువల్లో 0.11శాతం పెరిగింది. ఇదిలా ఉంటే బ్రెంట్‌ముడిచమురు గ్లోబల్ బెంచ్‌మార్క్‌లో 0.34శాతం క్షీణించి బ్యారెల్‌కు 78.38గా నడిచింది. దేశీయ ఈక్విటీ మార్కెట్‌పరంగాచూస్తే సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగితే నిఫ్టీ 99.60 పాయింట్లుపెరిగింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపించారు. 1347.53 కోట్ల విలువైనషేర్లను విక్రయించినట్లు మార్కెట్ నియంత్రణ సంస్థ డేటాను బట్టి తెలుస్తోంది.

## వొడాఫోన్ ఐడియాకు జిఎస్టీ నోటీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** వొడాఫోన్ ఐడియా కంపెనీ 15.19 కోట్లరూపాయలు జిఎస్టీని చెల్లించాలని పాట్నాలోని జిఎస్టీ కార్యాలయం ప్రకటించింది. 1.51 కోట్ల జరిమానాతోపాటు మొత్తం 15.10 కోట్ల రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్‌ను వినియోగించుకుందని కానీ ఐటిసికి అర్హత లేదని 2020, 2021 ఆర్థికసంవత్సరాల్లో ఐటిసి వినియోగించుకున్నట్లు స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. అయితే కంపెనీ మాత్రం ఈ ఉత్తర్వులతో ఏకీభవించడంలేదని చట్టపరమైన న్యాయపరంగా ముందుకువెళతామని ప్రకటించింది. సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్ ఉత్తర్వులప్రకారం సిజిఎస్‌టి చట్టంప్రకారం రూ.15,19,20,351 జరిమానా రూ.1,51,92,035లతో సహా చెల్లించాలని నోటీసులు ఇచ్చింది. కంపెనీ ఈనెల 28వ తేదీనే నోటీసు అందుకుంది. అనర్హత ఉన్నప్పటికీ ఐటిసి క్రెడిట్‌ను పొందిందని సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్‌పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14